


## వైభవంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణం

విశాఖపట్టణం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో మిగతా 2లో



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
ఆదివారం 1-12-2024 పేజీలు 9
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

### మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

**600 మందితో పోలీసు బందోబస్తు.. 300 వాలంటీర్లు, 80 దేవస్థానం ఉద్యోగులతో సేవ -ఘోషా ఆసుపత్రి, మున్సిపల్ స్టేడియం, టౌన్ హాలు, ఎంవీడీఎం పాఠశాలలో పార్కింగు సదుపాయం -ఎక్కడికక్కడ మొబైల్ టాయిలెట్లు, టస్ట్ బిన్లు, తాగునీటి పాయింట్లు, వైద్య శిబిరాలు, చైల్డ్ కేర్ సెంటర్లు -సమన్వయ కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



విశాఖపట్టణం, నవంబర్ 30, మేజర్ న్యూస్

బురుజుపేటలోని శ్రీ కనక మహాలక్ష్మి దేవస్థానం పరిధిలో 02 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న మార్గశిర మాసోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సూచించారు. శనివారం సాయంత్రం దేవస్థానం మీటింగు హాలులో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన వివిధ అంశాలపై చర్చించారు. ఇప్పటి వరకు జరిగిన ఏర్పాట్లు, ఇంకా చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. తగిన మార్గదర్శ కాలు జారీ చేశారు. సాధారణ రోజుల్లో సుమారు ఐదు వేల మంది భక్తులు, పర్వదినాలైన గురువా రాల్లో 10వేల మంది భక్తులు దర్శనాలకు రానున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**అధికారులు, సిబ్బంది చిరునవ్వుతో విధులు నిర్వర్తించాలి**

అమ్మవారి దర్శనానికి వచ్చే వీఐపీలు, సాధారణ భక్తులకు ఎలాంటి అసౌకర్యం, అసంతృప్తి కలగకుండా అధికారులు, సిబ్బంది వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. వేర్వేరు క్యూ లైన్ల ద్వారా భక్తులను లోపలకు పంపించాలన్నారు. ఎక్కడికక్కడ సమాచారం తెలుపుతూ సూచిక బోర్డులు పెట్టాలని చెప్పారు. ప్రవేశ ద్వారం గూండా మాత్రమే భక్తులు లోపలకి రావాలని, ఎగ్జిట్ మార్గం ద్వారా ఎవరూ లోపలికి రావొద్దని కలెక్టర్ హితవు పలికారు. అన్నదానం, ప్రసాద వితరణ, తాగునీరు పంపిణీ కేంద్రాల వద్ద తగినంత మంది సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

**ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగు వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలి..**

మార్గశిర మాసోత్సవాల నిర్వహణలో భాగంగా దర్శనాలకు వచ్చే భక్తులకు, దేవస్థానం సమీప ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సమావేశంలో భాగంగా కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం నాలుగు ప్రధాన కేంద్రాల్లో పార్కింగు వసతి కల్పించాలని చెప్పారు. వీఐపీల వాహనాలకు ఆలయం సమీపంలోని మిగతా 2లో

# వాల్తేర్‌లో పరిశుభ్రమైన బెడ్ రోల్స్ పంపిణీ

**అధునాతన వాషింగ్ సిస్టం ఏర్పాటు -ప్రయాణీకుల స్పందన బాగుందన్న వాల్తేర్ డివిజన్ -వాల్తేర్‌లో రోజు 17.9 టన్నుల బెడ్‌రోల్స్ పంపిణీ**

విశాఖపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్



విశాఖ మీదుగా నడుస్తున్న పలు రైళ్ల ఏసీ బోగీల్లో పరిశుభ్రమైన బెడ్‌రోల్స్‌ను వాల్తేరు రైల్వే అందిస్తోంది. అధునాతన బెడ్ రోల్ వాషింగ్ సిస్టంలతో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తోంది. ఏసీ బోగీల్లో ప్రయాణించే ప్రతీ ప్రయాణీకునికి అవసరమైన బెడ్‌రోల్స్‌ను అందించడంలో వాల్తేరు రైల్వే కీర్తికెక్కింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రస్తుతం 2,428 ఎల్‌హెచ్‌బీ కోచ్‌లను (1,327 ఏసీ మరియు 1,101 నాన్ ఏసీ) మరియు 938 ఐసీఎఫ్ కోచ్‌లను (239 ఏసీ మరియు 699 నాన్-ఏసీ) నడుపుతోంది, రైల్వే బోర్డు మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ఎయిర్ కండిషన్డ్ కోచ్‌లలో బెడ్ రోల్స్‌ను అందిస్తోంది. ప్రయాణీకులకు అందించిన బెడ్‌రోల్ సెట్‌లలో 2 బెడ్ షీట్‌లు, 1 బ్లాంకెట్, 1 ఫేస్ టవల్, 1 పిల్లో కవర్ మరియు 1 దిండు ఉంటున్నాయి.ఏసీ కోచ్‌ల లోపల ఉష్ణోగ్రత సౌకర్యవంతమైన 24 డిగ్రీల సెంటిగ్రేడ్ వద్ద నిర్వహించబడుతుంది, ఇది భారీ దుప్పట్ల అవసరాన్ని తొలగిస్తుంది. ప్రయాణీకులు సాధారణంగా అందించిన బెడ్ షీట్లు సరిపోతాయని చెబుతున్నారు. ప్రయాణీకుల ఫిర్యాదులను, ముఖ్యంగా పరుపులకు సంబంధించిన వాటిని త్వరగా పరిష్కరించేందుకు భారతీయ రైల్వేలు జోనల్ మరియు డివిజనల్ స్థాయిలలో వార్-రూమ్‌లను ఏర్పాటు చేసింది. రైల్ మదాద్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఎయిర్ కండిషన్డ్ కోచ్‌లలో ప్రయాణించే ప్రతి

### యుద్ధ ప్రాతిపదికన

# స్థలాలు గుర్తించాలి

**ప్రతి పంచాయతీలో పక్కా భవనాలు : జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్**

పార్వతీపురం రూరల్, నవంబర్ 30, మేజర్‌న్యూస్



రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమం కింద నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు యుద్ధప్రాతిపదికన అవసరమైన స్థలాలను గుర్తించాలని తహశీల్దార్లు, ఈఓ పీఆర్డీలను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. ఆర్జీఎస్ఏ కార్యక్రమంపై జెసీ, డీజీపీఓ, డివిల్డీఓ,మండల తహశీల్దార్లు, ఈఓపీఆర్డీలతో శనివారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత కార్యక్రమమైన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద జిల్లాలో 80 గ్రామ పంచాయితీ భవన నిర్మాణాల కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అవన్నీ మంజూరయ్యాయని, కావున వెంటనే స్థలాలను గుర్తించాల్సి ఉందన్నారు. మండలంలోని తహశీల్దార్లు, ఈఓ పీఆర్డీలు దీనిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, బుధవారం నాటికి స్థలాలను గుర్తించి నివేదికను తమకు అందజేయాలని హెచ్చరిక ఇచ్చారు. జేసీ, జిల్లా పంచాయతీ అధికారి, డివిల్డీఓ స్థల సేకరణపై మిగతా 2లో

# ఒక్కరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ

**అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

గొలుగొండ, నవంబర్ 30, మేజర్‌న్యూస్



పెన్షన్ దారులు రెండు నెలలు తీసుకోకపోయినా రూ.12000 ఒకేసారి మూడు నెలల నుండి తీసుకువచ్చని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఏటి కైరంపేట గ్రామంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి నెల పెన్షన్ దారులు అందరికీ మొదటి తారీకున పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ నెల ఆదివారం ఒకటో తేదీ రావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని ఆయన అన్నారు. ఇకపై ఫంక్షన్ పొందే భర్త చనిపోతే మరుచుట్టు నెల నుండి భార్యకి పెన్షన్ మంజూరు చేసే విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు.. దూర ప్రాంతాల్లో ఉండి ఒకటి రెండు నెలల్లో పెన్షన్ తీసుకొని పెన్షన్ దారులు మొత్తం 12000 కలిసి 3వ నెలలో తీసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని ఆయన అన్నారు గత ప్రభుత్వంలో ఒక నెల పెన్షన్ తీసుకోకపోతేనే పెన్షన్ కార్డు పెన్షన్ కట్ చేసేవారిని ఆయన గుర్తు చేశారు. ముందుగా గ్రామంలో టీ స్టాల్ లో అధికారుల గ్రామస్తులతో కూర్చుని మిగతా 2లో

# మాదక ద్రవ్యాలను 'సంకల్పం'తో దూరం చేద్దాం

**మాదక ద్రవ్యాల కట్టడికి ప్రత్యేకంగా 'ఈగల్' టీమ్ -గంజాయి నియంత్రణకు 1972 టోల్ ఫ్రీ నంబరు : హెూం, విపత్తులశాఖ మంత్రి వంగలపూడి అనిత**




నెల్లిమర్ల, నవంబరు 30, మేజర్ న్యూస్

మాదక ద్రవ్యాలను 'సంకల్పం' దూరం చేద్దామని హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సంకల్పం" కార్యక్రమాన్ని నెలిమర్ల మహారాజ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్( మిమ్స్)లో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి అనిత మాట్లా డుతూ విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు మార్గనిర్దేశకులని, అటువంటి విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దని సూచించారు. యువత జీవితాలు నాశనం కాకూడ దన్న లక్ష్యంతో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేపట్టిన 'సంకల్పం' కార్యక్రమం అభినందనీ యమని కొనియాడారు. ప్రభుత్వ లక్ష్యం కూడా రాష్ట్రాన్ని మాదకద్రవ్యరహితంగా చేయాలన్న ఉద్దేశ్యంతో డిజి స్థాయి పోలీసు అధికారి పర్యవేక్షణలో ప్రత్యే కంగా 'ఈగల్' టీమ్ పేరుతో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఒక విభాగాన్ని ప్రారంభించామన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు 1972 అన్న టోల్ ఫ్రీ నం బరును కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఈ నంబరుకు మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణ, విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని అందించవచ్చునని, సమాచారం వారిని ప్రోత్సహించేందుకు నగదు బహుమతులను కూడా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో మిగతా 2లో

# డిసెంబర్ 15న నేవీ మారథాన్ -2024

**ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

విశాఖపట్టణం, నవంబర్ 30, మేజర్‌న్యూస్




ఏటా మాదిరిగానే డిసెంబర్ 15వ తేదీన జరిగే 9వ ఎడిషన్ నేవీ మారథాన్‌కు పక్కా ఏర్పాట్లు చేయా లని, సమష్టి కృషితో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపు నిచ్చారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం నేవీ, జీవీ ఎంసీ, వీఎంఆర్డీఏ, పోలీసు, ఇతర విభాగాల అధికా రులతో ఏర్పాట్లపై సమీక్షించిన ఆయన పలు మార్గ దర్శకాలు జారీ చేశారు. సుమారు 13వేల మంది భాగస్వామ్యం కానున్నారని, దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వ యం వహించి మారథాన్‌ను విజయవంతం చేయా లని పేర్కొన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు, సమైక్యతా భావాన్ని చాటిచెప్పేం దుకు నిర్వహించే ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా భాగస్వామ్యం కావాలని ఈ సందర్భం గా కలెక్టర్ పిలుపునిచ్చారు. విశ్వప్రియ ఫంక్షన్ హాలు నుంచి మొదలయ్యే కార్యక్రమానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, విజేతలకు బహుమతులు అందజేసేందుకు వీలుగా, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు వీలుగా స్టేజీ నిర్మాణం, ఇతర ఏర్పాట్లు చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాన్ని విశ్వప్రియ ఫంక్షన్ హాలు వద్ద అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఏయూ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కన్వెన్షన్ హాలు, ఏపీఐఐసీ మైదానాలను వాహనాల పార్కింగు నిమిత్తం విని యోగించేందుకు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. విశ్వప్రియ నుంచి ఐఎన్ఎస్ కళింగ వరకు 42 కి.మీ. మారథాన్ డిసెంబర్ 15వ తేదీ ఉదయం 4.00 గంటల నుంచి 11.30 గంటల వరకు మారథాన్‌ను నిర్వహిస్తామని మిగతా 2లో

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

**బెల్టుషాపులపై కఠిన చర్యలు -వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా ప్రణాళిక : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగల పూడి అనిత**



విజయనగరం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి త్వరలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. రెవెన్యూ సమస్యలపై వినతుల స్వీకరణ కోసమే ఈ గ్రీవెన్స్ నిర్వహిస్తామని చెప్పారు. మంత్రి అనిత అధ్యక్షతన జిల్లా సమీక్షా సమావేశం కలెక్టరేట్ సమావేశో మిగతా 2లో

**పైసలిచ్చేయ్.. 6 అంతస్తులు కట్టేయ్**


**జీవీఎంసీ జోన్ 2లోని మిథిలాపురి వుడా కాలనీలోని బిల్డర్లు బరితెగింపు**

12లో

# ఇతర భాషలపై పెత్తనం సరికాదు

**సత్యం విలువను తెలుసుకుని నడుచుకోవాలి -టాప్ హాట్స్ అండ్ టెయిల్ కోట్స్ పుస్తకావిష్కరణ -సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్**

విశాఖపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్



సత్యం ఎంతో గొప్పదని దీని విలువను తెలుసుకొని నడుచుకోవాలని సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ అన్నారు. శనివారం ఉదయం ఏయు హిందీ విభాగం సమావేశ మందిరంలో డాక్టర్ ప్రయాగ మురళి మోహనకృష్ణ రచించిన టాప్ హాట్స్ అండ్ టెయిల్ కొట్స్ అంగ్లా గ్రంధాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేల సంవత్సరాల క్రితమే భారతదేశానికి వచ్చిన విదేశీ యాత్రికులు మన దేశం సత్యానికి ఇచ్చే విలువను గుర్తించి వారు ఇదేమిగతా 2లో

## వైభవంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణం

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తుల కు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## డిసెంబర్ 15న నేవీ మారథాన్ -2024

(మొదటి పేజీ తరువాయి)

కెప్టెన్ టి.ఆర్.ఎస్. కుమార్ తెలిపారు. ఆర్.కె. బీచ్ వద్ద విశ్వప్రియ ఫంక్షన్ హాలు నుంచి మొదలై ఐఎన్ఎస్ కళింగ వరకు 42 కి.మీ. మేర ర్యాలీ సాగి మళ్లీ విశ్వప్రియ ఫంక్షన్ హాలు వద్ద ముగుస్తుందని చెప్పారు. కళింగ వరకు 21 కి.మీ. పరుగు సాగించిన తర్వాత అక్కడ యూ టర్న్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆఫ్ మారథాన్ కళింగ వరకు, ఫుల్ మారథాన్ విశ్వప్రియ ఫంక్షన్ హాలు వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, కెప్టెన్ వినోద్, కమాండర్ వై. కిశోర్, లెఫ్టినెంట్ కమాండర్ ఉజర్, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు ..

(మొదటి పేజీ తరువాయి)

ఘోషా ఆసుపత్రిలో పార్కింగు కల్పించినట్లు కలెక్టర్ ప్రశ్నకు బదులుగా ట్రాఫిక్ ఏడీసీపీ తెలిపారు. వీఐపీలు టౌన్ కొత్త రోడ్డు నుంచి బురుజుపేట, పంచా జంక్షన్ మీదుగా ఘోషా ఆసుపత్రికి చేరుకోవాలన్నారు. పూర్ణామార్కెట్, సన్నపువీధి, బీఎస్ఎన్ఎల్ మీదుగా వచ్చే సాధారణ భక్తుల వాహనాలకు మున్సిపల్ స్టేడియంలో, కాన్వెంట్ జంక్షన్, సీహార్స్ ప్రాంతాల నుంచి వచ్చే వారి వాహనాలకు టౌన్ హాలులో, బీచ్ రోడ్డు నుంచి వచ్చే వారికి ఎంవీడీఎం పాఠశాల వద్ద పార్కింగు సదుపాయం కల్పించినట్లు వివరించారు. అదనంగా ఒన్ టౌన్ పరిధిలోని మెయిన్ రోడ్డుపై కూడా వాహనాలు నిలిపేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఏవీఎన్ కాలేజీ నుంచి టౌన్ కొత్త రోడ్డు నుంచి ట్రాఫిక్ మళ్లిస్తామని చెప్పారు.

### అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు : ఈవో

ఉత్సవాల నిర్వహణకు అన్ని శాఖల సహాయం తీసుకుంటున్నామని తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో కె. శోభారాణి వెల్లడించారు. సుమారు 600 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, 80 మంది దేవస్థానం సిబ్బందితో పాటు పర్వదినాల్లో 300 మంది వాలంటీర్లను నియమిస్తున్నామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం జీవీఎంసీ సాయంతో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. దేవస్థానం లోపల, బయట, క్యూలైన్లలో ఐదు చోట్ల తాగునీటి సదుపాయం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా 65 డస్ట్ బిన్లను ఏర్పాటు చేస్తున్నామని, 30 మంది అదనపు కార్మికులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 60 రూట్ బస్సులతో పాటు 10 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అవసరమైన అన్ని చోట్ల వీధి దీపాలు, సీసీ కెమెరాలు అమర్చామని చెప్పారు. డిసెంబర్ 26న జగన్మాత స్వామి ఆలయ పరిధిలో మహా అన్నసమారాధన జరుగుతుందని పేర్కొన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఆలయ ఈవో కె. శోభారాణి, ఈఈ రమణ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను 'సంకల్పం'తో దూరం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఏ నేరం జరిగినా వాటి వెనుక దుర్వ్యసనాలు (డ్రగ్స్ ప్రభావం) కనిపిస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. డ్రగ్స్ ప్రభావాన్ని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. గంజాయి, డ్రగ్స్ మితిమీరి వినియోగిస్తే, మత్తు ప్రభావంతో విచక్షణ కోల్పోయి, నేరాలకు పాల్పడుతున్నారన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా డ్రగ్స్ ఫ్రీగా తమ విద్యాసంస్థలను మార్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణకు పోలీసుశాఖ శక్తి వంచన లేకుండా పని చేస్తోందని, ఒక వైపు నేరాలను నియంత్రిస్తూనే మరోవైపు కేసుల దర్యాప్తు చేపడుతోందని కొనియాడారు. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటితో భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ఈ సందర్భంగా భోగాపురం సీఐ జి రామకృష్ణ వీడియో, పిపిటి ద్వారా డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణరాజు, మేనేజింగ్ ట్రస్టీ బి. హెచ్. వి. కె ప్రవీణ్ వర్మ, డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్, నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

టీ సేవించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో మేరీ రోజ్ ఇతర మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ..

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ ఉండాలని, స్థల సేకరణ పూర్తయితే రూ. 32 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణం కొరకు నమూనా ఉందని, ఆ విధంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తేల్చిచెప్పారు. కావున గతంలో మీ పరిధిలో కోరిన పంచాయతీ భవన నిర్మాణాల కోసం అందరికీ అనుకూలమైన స్థలాన్ని త్వరగా గుర్తించి, వివరాలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు,డిఎల్డీఓ ఎన్.ఆర్.రామారావు, మండల తహశీల్దార్లు, ఈఓపీఆర్డీలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్తేర్‌లో పరిశుభ్రమైన బెడ్ రోల్స్ పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణీకుడికి, భారతీయ రైల్వేలు రెండు బెడ్ షీట్‌లను అందజేస్తాయి-ఒకటి బెర్త్‌పై విస్తరించడానికి మరియు మరొకటి దుప్పటికి కవర్‌గా ఉపయోగించడానికి. ఇది ప్రయాణ సమయంలో శుభ్రత మరియు సౌకర్యాన్ని నిర్ధారిస్తుంది. ఈస్ట్ కోస్ట్ రైల్వే అన్ని బెడ్ రోల్స్‌ను అత్యున్నత ప్రమాణాలతో శుభ్రపరిచేలా చేస్తుంది. వాషింగ్ సైకిల్‌లో వేరుచేయడం, వాషింగ్, హైడ్రో-ఎక్స్‌ట్రాక్షన్, డ్రైయింగ్, క్యాలెండరింగ్, ఫోల్డింగ్ మరియు ప్యాకేజింగ్ ఉంటాయి, బెడ్ రోల్స్ శుభ్రంగా మరియు ప్రదర్శించదగినదిగా ఉండేలా చూసుకోవాలి. వాషింగ్ ఫ్రీక్వెన్సీ అత్యధిక పరిశుభ్రత ప్రమాణాలను కొనసాగిస్తూ ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి రూపొందించబడిరది.

### వాల్తేర్‌లో 17.5 టన్నులు బెడ్ రోల్స్ పంపిణీ..!

ఈస్ట్ కోస్ట్ రైల్వేలో బెడ్ రోల్స్ పంపిణీ రోజు వారీగా చూస్తే 49.2 టన్నులు అయితే అందులో పూరీకి 18.5 టన్నులు, భువనేశ్వర్‌కు 10.8 టన్నులు, విశాఖపట్నంకు 17.9 టన్నులు, సంబల్పూర్ కు 2 టన్నులు, అంతర్గత మరియు ఔట్‌సోర్సింగ్ సౌకర్యాలు రెండిరటిలో కలిపి రోజుకు 61.9 టన్నులకు పైగా వాషింగ్ సామర్థ్యంతో, ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రయాణికులందరికీ సకాలంలో శుభ్రమైన బెడ్ రోల్స్ అందేలా చేస్తున్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ ప్రయాణీకుల అభిప్రాయాలు నిరంతరం తీసుకుంటారు. యాదృచ్ఛిక పరీక్ష తనిఖీలు మరియు రోజువారీ శుభ్రత అంచనాల ద్వారాబెడ్ రోల్స్ నాణ్యతను చురుకుగా పర్యవేక్షిస్తుంది. ప్రయాణీకుల సౌకర్యం, సంతృప్తి ప్రధాన ప్రాధాన్యతలు మొత్తం ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి రైల్వేలు అత్యున్నత ప్రమాణాల పరిశుభ్రతను అందించడానికి కట్టుబడి ఉన్నాయి.

## ఇతర భాషలపై పెత్తనం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

విషయాన్ని గ్రంథాలలో పొందుపరిచారన్నారు. భాషలు ఎన్ని అయినా నేర్చుకోవచ్చునని అదే సమయంలో ఇతర భాషలపై పెత్తనం చేయడం సరికాదన్నారు. ఇతరుల అభిప్రాయాన్ని గౌరవించడం అవసరమన్నారు. భాషాపరంగా ఎదురైన కొన్ని అవరోధాలు, తన జీవితంలోని పలు సంఘటనలను ఈ సందర్భంగా వివరించారు. పుస్తక రచయితను అభినందించి పుస్తకం పై తన అభిప్రాయాన్ని తెలియజేశారు. కాకినాడ శ్రీ పీఠాధిపతి శ్రీ శ్రీ స్వామి పరిపూర్ణానంద సరస్వతి మాట్లాడుతూ భారతీయుల గొప్పదనాన్ని విదేశీయులు చూసే పరిస్థితి నేడు దేశంలో ఉందన్నారు. బుద్ధి బలంగా ఉండాలని ఇది బలహీనపడితే మనపై దాడులు పెరుగుతాయని చెప్పారు. అబద్దాన్ని నిజం అనిపించే విధంగా ప్రచారాలు చేయడం ఇటీవల కాలంలో పెరిగిపోయిందని చెప్పారు. మన భాషని, సంస్కృతిపై వేరొకరు ఆధిపత్యం చూపడం ఎంత మాత్రం తగదని అన్నారు. మాతృభాషా ఉద్యమాలు, తెలుగు సంఘాలు భాషా పరిరక్షణకు వారు పడుతున్న తపన, చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని చెప్పారు. ప్రపంచీకరణ పేరుతో భారతీయులపై విభిన్న అంశాలను రుద్దడం జరుగుతోందని చెప్పారు. సభాధ్యక్షత వహించిన రాజ్యసభ పూర్వ సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఖచ్చితమైన అభిప్రాయాలు కలిగిన వ్యక్తిగా డాక్టర్ ప్రయాగ మురళీమోహన్ కృష్ణ తనకు సుపరిచితులని చెప్పారు. విదేశాలకు వెళ్లిన ఈ దంపతులు తమ సంస్కృతిని ఎప్పుడు విడువలేదని గుర్తు చేశారు. నిజాయి తీగా రాసిన పుస్తకంగా ఇది నిలుస్తోందని చెప్పారు. విదేశీ వ్యామోహం, వారు చెప్పినదే విని బతకాలి అనే విధానాలను తనదైన శైలిలో నిర్మొహమాటంగా ఈ పుస్తకంలో వివరించిన విధానాన్ని అభినందించారు. నేడు విశ్వ గురువుగా భారత్ నిలుస్తోందని చెప్పారు. గతంలో బానిస మనస్తత్వం ఉండేదని, నాటి దుస్థితి నుంచి నేటి సుస్థితికి దేశ పరిస్థితి మారిందని గుర్తు చేశారు. భారతీ యుల ఆత్మను ఆవిష్కరించిన పుస్తకంగా ఇది నిలుస్తుంది అని చెప్పారు. అమెరికా నుంచి వచ్చిన సన్యాసి రామ్ మాట్లాడుతూ తన అనుభవాలను ఈ పుస్తకంలో రచయిత వివరించారని చెప్పారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిజాయితీగా ఉండడం ఎంతో ప్రధానమని అన్నారు. పుస్తక రచయిత డాక్టర్ ప్రయాగ మురళీమోహన కృష్ణ మాట్లాడుతూ శరీర వర్ణం ఆధారంగా వ్యక్తులను చూడటం ఎంత మాత్రం సరికాదన్నారు. కార్యక్రమంలో పుస్తక సంపాదకులు శశికళ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత డాక్టర్ ప్రయాగ మురళి మోహనకృష్ణ దంపతులను, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ దంపతులు సత్కరించి నూతన వస్త్రాలతో గౌరవించారు. కార్యక్రమంలో ఆచార్య వి.బాల మోహన్ దాస్, ఆచార్య వి. ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

(మొదటి పేజీ తరువాయి)

మందిరంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. వ్యవసాయం, రహదారుల నిర్మాణం, నీటి పారుదల, వైద్యారోగ్యం, విద్యుత్, రీ సర్వే తదితర అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనిత మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలవల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వీటిని పరిష్కరించడానికి ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. భూముల ఫ్రీహోల్డ్‌కు సంబంధించి సుమారు 490 ఎకరాలు వరకు అవకతవకలు జరిగినట్లు తేలిందని, బాధ్యులైన రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజ్ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని, బెల్టుషాపులు ఎక్కడా లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. వచ్చే వేసవిలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకూడదని, ఇప్పటినుంచే కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని చెప్పారు. ధాన్యం తడిచి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జరుగుతున్న రహదారుల నిర్మాణం, మరమ్మతు పనులు వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. తుఫాన్లు, వర్షాలు ఎక్కువగా కురిసేటప్పుడు త్రాగునీటి నిల్వ ట్యాంకులను వారానికోసారి శుభ్రం చేయాలని సూచించారు. విద్యుత్ సమస్యల పరిష్కారంపై ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు 1912కు విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఖాళీల భర్తీ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి చెప్పారు. ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లు, వేలాడుతున్న వైర్లను తొలగించేందుకు సమగ్ర సర్వే నిర్వహించి, నివేదికను తయారు చేయాలని ఆదేశించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు, పోలీసు శాఖ ఆద్వర్యంలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. గంజాయి సాగును, రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. దీనిలో భాగంగా ఈగల్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, త్వరలో ప్రతీ జిల్లాలో ఈగల్ బృందాలు ఏర్పాటవుతాయని తెలిపారు. ఈగల్ టాస్క్ ఫోర్స్ కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ. 9కోట్లను ఖర్చుచేయనుందని హోం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

## 21 మద్యం బాటిళ్లు స్వాధీనం



మెలియాపుట్టి, నవంబర్ 30, మేజర్‌న్యూస్

మెలియాపుట్టి మండలం బంజీరు గ్రామానికి చెందిన లాభాల కృష్ణారావు అనే వ్యక్తి 21 మద్యం బాటిళ్ల తో పట్టుకున్నట్లు మెలియాపుట్టి ఏ ఎస్ ఐ నర్సింగ్ రావు శనివారం తెలిపారు. ఈయన మెలియా పుట్టిలో వైన్ షాపులో కొనుగోలు చేసి అధిక ధరలుకు అమ్మడానికి తీసుకు వెళుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఆయనపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ . నర్సింగరావు తెలిపారు

## 94.90 శాతం పెన్షన్ల పంపిణీ



మెలియాపుట్టి, నవంబర్ 30, మేజర్‌న్యూస్

రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా మెలియపుట్టి మండలంలో 8642 మంది లబ్ధిదారులకు గాను 8131 మం దికి అందజేసినట్లు ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్ తెలిపారు. మిగిలిన 511 మందికి పెన్షన్ అందజేస్తామని చెప్పారు. మండలం వ్యాప్తంగా 94.90శాతం పెన్షన్ పంపిణీ చేశామని స్పష్టం చేశారు.

## పోలీస్ డాగ్ ద్వారా తనిఖీలు



టెక్కలి, నవంబర్ 30, మేజర్‌న్యూస్

గంజాయి, మత్తు మదార్థాలపై టెక్కలి పోలీసులు పోలీస్ డాగ్ తో తనిఖీలు నిర్వహించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె.వి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై రాము ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శనివారం టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్, అనుమానాస్పదంగా ఉన్న దుకాణాల్లో పోలీస్ డాగ్ సహాయంతో మత్తు పదార్థాలు గంజాయి నిషిద్ధ మత్తు పదార్థాల నిల్వలు, రవాణాపై తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికులు వద్ద ఉన్న బ్యాగులు, సంచు లు,సూట్ కేసులు తనిఖీలు చేపట్టినట్లు నిషిద్ధ గంజాయి తదితర మత్తుపదార్థాలు ఉన్నట్లయితే ఈ డాగ్ తన వాసనతో పసిగడుతుందని మత్తు పదార్థాలు నిల్వలు, రవాణా చేసినట్లు దొరికితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై రాము తెలిపారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన



ఆమదాలవలస, నవంబర్ 30, మేజర్‌న్యూస్

మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో శనివారం నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను వార్డుల్లో పరిశీలించారు. మురుగు కాలువల్లో ఉన్న మురుగు, రోడ్డుపై చెత్త నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. స్వచ్ఛ ఆముదాలవలసగా తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు.

## సంక్రాంతికి ప్రత్యేక వస్త్రాల ప్రదర్శన

విశాఖపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

ఫ్యాషన్, సంప్రదాయ దుస్తులు కోరుకునే వారి కోసం సూత్రా భారతదేశం నలుమూలల నుండి తెచ్చిన వస్త్రాలతో ప్రదర్శన, అమ్మకాలు నిర్వహిస్తున్నదని సంక్రాంతి పండుగ కోసం సరికొత్త దుస్తుల కోసం, ఇంటి అలంకరణ వస్తువులు కోసం ఎవరికైనా చక్కని బహుమతి ఇవ్వటం కోసం లేదా వేడుకలను మరింత సంతోషంగా జరుపుకోవటం కోసం చూస్తుంటే తప్పకుండా సూత్రా ప్రదర్శన సందర్శించాలని నిర్వాహకులు చెపుతున్నారు. సూత్ర ఎగ్జిబిషన్ నగరంలో నోవాటెల్ హెూటల్ నందు నవంబర్ 30 అండ్ డిసెంబర్ 1 తేదీలలో రెండు రోజులు పాటు ప్రదర్శనను నిర్వహిస్తునట్లు ప్రకటించారు. సూత్రా యొక్క క్యూరే టెడ్ కలెక్షన్‌లో ప్రతి ఒక్కరిని ఆకర్షించే వస్తువు ఏదో ఒకటి ఉంటుందని, పండుగ షాపింగ్ లో గొప్ప అనుభూతిని పొందవచ్చుని గృహాలంకరణ వస్తువులు, హస్తకళానైపుణ్యంతో రూపొందించిన చీరలు, లెహంగాలు, ఆధునిక ఫ్యాషన్ దుస్తులు, సొగసైన ఆభరణాలు మరెన్నో ఆధునిక ఉత్పత్తులు అలరిస్తాయన్నారు. సూత్ర ప్రదర్శనలో దుస్తులు, గౌన్లు, చీరలు, పాదరక్షలు, ఉపకరణాలు తోపాటుగా డిజైనర్ ఉత్పత్తుల విస్తృత శ్రేణిని ప్రదర్శిస్తారని దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 40 పైగా ఎగ్జిబిటర్లు ప్రత్యేక సేకరణలను ప్రదర్శిస్తారన్నారు.



## పేదలకు ఊరట - పింఛేను వెలుసుబాటు

### - మండల టీడీపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ



సారవకోట, నవంబర్ 30, మేజర్‌న్యూస్

ఉదయం 5-30 గంటల నుండి సారవకోట మండలంలో నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాలు మేరకు గుమ్మపాడు,అక్కివలస, గోపాలపురం భద్రి తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గున్న సారవకోట మండల టీడీపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ. ఈ సందర్భంగా కత్తి'రి మాట్లాడుతూ ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజల ఆకాంక్షలకు ఆశయాలకు అనుగుణంగా ప్రజారంజక పరిపాలన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం డిసెంబర్ 1 వ తారీఖు ఆదివారం సెలవు దినం కావడం తో ఒకరోజు ముందుగానే నవంబర్ 30న ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందిస్తున్నారు. రాష్ట్రం అర్థక ఇబ్బందుల్లో ఉన్నప్పాటికి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛేను ఇవ్వటం, ఇక నుండి వలస కార్మికులకు మూడు నెలల పింఛేను ఒకేసారి పొందే అవకాశం కల్పించటం , భర్త మరణించిన వెంటనే భార్యా కి పెన్షన్ మంజూరు చేయటం, అర్హలకు జనవరి నుండి కొత్త పింఛన్లు మంజూరు, డిసెంబర్ 2 నుండి కొత్త రేషన్ కార్డ్స్, కుటంబసభ్యుల మార్పులు, చేర్పులు, చిరునామా మార్పులు మరియు ఎన్టీఆర్ హెూసింగ్ కి దరఖాస్తులు స్వీకరించి అర్హతలు పరిశీలించి జనవరి'లో మంజూరు చేయటం జరిగిందని, రైతులు పండించిన పంటలు నచ్చిన మిల్లు కి తీసుకువెళ్లే మినహాంపు, ఇచ్చిన మాట ప్రకారం 48 గంటల్లో నగదు జమ, ఇప్పటికే ఉచిత సిలిండర్ పథకం నగదు జమ చేయటం జరిగిందన్నారు కత్తి'రి. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 'దేశం సభ్యత్వ నమోదులో కొత్తూరు వెనుకంజ'

### - నియోజకవర్గంలో గల ఐదు మండలాల్లో కొత్తూరులో తగ్గిన నమోదు
### - దేశంపార్టీలో వర్గ విభేదాలే కారణమా?

కొత్తూరు, నవంబర్ 30, మేజర్‌న్యూస్

దేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం జిల్లాలో మొదటి, రాష్ట్ర స్థాయిలో పదివ స్థానంలభించిందని పార్టీ నాయకత్వం విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లాలో మొదటి స్థానం నిలిచిన పాతపట్నం నియోజకవర్గం పరిదిలో గల ఐదు మండలాల్లో కొత్తూరు మండలం సభ్యత్వ నమోదు లో వెనుక బడి ఉందని గణాంకాలు చెబుతున్నాయి. జిల్లా లో 2,23,157 మంది ఓటర్ల తో పాతపట్నం మొదటి స్థానంలో ఉంది. అదే విధంగా నియోజకవర్గంలో అత్యధిక జనాభా తో కొత్తూరు మండలం ప్రథమ స్థానంలో ఉంది. ఐతే దేశం పార్టీ సభ్యత్వ నమోదు లో మూడవ స్థానంలో నిలిచింది. 2011 సంవత్సరం జనాభా లెక్కలు ప్రకారం కొత్తూరు మండల జనాభా 67,086 మంది,ఇదిలా ఉండగా వంశధార నిర్వాసితులు కొత్తూరు మండలం లో స్థిరనివాసం ఏర్పరచు కొన్నారు. దీనివల్ల మండల జనాభా సుమారు 90 వేలకు చేరుకొందని అంచనా. సభ్యత్వ నమోదు లో పాతపట్నం మండలం 66,244మంది జనాభాకు 13 098 మంది సభ్యత్వం తీసుకొన్నారు. మెలియాపుట్టి 52,784 మంది జనాభా కు 9835 సభ్యత్వం తో ద్వితీయ స్థానం,67086 జనాభాకు 8986మంది సభ్యత్వంతో మూడవస్థానంలో నిలిచింది. యల్ యన్ పేట నాల్గవ స్థానం, హిరమండలం ఐదవ స్థానంలో ఉన్నాయి. జనాభాలో కొత్తూరు అగ్రస్థానంలో ఉన్న సభ్యత్వ నమోదులో వెనుకంజ లో ఉంది. మండలంలో దేశం పార్టీలో వర్గాపోరు తారా స్థాయికి చేరుకోవడంలో సభ్యత్వ నమోదు పై శ్రద్ధ చూపలేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. ఎమ్మెల్యే ఇరువర్గాలను సమన్వయం చేసి నడిపించడంలో పట్టించు కోవడం లేదన్న విమర్శలు బాగా విన్పిస్తున్నాయి. జిల్లా పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్ డైరక్టర్ లుమండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్లు, కీలక నేతలు ఉన్నా సభ్యత్వ నమోదులో వెనుకంజలో ఉండడం దురదృష్టకరమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నట్లు తెలిసింది.

## అరకులోయలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




అరకులోయ, నవంబర్ 30, మేజర్‌న్యూస్

అరకులోయ మండల కేంద్రంలో శనివారం ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

విశాఖపట్నం నెహ్రూ యువ కేంద్రం, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, జాతీయ సేవా పథకం వాలంటీర్లు,విద్యార్థినీ,విద్యార్థులు పెద్ద ఎత్తున ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ చేపట్టారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నినాదాలతో కూడిన ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి, అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్, పోలీస్ స్టేషన్ మీదుగా మండల రెవెన్యూ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్, స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతిరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ పి. నాగబాబు,వై.విజయలక్ష్మి,ఎం.అనిత కుమారి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.పుష్పరాజు, ఐ క్యు ఏసి సమన్వయకర్త డాక్టర్ పి.కొండబాబు, అధ్యాపకులు పి.సుందరీరాణి,గణేష్,లచ్చన్న, కామేశ్వరరావు,సునీల్ కుమార్,సోంబాబు, అప్పారావు,అంబిక,భవాని, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా! స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో జాతీయ సేవా పథకం,వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా వినియోగం, సైబర్ బుల్లింగ్ అనే అంశంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ నేతృత్వంలో ఏర్పాటైన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా న్యాయవాది ఎం. బుజ్జిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది బుజ్జి బాబు మాట్లాడుతూ సోషల్ మీడియాను విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. నేడు సమాజంలో సైబర్ క్రైమ్ ఏ విధంగా జరుగుతుందో తెలియజేస్తూ, వాటికి సంబంధించిన చట్టాల గురించి న్యాయవాది విద్యార్థులకు వివరించారు. కళాశాల అధ్యాపకులు ఎస్.రాజు,ఎస్.దొన్ను మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలకు సంబంధించి ఎటువంటి లింక్స్ సోషల్ మీడియా లో వచ్చిన వాటి జోలికి వెళ్లకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా ఉచ్చులో పడి మోసపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు కోరారు. ఏ రంగంలోనైన సమాచారం తెలుసుకోగోరే వారు మేధావులను సంప్రదించి ముందడుగు వేయాలని రాజు,దొన్ను చెప్పారు.

## నేటి సమాజంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి



అరకులోయ, నవంబర్ 30, మేజర్‌న్యూస్

సాంకేతికంగా దినదినాభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక స్కిల్ కాలేజ్ సెంటర్ మేనేజర్ రామరత్నం సూచించారు. మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆదేశాల మేరకు స్థానిక స్కిల్ కాలేజ్ లో శనివారం ఉమెన్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కిల్ కాలేజ్ సెంటర్ మేనేజర్ రామరత్నం మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తుండడం హర్షణీయమన్నారు. సమాజంలో ఉన్న చీడపురుగుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని మహిళలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉమెన్స్ అవేర్నెస్ ప్రోగ్రాంను పురస్కరించుకొని స్కిల్ కాలేజీలో శిక్షణ పొందుతున్న యువతులు నినాదాలు చేశారు. అరకులోయ స్కిల్ కాలేజ్ ప్రిన్సిపాల్ కిరణ్ వర్మ గాదిరాజు ఆధ్వర్యంలో ఉమెన్స్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది. ఆశ వర్కర్ శెట్టి.బృందా తదితరులు పాల్గొన్నారు.

## స్వల్ప కాలిక కోర్సుపై ఆసక్తి కనబరచాలి

అరకులోయ, నవంబర్ 30, మేజర్‌న్యూస్

ఉచిత స్వల్పకాలిక కోర్సుపై గిరిజన అభ్యర్థులు ఆసక్తి కనబరచాలని స్థానిక ప్రభుత్వ నివాసాను బంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు అన్నారు. మూడు నెలల కాల వ్యవధిలో ఉచితంగా స్వల్పకాలిక కోర్సుపై శిక్షణ పొంది ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు ఆసక్తి చూపే అభ్యర్థులు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. 16 సంవత్సరాల వయస్సు పైబడి పదవ తరగతి వరకు చదువుకున్న అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకునేందుకు అర్హులని ఆయన చెప్పారు. స్వల్ప కాలిక కోర్సు డెమోస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్)పై శిక్షణ పొందగోరే అభ్యర్థులు వచ్చే నెల 4వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. వివరాల కోసం 94910 57527,9441997117 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు చెప్పారు.

## రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీలలో విజయనగరం మూడువ స్థానం కైవసం



విజయనగరం టౌన్, నవంబర్ 30 (మేజర్ న్యూస్) :నంద్యాల జిల్లా నందికోట్కూరు లో ఈ నెల 26, 27 వ తేదిలలో జరిగిన ఐవ సబ్ జూనియర్ సెపక్ తక్రా పోటీలలో జిల్లా క్రీడాకారులు మూడువ స్థానం కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కె.జి.బి.వి గంట్యాడ పాఠశాలకు చెందిన కుమ్మరి అశ్విని (9వ తరగతి), గండిబోని పవిత్ర (9వతరగతి) జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాదించారు. డిసెంబరు 15వ తేది నుండి కేరళ లో జరిగబోయ జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీల్లో పాల్గొంటారు. విజేతలను ఒలంపిక్ అద్యక్ష, కార్యదర్శులు గుర్రాన అయ్యలు, సీహెచ్ వేణుగోపాలరావు, సెపక్ తక్రా సెక్రటరీ ఎంటి రాజేష్ గారు, సైక్లింగ్ అధ్యక్షులు ఎం.ఎస్ .ఎన్ రాజు, సెపక్ తక్రా ట్రజరర్ పి.భవాని, పి.డి సీహెచ్ సీత అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో రాణించి విజయనగరం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## గురజాడ అభ్యుదయ దార్శనికుడు

### - జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం టౌన్ , నవంబర్ 30 (మేజర్ న్యూస్) : మహాకవి గురజాడ



అప్పారావు గొప్ప సంఘ సంస్కర్త, ఆధునిక అభ్యుదయ వాది అని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు.గురజాడ అప్పారావు వర్ధంతిని పురస్కరించుకొని గురాన అయ్యలు కార్యాలయంలో గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ సమాజానికి గురజాడ చేసిన సేవలను కొనియాడారు. తన రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చారని, ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.తోటి వారికి సహాయాన్ని అందించాలని గురజాడ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన ఆశయాలను భావి తరాలకు అందించడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. పార్వతీపురం నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఆదాడ మోహన్ రావు మాట్లాడుతూ మహాకవి గురజాడ అప్పారావు రచనలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన బాటలో నడవాలని, ఆయన భావాలు, అందించిన రచనలు ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు డోలా రాజేంద్ర ప్రసాద్ , ఎంటి రాజేష్. మేడపిల్లి పవన్ కుమార్, పృథ్వీ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి గురజాడకు నివాళులు అర్పించిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్

విజయనగరం టౌన్, నవంబరు 30, మేజర్ న్యూస్: నవయుగ వైతాళికులు, మహా కవి గురజాడ వెంకట అప్పారావు 109వ వర్ధంతి సందర్భంగా జనసేన నాయకులు అవనాపు విక్రమ్, వీరమహిళలు, జనసైనికులు తో కలిసి గురజాడ వారి గృహానికి చేరుకుని అక్కడ ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి, ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ దార్శినికుడు మహాకవి గురజాడ వెంకట అప్పారావు అన్నారు. సామాన్యులకు సైతం అర్ధమయ్యే రీతిలో వాడుక బాషలో రచనలు సాగించిన మహనీయుడన్నారు. కన్యాశుల్కం వంటి మహా కావ్యాన్ని ప్రపంచానికి అందించి, దురాచారాలపై సమరశంఖం పూరించిన గొప్ప కలం యోధుడు గురజాడ అని అన్నారు. గురజాడ అడుగుజాడలో దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న స్ఫూర్తితో జనసేనాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభివృద్ధి , సంక్షేమం కోసం అహర్నిషలు శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ పేర్కొన్నారు. అనంతరం విజయనగరంలోని బాలాజీ నగర్ వద్ద జనసేన కార్యాలయంలో శనివారం జనసైనికులు, వీరమహిళలతో కలిసి మహాకవి విగ్రహానికి పూలమాలలు వేసి అవనాపు విక్రమ్ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జనసేన వీర మహిళలు కాటం అశ్విని, గంట్లా పుష్ప కుమారి, దుప్పాడ జ్యోతి, సోమాధుల ఆదిలక్ష్మి , జనసేన నాయకులు తురాల శ్రీను, పత్తిగిల్లి వెంకటరావు, లోకేష్, ఎన్నింటి నరసింగరావు, షేక్ మారేష్, కంటుభుక్త సతీష్, దుప్పాడ శేఖర్, సోమాధుల తారకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న విశ్రాంత సిజేఐ ఎన్.వి.రమణ

విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ ,నవంబర్ 30: సుప్రీం కోర్టు విశ్రాంత చీఫ్ జస్టిస్ శ్రీ ఎన్. వి.రమణ శనివారం శ్రీ పైడితల్లి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయం వద్ద మంత్రి కొండపల్లి



శ్రీనివాస్, ఎం.పి కలిశెట్టి అప్పల నాయుడు, జిల్లా జడ్జి శ్రీ బి.సాయి కల్యాణ చక్రవర్తి , జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెద్కర్, జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్, ఆర్.డిఓ కీర్తి తదితరులు స్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు.

## ఆంధ్ర యూనివర్సిటీలో 5వ విశాఖ ఆర్గానిక్ మేళా

సీతమ్మదార నవంబర్ 30 (మేజర్ న్యూస్ ) ప్రకృతి ఆధారిత పంటలను ఆహారం ఆరోగ్యకరం జలగం కుమార్ స్వామి, భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు విశాఖ ఆర్గానిక్ మేళాను విజయ వంతం చేయండని భారత కిసాన్ సంఘ్ జాతీయ కార్యవర్గ సభ్యులు జలగం కుమార్ స్వామి కోరారు నక్కవానిపాలెం లోని కేశవ్ సేవా సమితి కార్యాలయంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు డిసెంబర్ నెలలో 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ ఆంధ్రా యూని వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్ లో ప్రకృతి ఆధారిత పంటలు మేళా నిర్వహిస్తున్నామన్నారు 5వ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ మేళాను విజయవంతం చేయాలని కోరారు ప్రకృతి ఆధారిత పంటల ను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్య కరమన్నారు రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారక మందులు వినియోగించి



పండించే పంటలు అనారోగ్యం కలిగిస్తాయని పర్యావరణానికి నష్టం కలుగు తుందని వివరించారు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ మాట్లాడుతూ ఈ మేళాలో 5వ తేదీన ఉదయం 10 గంటలకు రైతుల సమ్మేళనం,6వ తేదీన మీ ఆరోగ్యం మీ చేతిలో,7వ తేదీ ఫుడ్ ప్రాసెసింగ్,8వ తేదీ మిద్దె తోటలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోందన్నారు ఈ కార్యక్రమం లో పాలెం నేచురల్స్ అశోక్,సత్యా నేచరల్స్ మధుసూదన్ రెడ్డి,అవని ఆర్గానిక్స్ ఉషా గజపతి రాజు,గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు మాట్లాడారు.

## ధాన్యం కొనుగోలులో సడలింపు

### మండల వ్యవసాయ శాఖ ఏవో రేగిడి విజయభారతి వెల్లడి

తుఫాను నేపథ్యంలో దాన్యం తరలించే వాహనాలకు జిపిఎస్ మినహాయింపు



గరుగుబిల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్: బంగాళాఖాతంలో ఏర్ప డిన పెంగల్ తుఫాన్ నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు తగు చర్యలు చేపట్టారు. ఈమేరకు తుఫాను నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం తాత్కాలికంగా మిల్లర్లకు నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చారు. ధాన్యం తరలించే వాహనా లకు జిపిఎస్ పరికర ఉండాలని అధికార యంత్రాంగం ముందుగా నిర్ణయిం చారు. అయితే తుఫాన్ కారణంగా వర్షాలకు దాన్యం తడిసిపోయే అవకాశం ఉండడంతో ధాన్యం తరలించే వాహనాలకు జిపిఎస్ మినహాయింపు ఇవ్వడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి వెల్లడించారు. అదేవిధంగా బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లులకు ధాన్యం తరలిం చడం జరుగుతోందని తెలిపారు.

## మూడు నెలలు పింఛను ఒకే సారి పంపిణీ

### హెూంమంత్రి వంగలపూడి అనిత

నెల్లిమర్ల, నవంబరు 30,మేజర్ న్యూస్: సామాజిక పింఛన్లు వరసు రెండు నెలలు తీసుకోకున్నా మూడు పింఛన్లు ఒకే సారి తీసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా ఇన్చార్జ్, రాష్ట్ర హెూం విపత్తుల శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎం.ఎస్.ఎం.ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాసవాస్ చెప్పారు. నెల్లిమర్లలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక ఎమ్మెల్యే లోకం నాగమాధవితో కలిసి ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందే పింఛను పంపిణీ చేసినట్లు చెప్పారు. వలస వెళ్లిన వారికి ఇబ్బంది లేకుండా మూడు నెలలు పింఛను ఒకేసారి తీసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎన్నికల హామీ మేరకు వృద్ధాప్య, వితంతు పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగుల పింఛన్లు రూ.6 వేలకు పెంచినట్లు చెప్పారు. వృద్ధాప్య పింఛను తీసుకునే భర్త మరణిస్తే వెంటనే భార్యకు పింఛను మంజూరయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా నలిగిపోకుండా ఉండడానికి ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జిల్లా ఓరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి.ఆర్.డి.ఏ పి.డి కల్యాణ చక్రవర్తి టిడిపి జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, మార్కెఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగార్రాజు, చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు,



డెంకాడ ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, టిడిపి మహిళా అధ్యక్షురాలు, సువ్వాడ వనజాక్షి, కూటమి నాయకులు కంది చంద్రశేఖర్, సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, యడ్ల గోవింద, రవ్వా నాని, అప్పికొండ రవికుమార్, అవనాపు సత్యనారాయణ, ఎం.ఎం. నాయుడు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ ఆధ్వర్యంలో మునగ మొక్కలు పంపిణీ

**పదివేలు మొక్కలు పంపిణీ లక్ష్యం ఏపీఓ గౌరీనాథ్ వెల్లడి**

**గొట్టివలసలో ఎఫ్ ఎ నల్ల సూర్య నారాయణ ఆధ్వర్యంలో పంపిణీ**

**ఇంతవరకు నాలుగువేలు మునగ మొక్కలు పంపిణీ....**

గరుగుబిల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగముగా మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీలకు క్షేత్ర సహాయకులు ద్వారా మునగ మొక్కలు పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతు న్నారు. ఈమేరకు మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీ లకు దాదాపు పదివేలు మునగ మొక్కలు పంపిణీ లక్ష్యమని మండల ఉపాధిహామీ పథకం ఏ పి ఓ మండల గౌరీనాథ్ వెల్లడించారు. అయితే ఇంతవరకు నాలుగు మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీల ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల ద్వారా మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకం వేతన దారులకు, అంగన్వాడి కేంద్రాలకు, సుంకి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీ ద్వారా మునగ మొక్కలు పంపిణీ చేయడం జరుగు తుందని ఏపీఓ గౌరీనాథ్ తెలిపారు. గొట్టివలస గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సర్పంచ్ బోను చంద్రినాయుడుతో పాటు, పెద్దింటి పూర్ణచంద్ర రావు, బోను చంద్రశేఖ రరావు, పప్పల సత్యనారాయణ, తదితరులు మొక్కలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## నాగూరు సబ్ స్టేషన్‌లో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

### మండల విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనివాసనాయుడు వెల్లడి

### పాడైన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో కొత్తది ఏర్పాటు

### కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో తొలగిన ఇబ్బందులు

గరుగుబిల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్: మండలలోని నాగూరు గ్రామంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ లోని ట్రాన్స్ ఫార్మర్ పాడవడంతో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేం దుకు విద్యుత్ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టారు. నాగూరు గ్రామంలోని విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ పాడవడంతో సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు విద్యుత్తు సర ఫరాకు ఇబ్బందులు లేకుండా వుండేలా చర్యలు చేపట్టారు. అయితే పాడైన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను యుద్ధ



ప్రాతిపదికన ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపట్టడం జరిగిందని మండల విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనివాసనాయుడు తెలి పారు. నాగూరు గ్రామంలోని విద్యు త్తు ట్రాన్స్ ఫార్మర్ పాడవడంతో వేరే విద్యుత్తు సబ్ స్టేషన్ నుంచి ఆయా గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేయ డం జరిగిందని పేర్కొన్నారు. మండ లంలో ఆయా గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేసే విద్యుత్తు లైన్ ల పరిధి లో ఎప్పటికప్పుడు నిర్వహణ పను లు చేపట్టడం జరుగుతుందని ఏఈ శ్రీనివాసనాయుడు తెలిపారు. అదేవిధంగా విద్యుత్తు లైన్ ల పరి ధిలో వున్న చెట్లుకొమ్మలను తొలగిం చడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పేదల ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయం



**నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్తిబాబు**

**పేదవారికి ఆసరాగా ఎన్టీఆర్ భరోసా ఫించన్‌లు**

**పేదల పెన్నిధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

గరుగుబిల్లి , నవంబర్ 30, మేజర్ న్యూస్: ప్రతి ఒక్క పేదవాని ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయమని... అందుకు తగ్గట్టుగా ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ లు అందజేయడం జరుగు తోందని నాగూరు ఎంపిటిసి సభ్య లు మరియు, అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పలువురికి అందజే శారు. ఈసందర్భంగా ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ మాట్లా డుతూ ఈనెల 1వతేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పేదల పెన్నిధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పేర్కొ న్నారు. అదేవిధంగా రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ లు అందజేయడం జరుగు తుందన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు పింఛన్లను పెంపుదల చేయడం జరిగిందని సత్తిబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే

పార్వతీపురం రూరల్ నవంబర్ 30 (మేజర్ న్యూస్): ఆధ్యాత్మిక చింతన తో నే మానవ జీవితానికి మానసిక ప్రశాంత తలపిస్తుందని ప్రతి ఒక్కరూ బాల్యం నుంచి దైవభక్తి అలవర్చుకోవాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మండలం నర్సిపురంలో శిరిడి సాయిబాబా మందిరం 12వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం మహా అన్నసంతర్పణ జరిగింది. అలియా వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుంచి సాయి భక్తులు గ్రామంలో సాయి భజనలతో ర్యాలీ నిర్వహించి సాయి చిత్రపటాన్ని ఊరేగించారు. సాయిబాబాని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న సమారాధన లో పాల్గొని భక్తులకు నేరుగా వడ్డించారు. భక్తులు,పేదలకు ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వైస్ ఎంపీపీ వెంకటరమణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు

నక్కపల్లి, నవంబర్ 30 మేజర్ న్యూస్ : మండలంలోని గోడిచేర్ల ఉన్నత పాఠశాల లో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు శనివారం అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల గోడిచర్ల క్రీడా ప్రాంగణం నందు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులు ఉత్సాహంగా ఆటలు పోటీలో చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అంతర్జాతీయ దివ్యాంగు దినోత్సవం నాడు బహుమతులు అందజేస్తారని పాఠశాల ప్రత్యేక విద్య బోధించే ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ తెలిపారు.

# అన్నదాతల్లో తుఫాన్ అలజడి

## - చేతికి పంట అందే సమయంలో తీవ్ర నష్టం - పొలాల్లోనే వదిలేసిన వరి పనలు




దేవరాపల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం అన్నదాతల్లో అలజడి మొదలైంది. తీవ్ర తుఫానుగా మారినట్లు వాతావరణ శాఖ వెల్లడించడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా ఆకాశం మేఘావృతమై కొన్నిచోట్ల చిరుజల్లులు పడ్డాయి. గత మూడు నాలుగు రోజుల్లోనే వరి పైరు కోత కోసిన పొలాల్లో పనలను కుప్పలు వేయడం మొదలుపెట్టారు. కొన్నిచోట్ల వరి పనలు పూర్తిగా ఎండకపోయినప్పటికీ వర్షం పడితే తడిసిపోతాయన్న ఉద్దేశంతో ఆదరాబాదరగా కుప్పలు వేశారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిలిస్తే వరి కుప్పలు నీటి మునిగే ప్రమాదం ఉండడంతో కూలీలను ఏర్పాటు చేసుకొని ఎత్తు ప్రదేశాలలో కుప్పలు వేస్తున్నారు. వర్షానికి తడవకుండా ఉండడానికి కుప్పలపై టార్పణలు కప్పారు. కాగా వ్యవసాయ శాఖ అధికారులు సూచనలతో వరి కోతలను వాయిదా వేసుకున్న రైతులు తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతింటుందని ఆందోళన చెందుతున్నారు. అధిక వర్షం కురిసి పొలాల్లో నీరు నిల్వ ఉంటే వరి పైరు కుళ్లిపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. చేతికి పంట అందే సమయంలో పరిస్థితులు ఎప్పుడూ ఎలా ఉంటాయని రైతాంగం ఆందోళన చెందుతుంది. తుఫాన్ ప్రభావం కారణంగా కొన్నిచోట్ల కోసిన పనలను పొలాల్లోనే వదిలేశారు. మరి కొన్ని చోట్ల కుప్పలు వేశారు. వర్షాలకు కురిస్తే తమకు నష్టం తప్పదని రైతులు అంటున్నారు.

## వర్షాన్ని లెక్కచేయకుండా పించన్ పంపిణి చేసిన అధికారులు

నక్కపల్లి, నవంబర్ 30 మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయాలని ఆలోచన మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి మండల స్థాయి అధికారులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శనివారం తెల్లవారుజామునే పింఛన్ దారులకు పింఛన్లు



అందజేశారు. ఈ పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు శనివారం ఉదయం తో పాటు పలు గ్రామాల్లో ఆయన పర్యవేక్షించారు. సకాలంలో సిబ్బంది పింఛన్ల పంపిణీ విషయంలో ముందడుగు వేసినందుకు వారిని అభినందించారు. ఆయనతోపాటు ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, నక్కపల్లి కార్యదర్శి మూర్తి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్స్ విడుదల



నక్కపల్లి, నవంబర్ 30 మేజర్ న్యూస్ : జిల్లాలో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% ఫీజు రాయితీ కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రొసీడింగ్స్ విడుదల చేశారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర ,జిల్లా నాయకత్వం పెంటకోట జోగినాయుడు, కోరాడ చంద్ర రావు, మద్దాల రాంబాబు, సిహెచ్ఎల్వి స్వామి, కిషోర్, భాస్కర్ ,చంద్రశేఖర్ ల తో పాటు పలువురు కలిసిన వినతి పత్రం అందజేసిన విషయం తెలిసినదే..! ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడుకు ఫీజు రాయితీపై వివరాలను చేయమని ఆదేశించారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ స్పందించి పాత్రికేయ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో గత ఏడాదిలాగే ఏడాది కూడా ఫీజు రాయితో కల్పిస్తూ ప్రొసీడింగ్స్ విడుదల చేశారు. పాత్రికేయులకు ఇటువంటి గొప్ప అవకాశం కల్పించినందుకు జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు లకు ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకత్వం కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



సీతమ్మధార నవంబర్ 30 (మేజర్ న్యూస్): విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు ఒకట వ తేదీ ఆదివారం సెలవు దినం కావడం తో ఒకరోజు ముందే 15 వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య అధ్యర్యంలో వార్డ్ నాయకులు సచివాలయం సిబ్బంది తో కలసి హెచ్.బి కాలనీ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో 15 వార్డు టీడీపీ కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య వార్డు నాయకులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా కూటమి పాలన

### ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

దేవరాపల్లి, నవంబర్ 30 మేజర్ న్యూస్ : సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, వచ్చే మార్చిలోగా ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండలంలోని ఏ. కొత్తపల్లి పంచాయతీ శివారు సంజీవపురం గ్రామంలో టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ పెద్దాడ వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే




పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే పెంచిన పింఛన్ డబ్బులు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జనవరి నెల నుంచి రేషన్ కార్డులు మంజూరు అవుతాయన్నారు. రైవాడపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు తగిన నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నామని అన్నారు. తద్వారా 21 వేల ఎకరాలకు రెండు పంటలకు సరిపడా సాగునీటిని పుష్కలంగా అందిస్తామన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రైవాడకు పైసా ఖర్చు చేయలేదని విమర్శించారు. రోడ్ల అభివృద్ధిపై మాజీ మంత్రి బూడి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎక్కడికి అక్కడే భారీ గోతులతో రోడ్లను వదిలేసారని, రాష్ట్రవ్యాప్తంగా భారీ గోతులు, గుంతలను పూడ్చే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈనెల 5న 23 కోట్లతో రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన చేయనున్నామన్నారు. దేవరపల్లిలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం గ్రామంలో పింఛన్లను ఎమ్మెల్యే బండారు పంపిణీ చేశారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిటమిరెడ్డి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, మాజీ జెడ్పిటిసి పోతల పాత్రు నాయుడు, మండల పార్టీ కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ, కొమర బాబురావు, చల్లా నానాజీ, గంధం జగన్, ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, జనసేన నియోజకవర్గం కన్వీనర్ రాయపురెడ్డి కృష్ణ, మండల అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు కాళ్ల ప్రసాద్, తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు, ఆదిరెడ్డి వరలక్ష్మి, డి ఎల్ డి వో, మండల ప్రత్యేక అధికారి మంజులా వాణి, ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెదబోదుగల్లం హైస్కూలులో గురజాడ వర్ధంతి కార్యక్రమం

నక్కపల్లి, నవంబర్ 30 (మేజర్ న్యూస్) :మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి




సత్యనారాయణ గురజాడ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గురజాడ తన రచనలద్వారా సాంఘిక పరివర్తన కు ప్రయత్నించిన మహాకవి అన్నారు. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు అన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ గురజాడ రచనలు ఈనాటికీ ప్రజలమన్ననలను పొందుతున్నాయని, ఆనాటి సమకాలీన అంశాలను దృష్టిలో ఉంచుకుని దార్శనిక దృక్పథంతో రచనలు చేశారన్నారు. విద్యార్థులు అటువంటి మహనీయులనుండి స్ఫూర్తిని పొందాలన్నారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫాల్గుణ రావు, చిన్నారావు, శ్రీదేవి లు గురజాడ తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు.

## మంత్రివర్యులను కలిసిన వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ "అక్కేన"

### సాలూరు క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులను కలిసిన మధు

### శాలువ కప్పి సన్మానించిన మంత్రివర్యులు సంధ్యారాణి



గరుగుబిల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్: రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అక్కేన మధుసూదన రావు శనివారం రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణిని సాలూరు క్యాంపు కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలిశారు. రాష్ట్ర కొప్పల వెలమ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మధుసూదనరావు బాధ్యతలు స్వీకరించడంతో రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈసంద ర్భంగా మధుసూదనరావు పలు సమస్యలను మంత్రివర్యులు సంధ్యారాణి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలు పరిష్కారానికి సంబం ధించి మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారని మధుసూదనరావు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు అంబటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిభద్ర కొనుగోలు కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జేసి

### రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి.. ఏవో విజయభారతిని పలు వివరాలు అడిగి తెలుసుకున్న జేసి

గరుగుబిల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్: మండలం ఉల్లిభద్రలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం (పీపీసీ)ను పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక శనివారం ఉదయం ఆకస్మిక%శీ%గా తనిఖీ చేశారు. ఈమేరకు రైతుసేవ కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి గ్రామ వ్యవసాయ సహాయకులకు , రైతు సేవా కేంద్రం సిబ్బందికి ధాన్యం కొనుగోళ్లలో చేపట్టవలసిన అంశాలపై పలు సూచనలు, మార్గదర్శకాలను జారీచేశారు. అదేవిధంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్య%శీ% కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం మండల పరిధిలోని సుంకి గ్రామంలోని బఫర్ గోడౌన్ ( గో దా%శీ)ను జేసీ ఆకస్మిక తనిఖీ చేశారు. గోదా%శీ%లో ఉంచిన బియ్యం బస్తాలను రికార్డుల ప్రకారం ఉన్నదీ, లేనిదీ జాయింట్ కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు



చేశారు. ఈపర్య టనలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా వ్యవసాయ శాఖా ధికారి కె.రాబర్ట్ పాల్, మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి ,తదితర అధికారులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

సీతానగరం నవంబర్ 30 మేజర్ న్యూస్ : మండలంలోని చినబోగిలి. జోగంపేట. లక్ష్మీపురం తదితర గ్రామాలలో శనివారం పింఛనులను పంపిణీ



కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి కే కరుణ కుమార్ ఎంపీడీవో త్రివిక్రమారావుతొ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాలలో గ్రామ సచివాలయ సిబ్బంది అందజేస్తున్న వితంతువు వికలాంగు వృద్ధాప్య పెన్షన్ తో పాటు పలు రకాల పింఛన్లను పంపిణీ తీరును క్షుణ్ణంగా పరిశీలించి వారికి దగ్గరుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఒకేరోజు మండల స్థాయిలో పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలన్నారు కొన్ని గ్రామాలలో సిగ్నల్స్ ఇబ్బందులు ఉన్నప్పటికీ పింఛన్లు పంపిణీ లక్ష్యం దిశగా సిబ్బంది పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## 'డుంబ్రిగుడ'లో అర్హత ప్రతి ఇంట పింఛన్ల పండుగ

డుంబ్రిగుడ, నవంబర్ 30 మేజర్ న్యూస్:- కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంట పింఛన్ల పండుగ నెలకొంటుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు టి. సుబ్బారావు, టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం. స్వామి అన్నారు. మండల కేంద్రంలోని శనివారం సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ



చేయడం జరుగుతుందని వారు చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో పింఛన్లు ఎప్పుడు వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ఏప్రిల్ నెల నుంచి పింఛన్ పంపిణీలు అందజేసి అవ్వ తాతల మోముల్లో ఆనందం నింపిందన్నారు. ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అభివృద్ధి, సంక్షేమం సమంతరంగా సాగుతుందన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జనరంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని చెప్పారు.

## "టిక్కిలిబెడ్డ"లో పేదలకు కృష్ణ కుమారి ఆహార సరుకులు పంపిణీ

డుంబ్రిగుడ, నవంబర్ 30 మేజర్ న్యూస్:-నిరుపేద కుటుంబాలకు ఎంతో కొంత తన వంతు ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో తనకొచ్చి ఆదాయం గోరంత అయిన ఎదుట వారికి సహాయం అందించడమే ఆమె గొప్ప గుణం. మండల కేంద్రంలోని టిక్కిలి బెడ్డ గ్రామ ఆదిమ జాతి నిరుపేద కుటుంబాలకు మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కె. కృష్ణకుమారి ఆధ్వర్యంలో శనివారం ఆమె నిరుపేద కుటుంబాలైన గిరిజనులకు నిత్యవసర సరుకులను ఆమె



పంపించేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి ఎంత సంపాదించినా ఎదుట వారికి సహాయం అందించకపోతే మానవ జన్మం శూన్యమని ఆమె చెప్పారు. అనేకమంది నిరుపేద కుటుంబాలు ఒక పూటకు కూడా గడవలేని పరిస్థితిలో ఎందరో ఉన్నారని ఆమె చెప్పారు. ఇటువంటి నిరుపేద కుటుంబాలకు ప్రస్తుత సమాజంలో ఉన్న యువతి ,యువకులు వారి ఆదాయంబట్టి ఎంతో కొంత పేదవారికి సహాయం అందిస్తే సమాజం మరింత మెరుగుపడుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అభివృద్ధికి ప్రణాళికలు నిర్దేశించుకోవాలి : ఎమ్మెల్యే

పార్వతిపురం రూరల్ నవంబర్ 30( మేజర్ న్యూస్): పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్ట పరిచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న నిధులను సక్రమంగా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులకు కేటాయించుకోవాలని ఎమ్మెల్యే బోనాలు విజయ్ చంద్ర అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రూపేష్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లుగా పంచాయతీలకు రావాల్సిన నిధులను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి గ్రామాల అభివృద్ధి అడ్డుకుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి కృషి వలన కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా పంచాయతీ ఖాతాలో కి చేరుతున్నాయి అన్నారు. వాటిని ప్రణాళిక బద్ధంగా వినియోగించుకుని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. విద్యుత్ చార్జీలను తగ్గించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అందించే సూర్య ఘర్ సోలార్ పవర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందుకు ప్రజాప్రతినిధులు పథకం పై అవగాహన పెంచుకొని విస్తృత ప్రచారం



కల్పించాలని కోరారు. అనంతరం ప్రవేశపెట్టిన బడ్జెట్ను సభ్యులు ఆమోదించడంతో ఏకగ్రీవంగా 2024 బి25 తో పాటు 2026 ఏడాదికను ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శోభారాణి తో పాటు ఎంపీటీసీలు మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న దివ్యాంగులకు ఆటల పోటీలు

రావికమతం నవంబర్ 30 మేజర్ న్యూస్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మేడివాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించనున్నామని ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడులు తెలిపారు. డిసెంబర్ 2 సోమవారం నిర్వహించనున్న ఈ పోటీలలో పాల్గొనుటకు ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి 10వ తరగతి చదువుతున్న దివ్యంగా విద్యార్థులు అర్హులన్నారు. పరుగు పందెం కబాడీ సినిమా గీతాలు డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహిస్తున్నామని వీరు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఈ పోటీలు కు ఆతిధ్యం ఇస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు

# ఎమ్మెల్యే చొరవతో కళ కళ లాడుతున్న పల్లె రోడ్లు.!

## ఉపాధి పనులుతో ఉరకలెత్తిస్తున్న ఎమ్మెల్యే కళా.!

## 36 కోట్లు ఉపాధి నిధులుతో పనులు మంజూరు.!

## శరవేగంగా జరుగుతున్న రోడ్లు, కాలువలు పనులు.!





మెరకముడిదాం నవంబర్ 30 మేజర్ న్యూస్. చీపురుపల్లి శాసనసభ్యుల గా ఎన్నిక కాబడి అర్ధ సంవత్సరం గడవక ముందే కోట్ల రూపాయల పనులతో పల్లెలలో సీ సి రోడ్లు, కాలువలు నిర్మాణాలు, చేపట్టుటకు నిధులు కేటాయించి వెలుగులు నింపుతున్నారు ఎమ్మెల్యే కళా. వెంకటరావు. ఇప్పుడు ఆ రోడ్లు, కాలువలు పట్టణం లో రోడ్లు, కాలువలను సైతం తలపిస్తున్నాయని చెప్పడం లో అతిశయోక్తి లేనేలేదు. చీపురుపల్లి నియోజకవర్గానికి ఉపాధి హామీ పథకం నిధులను వరదలా పారిస్తున్న ఎమ్మెల్యే నాలుగు మండలాలకు 36 కోట్ల రూపాయలను మంజూరు చేసి పల్లెలలో వెలుగులు నింపుతున్నారు. ఆయన సుదీర్ఘ రాజకీయ చతురత ముందు ప్రత్యర్థులు సైతం బలాదూర్ అవ్వాల్సిందే. చెప్పింది చేయడం, చేయగలిగిందే చెప్పడం ఆయన నైజం. ఆయన మిత భాసి. నాయికులతోనూ, కార్యకర్తలుతోనూ తక్కువ మాట్లాడుతారు. ఆశించిన దానికంటే ఎక్కువ పని చేస్తారు. తమకు కేటాయించిన ఉపాధి హామీ పథకం నిధుల నుండి పల్లెలకు, సీ .సీ రోడ్లు, కాలువలు పనులు మంజూరు తో పాటు మెరకముడిదాం మండల అభివృద్ధి కార్యాలయానికి 80 లక్షలు ఖర్చుపెట్టి సమావేశ మందిరం నిర్మాణం, అలాగే మెరకముడిదాం మంచి నీరు కొనేరు సుందరీ కరణకు 70 లక్షలు రూపాయలు , చీపురుపల్లి పట్టణం రోడ్లు డ్రైనేజీ కి కోటి రూపాయిలు విడుదల చేసి, అభివృద్ధికి బాటలు వేసారు. నియోజక వర్గ పరిధిలో గల మూడు మండలాలు రైతుల కోరిక మేరకు తోటపల్లి కాలువ పూడిక తీత పనులకు కోట్ల రూపాయిలు కేటాయింపులు చేసారు. తద్వారా కాలువ పూడిక తీతలకు శ్రీకారం చుట్టి చీపురుపల్లి, గరివిడి, మండల వ్యవసాయ భూములకు, గుర్ల మండలం లో కొన్ని గ్రామాలకు వరి పంటకు నీరు అందించి రైతులు కళ్ళల్లో ఆనందం నింపుతున్నారు ఎమ్మెల్యే కళా వెంకటరావు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుండే నియోజక వర్గం ప్రజలుకు అందుబాటులో ఉండేందుకు చీపురుపల్లి పట్టణం లో పార్టీ ఆఫీసు పెట్టి పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి సకాలం లో స్పందిస్తున్నారు. ఎమ్మెల్యే సభలూ, సమావేశంలకు వెళ్ళినప్పుడు, ఆయన అందుబాటులో లేని సమయంలో కార్య కర్తల పనులుకు ఏవిధమైన ఆటంకం కలగకుండా ఎమ్మెల్యే తనయుడు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి రామ్ మాలిక్ నాయుడు పార్టీ కేడర్ కు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తుండడం పార్టీకీ శుభపరిణామం.. ఇదిలా ఉండగా నియోజక వర్గంలో అన్ని మండలాలు తో "కనెక్టివిటీ" ఉన్న, ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతముగా ఉంటూ బాగుకు నోచుకోని గరివిడి– గర్భాం రోడ్డు భాగుకు, గౌరవ శాసనసభ్యులు చొరవ తీసుకోవాలని నియోజక వర్గ ప్రలులు కోరుతున్నారు.

# శిథిలావస్థలో గొలుగొండ మండల పరిషత్ కార్యాలయం

### వర్షానికి తడుస్తున్న కంప్యూటర్లు భయాందోళనలో విధుల్లో ఉన్న ఉద్యోగులు



గొలుగొండ, నవంబర్ 30, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లాగొలుగొండ మండల పరిషత్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ప్రస్తుతం తుఫాను కారణంగా కురుస్తున్న చిన్నపాటి వర్షానికి స్లాబ్ తడిసి మీరు లీకై స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్నాయి. దీంతో కార్యాలయము లో ఉన్న కంప్యూటర్లు మరమ్మతులకు గురయ్యే పరిస్థితి, విధులు నిర్వహించే ఉద్యోగులపై స్లాబ్ పెచ్చులు ఊడిపడి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. ఈ భవనం పురాతన కాలం నాటిది అయినందు ఏళ్ల తరబడి శిథిలావస్థకు చేరుకున్నా మరమతులకు నోచుకోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్లాబ్ మరమ్మత్తులు చేపట్టాలని లేదా నూతన భవన నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# మందులు విక్రయాలపై నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

### నర్సీపట్నం డ్రగ్ ఇన్స్పెక్టర్ కళ్యాణి



గొలుగొండ, నవంబర్ 30, మేజర్ న్యూస్:నాణ్యతా లోపం అయిన మందులును మెడికల్ షాపుల్లో విక్రయించినట్లయితే కేసులు నమోదు తప్పదని నర్సీపట్నం డ్రగ్ ఇన్స్పెక్టర్ కళ్యాణి హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం మండలంలో ఏ ఎల్ పురం, చోద్యం, ప్రభుత్వ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం రోగులకు, విక్రయించే ఇచ్చే మందులను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ కళ్యాణి మాట్లాడుతూ ఏ ఎల్ పురం2, చోద్యం లో మందుల షాపులో విక్రయించే మందులను అనుమానంతో క్వాలిటీ నిర్ధారణ పరీక్షలకు పంపించడం జరిగిందని అన్నారు. అలాగే చోద్యం లో మెడికల్ స్టోర్ లో శాంపిల్స్ ఉండడంతో వాటిపై ఆరా తీయగా వైద్య శిబిరానికి తెచ్చామని పాపు నిర్వాహకులు తెలిపారని చెప్పారు దీంతో ఆ మందులు సంబంధించి పూర్తి వివరాలు తెలపాలని చెప్పడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా మందుల షాపుల్లో నాణ్యమైన మందులు విక్రయించాలని రోగులకు విక్రయించే మందులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని షాపులు యజమానులను ఆదేశించడం జరిగిందని, కొన్నిచోట్ల మందుల షాపుల్లో బిల్లులు ఇవ్వడం లేదని గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజలు గ్రామాల్లో నాసిరకం మందులను విక్రయించినట్లయితే ప్రజలు నేరుగా ఫిర్యాదు చేసినట్లయితే ఆ షాపులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగాఅమె తెలిపారు.

# కే కోటపాడు మండల జనసేన పార్టీ నూతన అధ్యక్షునిగా ఉగ్గిన త్రినాథ్ నియామకం

**– ఆదేశాలు జారీ చేసిన మాడుగుల ఇంచార్జ్: రాయపురెడ్డి కృష్ణ**



కే కోటపాడు, నవంబర్ 30( మేజర్ న్యూస్): కే కోటపాడు మండల జనసేన పార్టీ నూతన అధ్యక్షునిగా ఉగ్గిన త్రినాథ్ నియమించబడ్డారు. శనివారం ఉదయం మాడుగుల నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాయపు రెడ్డి కృష్ణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులకు నియామక పత్రాన్ని అందించారు. కే కోటపాడు మండలం లోని ఏ. భీమవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఉగ్గిన త్రినాథ్ జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి, సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను పార్టీ గుర్తించి ఈయనకు పదవి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా నియమించబడిన ఉగ్గిన త్రినాథ్ మాట్లాడుతూ, తాను పార్టీ కోసం చేసిన సేవా కార్యక్రమాల వల్లే మండల అధ్యక్ష పదవి దక్కిందని, తనకిచ్చిన పదవిని సద్వినియోగ పరుచుకుంటానన్నారు. అలాగే మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో గ్రామ కమిటీలఅధ్యక్షులను త్వరలోనే నియమించి, అందరిని ఒక తాటిపైకి తీసుకొస్తానని చెప్పారు. తనకి పదవి అందించిన రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, జనసేన పార్టీ ఎమ్మెల్సీ డాక్టర్ హరి ప్రసాద్ కి, ఎం ఎస్ ఎం ఈ స్టేట్ చైర్మన్ తమ్మారెడ్డి శివశంకర్ కి, జిల్లా పార్టీ అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కి, మాడుగుల నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ రాయపురెడ్డి కృష్ణకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా వారందరికీ నూతన అధ్యక్షులు ఉగ్గిన త్రినాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నదాతల్లో ఫెంగల్ తుఫాను ఆందోళన

### వరి పంట కోతలు వాయిదా వేసుకోవాలి...ఏవో విజయభారతి

### కోసిన వరిపంట తడిసిపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

### వరి పంట కోతలు కోసిన అన్నదాతల్లో ఆందోళన



గరుగుబిల్లి, నవంబర్ 30, మేజర్ న్యూస్: ఎన్నోవ్యయ ప్రయాసలకోర్చి పండిస్తున్న వరిపంటలు చేతికందు తున్న సమయంలో ఫెంగల్ తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తుండడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్ష%శీ%కు పలు గ్రామాల్లో కోసిన వరిపంట తడిసి పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పండిస్తున్న పంటలు చేతికందే వరకు నమ్మకం ఉండడం లేదని రైతులు అంటు న్నారు. ఆరుగాలాలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి పండిస్తున్న వరి పంటలు చేతికందే సమ యంలో అన్నదాతకు ఆందోళన తప్పడం లేదు. బంగాళాఖాతం లో ఏర్పడిన తుఫాను కారణం గా కోసిన వరి పంటలు అదరా బాదరాగా కుప్పలు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. అదే విధ%శీ%గా తుఫాన్ కారణంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కోతలకు సిద్ధంగా ఉన్న వరి పంటలను కోయలేని పరిస్థితి ఏర్పడింది. తుఫాను పూర్తిస్థాయిలో విడిచి పెడితే తప్ప వరి పంటలు కోయలే మని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. వర్షాలు కురుస్తుండడంతో పొలాల్లో వేసిన వరికుప్పలు లోపలకి నీరు వెళ్లకుండా ఉండేలా టార్పాలిన్ లను వేస్తున్నారు. ఇటీవల యంత్రా లతో వరి నూర్పులు చేపట్టిన రైతులు ధాన్య%శీ% బస్తాలను సురక్షిత ప్రాంతంకు తరలించారు. విక్రయిం చేందుకు ధాన్యం బస్తాలను సిద్ధం చేసిన తరుణంలో తుఫాన్ కారణంగా పలువురు రైతులు ధాన్యమును మిల్లులకు తరలించగా మరికొంతమంది రైతులు కల్లాల్లోనే నిల్వచేసి టార్పాలిన్ లను వేశారు. ఏది ఏమైనప్పటికీ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చిపంటలు పండిస్తు న్న రైతులకు పంట చేతికందే సమ యంలో ఆందోళన తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తుఫాన్ కారణంగా రైతులు వరి పంట కోతలను వాయిదా వేసు కోవాలని ,అదేవిధంగా సిద్ధం చేసిన ధాన్యం బస్తాలను సురక్షిత ప్రాంతా లకు తరలించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రేగిడి విజయభారతి తెలిపారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద భారీ ఎత్తున అన్న సమరాధనా కార్యక్రమం

### వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు

గొలుగొండ, నవంబర్ 30, మేజర్ న్యూస్:అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం గ్రామంలో కార్తీకమాస పర్వదినాన్ని పుష్కరించుకుని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి





ఆలయం వద్ద శనివారం భారీ ఎత్తున అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర బ్రహ్మేంద్ర స్వామి సంఘం అధ్యక్షులు దిగు మూర్తి పాపారావు మాట్లాడుతూ కార్తీక మాసం పురుషకరిం చుకొని ఈ అన్న సమరాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ అన్న సమరాధనా కార్యక్రమానికి ఏ ఎల్ పురం తో పాటు సమీపంలో గల కొంగసింగి, పాత కృష్ణా దేవి పేట, సిహెచ్ నాగపురం, రత్నంపేట లింగంపేట తదితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తామరపల్లి శివ వీరబ్రహ్మేంద్రస్వామి సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నెలలో అన్ని రేషన్ కార్డులకు కిలో కందిపప్పు

### తహసిల్దార్ బి.వెంకటరమణ

రావికమతం నవంబర్ 30 మేజర్ న్యూస్ : మండలంలో అన్ని రేషన్ కార్డులకు డిసెంబర్ నెలకు ఒక కిలో కందిపప్పు చొప్పున ప్రభుత్వం




కేటాయించిందని తాసిల్దార్ బి వెంకటరమణ తెలిపారు మండలంలో 22,911 రేషన్ కార్డులు గాను సరిపడ కందిపప్పును ఇప్పటికే రేషన్ డిపోలకు తరలించడం పూర్తయింది అన్నారు. మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ఆపరేటర్ నుంచి ప్రతి ఒక్క రేషన్ కార్డు వినియోగదారు కందిపప్పు కిలో 67 రూపాయలు చెల్లించి తీసుకోవాలని ఆయన చెప్పారు. అలాగే ప్రతి రేషన్ కార్డుకు అర కిలో పంచదారను కూడా మొబైల్ యూనిట్ డిస్ట్రిబ్యూషన్ ఆపరేటర్ ద్వారా సరఫరా చేస్తున్నామని ఆయన చెప్పారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి

### ఎమ్మెల్యేకు ఎంపీఈఓలు వినతి

జామి,నవంబర్ 30(మేజర్ న్యూస్) : ఉద్యోగ భద్రతకల్పించాలని ఎంపీఈఓలు శనివారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికివినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2015 నుండివ్యవసాయశాఖలో కాంట్రక్టు పద్ధతిలో ఎంపీఈఓలుగా విధుల్లోకి చేరామనితెలిపారు. నాటినుండి నేటివరకు కాంట్రక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నామనిచెప్పారు.మాకు రావలసిన ఇన్సెంటివ్లు 2020 నుండి రాలేదని వాపోయారు.ఆర్ధికంగా నష్టపోయామని తెలియజేసారు.ఇప్పటికి వ్యవసాయశాఖలో విఎఎ పోస్టుఖాళీగానే ఉన్నాయన్నారు. మా సర్వీసును పరిగణలోకి తీసుకుని ఖాళీగా ఉన్న విఏఏపోస్ట్ మమ్మలను పర్మినెంట్గా మార్చలని కోరారు. మాకు రావలసి బకాయిలుఇప్పించేవిధంగా కృసిచేయాలన్నారు. రైతు సేవాకేంద్రంలో ప్రభుత్వం ఇచ్చినటార్గెట్లు ఎప్పటికప్పుడు పూర్తిచేస్తు సేవలు అందిస్తున్నామని మాకు న్యాయంఎచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీఈఓలు మౌనిక కుమారి శివ, శ్రావణి –"తదితరులు ఎమ్మెల్యేను కలిసినవారిలో ఉన్నారు

# 2న విశాఖ డైరీ ముట్టడి

సీతానగరం నవంబర్ 30 మేజర్ న్యూస్... పాడి రైతులక తగ్గించిన పాల ధర పెంచాలని కోరుతూ డిసెంబర్ 2న విశాఖ డైరీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ పాల రైతుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి లక్షలనాయుడు. కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ డైరీ యాజమాన్యం రైతులకు ఇచ్చిన పాల ధరను తగ్గించిందని పాల ధర తగ్గించడంతో పాడి రైతులను ధర లేకుండా చేసి దుర్మార్గ ఆలోచన తిప్పుకొట్టాలన్నారు పాల రైతులకు ఇస్తున్న రాయితీలను పాల ధర పెంచాలని కోరుతూ డిసెంబర్ 2న చలో విశాఖ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాడి రైతులను కోరారు












# ఎంవిపిలోని తాపేశ్వరం వారి లక్ష్మిగణపతి స్వీట్స్ షాప్ పై ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారుల దాడులు

### – కేసు నమోదు

**ఎం వీ పి కాలనీ, (విశాఖ తూర్పు), నవంబర్ 30( మేజర్ న్యూస్):** నగరంలోని ఎంవిపి కాలని టిటిడి కళ్యాణ మండపం వద్దనున్న తాపేశ్వరం వారి లక్ష్మి గణపతి స్వీట్స్ షాప్, శ్రీ శివరామ స్వీట్స్, స్వీట్ ఇండియా తదితర షాపులపై ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి పలు ఆహార పదార్థాలను, వాటి తయారికి వినియోగించే వస్తువులను సీజ్ చేసారు. ఈ మేరకు ప్రాంతీయ నిఘా అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కొల్లి శ్రీనివాసరావు ఆదివారం మీడియాకి తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పీ ఎన్.మురళీకృష్ణ, ఫుడ్ సేఫ్టీ అధికారి జి.వి.అప్పారావుల నేతృత్వంలోని తనిఖీ బృందాలు ఆయా స్వీట్ షాపులపై దాడులు చేసి వాటిలోని ఆహార పదార్థాల తయారీకి వినియోగించే నాన్ బ్రాండెడ్ నెయ్యి శ్యాంపిల్స్ సేకరించి తనిఖీకి పంపించినట్లు తెలిపారు. వీరందరిపై ఫుడ్ సేఫ్టీ యాక్ట్ 2006 ప్రకారం కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేశామన్నారు. ఈ తనిఖీల్లో భాగంగా నాణ్యతా ప్రమాణాలు, లైసెన్సులు, ఆయా ఆహార పదార్థాల తయారి సమయంలో పాటిస్తున్న ప్రమాణాలు, లేబర్ డిపార్ట్మెంట్ వారి నిబంధనలు , జిఎస్టి తదితర అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించామని తెలిపారు. ఇదే విధంగా నగరంలోని ప్రముఖ ఫుడ్ తయారి కేంద్రాలలో, హోటల్స్ లో, క్లౌడ్ కిచెన్స్ లో, ఆకస్మిక తనిఖీలు జరుపుతామన్నారు. ప్రజలకు విక్రయించే సరుకుల విషయంలో అన్ని నాణ్యత, ఆరోగ్య ప్రమాణాలు పాటించాలని, అలా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రజారోగ్యాన్ని పాడుచేసే వారి వ్యాపారాలు సీజ్ చేసి, వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# వీడని ముసురు

డుంబ్రిగుడ, నవంబర్ 30 మేజర్ న్యూస్:– బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో రెండు రోజులుగా ముసురు వీడడం లేదు. చిరుజల్లులతో కూడిన వర్షంతో గిరిజనులు బయటకి రాలేని పరిస్థితి ఏర్పడింది. వరి పనలను కలాల్లో చేర్చి టార్ఫిన్లను గిరిజన రైతులు ఏర్పాటు చేశారు. చిరుజల్లులతో కూడిన వర్షంతో రాజ్మా పంట దెబ్బతింటుందని గిరిరైతులు ఆందోళన చెందుతున్నారు. ముసురు, చిరుజల్లుల మధ్య చలి తీవ్రతతో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు.

# గొలుసు దొంగలించిన ముద్దాయి అరెస్టు

గాజువాక, నవంబర్ 30, మేజర్ న్యూస్: ఒంటరిగా ఉన్న మహిళ నుంచి బలవంతంగా రెండు తులాల బంగారు పుస్తల తాడును లాక్కొని పారిపోయిన వ్యక్తిని న్యూ పోర్ట్ క్రైమ్ పోలీసులు చాక చాక్యంగా పట్టుకుని అరెస్ట్ చేశారు. శనివారం నాడు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు



చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ ఎడిసిపి ఎన్ మోహన్ రావు తెలిపిన వివరాల ప్రకారంగా నవంబర్ 23న 11 గంటల సమయంలో పెదగంట్యాడ వికాస్ నగర్ లో చెట్టి రమాబాయ్ ( 70 )సంవత్సరాలు గల మహిళ ఒంటరిగా తన నివాసంలో ఉంటున్న సమయంలో గాజువాక శ్రామిక నగర్ ప్రాంతానికి చెందిన వబ్బిన కోటరావు (24) ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారం పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పారిపోయాడని ఆ సమయంలో ఆమెకు వేలుకు గాయాలు అయ్యాయని తెలిపారు. రమాబాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హార్బర్ క్రైమ్ సిఐ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో న్యూ పోర్ట్ క్రైమ్ ఎస్ఐ ఈ. అప్పలరాజు సిబ్బంది టీం గా ఏర్పడి సిసి ఫుటేజ్ లో నీలిరంగు షర్ట్ ధరించిన వ్యక్తి స్కూటీ వాహనంపై వెళ్లడాన్ని గమనించి అతని కోసం ముమ్మరంగా గాలింపు చేపట్టగా శనివారం నాడు ఆ వ్యక్తిని పట్టుకున్నట్టు క్రైమ్ డిసిపి మోహన్ రావు తెలిపారు. ముద్దాయి డిగ్రీ ఫెయిల్ అయ్యి చిన్నతనం నుంచి చెడు వ్యసనాలకు బానిస అవడం వలన దొంగతనాలు అలవాటు పడ్డాడని వివరించారు. దొంగలించిన పుస్తెలతాడును రామా టాకీస్ వద్ద ఉన్న ఆర్టిక గోల్డ్ లో అమ్మినట్టు ముద్దాయి చెప్పాడని, అదేవిధంగా గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూటీ దొంగతనం చేశాడని పుస్తెలతాడు అమ్మగా వచ్చిన డబ్బులో కొంత అప్పు తీర్చి మిగిలిన డబ్బులో అతను వద్ద నుంచి 64900 రూపాయల నగదు, స్కూటీ, మొబైలను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు వివరించారు. ఈ దొంగతనం కేసును త్వరగా చేదించిన క్రైమ్ హార్బర్ సిఐ జి. శ్రీనివాస్, ఎస్సైలు ఈ అప్పలరాజు, రామ్మూర్తి, ఎంవి .రమణ, సిబ్బంది బి రాజేష్, కే .జయేంద్ర, జి .రాజు, వి లక్ష్మణ్, సిహెచ్. గణపతి, ఎస్. నరేష్ ను తదితర సిబ్బందిని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకా బ్రతా బాగ్చీ, డిసిపి అభినందించారు.

## రైవాడలో పౌర హక్కుల దినోత్సవం



దేవరాపల్లి, నవంబర్ 30 మేజర్ న్యూస్ : మండలంలోని రైవాడ గ్రామంలో శనివారం అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.లక్ష్మీదేవి గ్రామస్తులకు పౌర హక్కుల పై అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరిత్యా చర్యలు తప్పవని అన్నారు . ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ అధికారులు పి.గంగునాయుడు, దాసరి రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాములమ్మ, సర్పంచ్ చల్లా లక్ష్మీ నాయుడు, అనకాపల్లి జిల్లా టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, దుక్క ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ ఎయిడ్స్ డే ర్యాలీ

పార్వతీపురం రూరల్, నవంబర్ 30( మేజర్ న్యూస్) :డిసెంబర్ 1వ తేదీన అంతర్జాతీయ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీని నిర్వహించనున్నట్టు జిల్లా లెప్రసి,ఎయిడ్స్,టీబి నియంత్రణాధికారి డా. యం. వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఆదివారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమౌతుంద నీ దీన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభిస్తామన్నారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్.టి.సి బస్టాండ్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు సాగుతుందని,. ఎన్.ఎస్.ఎస్, ఆర్.ఆర్.సి వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కే కోటపాడు లో 90 శాతం పింఛన్ల పంపిణీ

### - మండల స్పెషల్ ఆఫీసర్: పూర్ణిమ దేవి

కే కోటపాడు నవంబర్ 30 (మేజర్ న్యూస్): మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో 90 శాతం పింఛన్లు పూర్తి చేసినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ పూర్ణిమదేవి, స్థానిక ఎంపీడీవో సాంబశివరావు తెలిపారు. మండలంలోని పాతవలస గ్రామంలో శనివారం ఉదయం అధికార యంత్రాంగం పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్రామా పీడీ పూర్ణిమ దేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలోని అత్యధికంగా కే. కోటపాడు మండలంలో పింఛన్లు అందించినట్లు చేసినట్లు చెప్పారు . ఈ కార్యక్రమంలో పాత వలస సర్పంచ్ జామిన్ శ్రావణ్, తెలుగుదేశం నాయకులు జామి



నారాయణమూర్తి, జామి బుచ్చిరాజు, తదితరులు పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామాలకు బయట ఉన్న కేవలం కొంత మందికి సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే మండలంలోని 32 గ్రామపంచాయతీలో ఆయా సచివాలయ సిబ్బందితో పాటు, గ్రామంలోని టిడిపి నాయకులు దగ్గరుండి పింఛన్లు అందించారు.

## నేడు అంతర్జాతీయ ఎయిడ్స్ డే ర్యాలీ



పార్వతీపురం రూరల్, నవంబర్ 30( మేజర్ న్యూస్) :డిసెంబర్ 1వ తేదీన అంతర్జాతీయ ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీని నిర్వహించ నున్నట్టు జిల్లా లెప్రసి,ఎయిడ్స్,టీబి నియంత్రణాధికారి డా. యం. వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమౌతుంద నీ దీన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభిస్తామన్నారు. ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్.టి.సి బస్టాండ్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు సాగుతుందని,. ఎన్.ఎస్.ఎస్, ఆర్.ఆర్.సి వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కౌన్సిల్ సమావేశంలో అనధికార సభ్యుల హడావుడి

- రసాభాసగా సమావేశం
- టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం
- సమస్యలపై చర్చించకుండానే ముగిసిన సమావేశం



నెల్లిమర్ల, నవంబర్ 30, మేజర్ న్యూస్: నెల్లిమర్ల నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో అనధికార సభ్యుల హడావుడితో రసాభాసగా మారింది. శనివారం నగరపంచాయతీ చైర్ పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. అనధికార సభ్యులు సమావేశంలో కూర్చోవడం, కౌన్సిలర్లకు తగిన గౌరవం ఇవ్వకపోవడం, అధికారులు ఇష్టానుసారంగా కుళాయిలు వెయ్యడం తదితర కారణాలతో సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చైర్ పర్సన్ బంగారు సరోజిని వారించేందుకు ప్రయత్నించినా సభ్యులు ఆగని పరిస్థితి ఏర్పడింది. ఈ సందర్భంగా సమావేశానికి అనధికార సభ్యులు హాజరు కావడంపై 3, 7 వార్డుల కౌన్సిలర్లు మొయిద శ్రీనివాసరావు, మైపాడ ప్రసాద్ చైర్ పర్సన్ వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యులకు సరియైన కుర్చీలు కూడా వెయ్యడం లేదని ఆరోపించారు. దీనిపై టీడీపీ నాయకుడు లెంక అప్పలనాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ విషయం ఏమైందని ప్రశ్నించారు. దీంతో వారి మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అలాగే కొండపేటలో ఇష్టానుసారంగా కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారని రెండో వార్డు కౌన్సిలర్ పైల భారతి చైర్ పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలో కూడా సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. మొత్తమ్మీద తీర్మాన అంశాలపై పూర్తిస్థాయిలో చర్చ జరుగకుండా సమావేశాన్ని ముగించారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

### అంగన్వాడి చిన్నారులతో ముచ్చటించిన ఎమ్మెల్యే

పార్వతిపురం రూరల్ నవంబర్ 30 (మేజర్ న్యూస్): నేటి బాలలే రేపటి పౌరులని వారిని అన్ని విధాలుగా సమాజ శ్రేయస్సుకి దేశాభివృద్ధికి



ఉపయోగపడేటట్లు తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు . మున్సిపాలిటీ పరిధిలో గల 28వ వార్డులో అంగన్వాడి కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు .పిల్లలు ఎంతమంది చేరారు, ఎంతమంది హాజరయ్యారు, పిల్లలకి ఇచ్చే మెనూ ఎలా ఉంది, క్రమం ప్రకారం మెనూ అమలు చేస్తున్నారా అనే విషయాలను ఎమ్మెల్యే పరిశీలించారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల ఆరోగ్యం పట్ల విద్యా ప్రమాణాలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్క అంగన్వాడీ కార్యకర్త పిల్లలను తీర్చిదిద్దాలని మెనూ సక్రమంగా అమలు చేయాలని అంగన్వాడి కార్యకర్తలు కోరారు. పిల్లలకు కేంద్రంలో ఏ ఏ అంశాలు నేర్పించారు అన్నిటి పరిశీలించి పిల్లలతో కొంతసేపు ఎమ్మెల్యే ముచ్చటించారు.

## 16 నుండి అల్లిపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

విశాఖపట్నం, నవంబర్ 30, మేజర్ న్యూస్: అల్లిపురం వెంకటేశ్వర మెట్టపై వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో డిసెంబర్ 16 నుండి జనవరి 13వ తేదీ వరకు ధనుర్మాసోత్సవాలు ఘనంగా జరుగుతాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి.రమాబాయి తెలియజేశారు ధనుర్మాసం సందర్భంగా స్వామి వారికి ప్రతిరోజు సుప్రభాత సేవ, ఆరాధన,ధనుర్మాస అర్చనలు,తిరుప్పావై వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. డిసెంబర్ 16వ తేదీ ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవతో కార్యక్రమాలు మొదలవుతాయని, ఈ సందర్భంగా నెలగంట పెడతారని చెప్పారు.ఆ రోజు ఉదయం 6.42గంటలకు ధనుర్మాస పూజ జరుగుతుందని



అన్నారు. ఉదయం 11:30 గంటలకు కవాట బంధనం దర్శనాలు నిలిపివేస్తారని, సాయంత్రం ఐదు గంటల నుండి ఆరాధన,మంగళ శాసనం తీర్థ ప్రసాద వితరణ,రాత్రి 8 గంటలకు ఏకాంత సేవ ఉంటుందన్నారు జనవరి 10, 11 తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ఉత్తరద్వార దర్శనం, 12న నీరాటోత్సవం, 13న భోగి పండుగ,గోదాదేవి కల్యాణం, 14న మకర సంక్రమణ పుణ్యకాలం, సంక్రాంతి పండుగ, 15న కనుమపండుగ,16న ముక్కనుమ పండుగ, పరస మహోత్సవం ఘనంగా జరుగుతుందని పేర్కొన్నారు. 19న అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జి. వి. రామబాయి కోరారు.

# పేదలకు కొండంత ఆసరా సామాజిక ఫించన్

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, నవంబర్ 30, మేజర్ న్యూస్ : పేదప్రజలకు ఆసరా ఇస్తూ కొండంత ధైర్యాన్ని ఇస్తున్న సంక్షేమ పథకం ఎన్టీఆర్ సామాజిక ఫించన్ అని భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. నవంబర్ 30వ తారీకు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఫించన్ పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒకటవ తారీకు ఆదివారం కావడంతో అవ్వా తాతలకు ఒకరోజు ముందుగానే ఫించన్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం అధికార యంత్రాంగం సమాయత్తం అయింది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచనలు మేరకు 3వ డివిజన్లో ఫించన్ పంపిణీ కార్యక్రమంలో గంటా నూకరాజు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఫించన్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రాష్ట్ర ముసుగుకు సంకెళు తెగి అభివృద్ధి, సంక్షేమం వైపు అడుగులు వేస్తుందని అన్నారు. 200 రూపాయలు నుండి వెయ్యి, 2,000 ఇప్పుడు 4,000 రూపాయలకి ఫించన్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని అన్నారు. పేదల కళ్ళల్లో కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం కూటమిదేనని అన్నారు. రాబోయే నలభై ఏళ్ల సుదీర్ఘ ప్రణాళికతో అడుగులు వేస్తున్న చంద్రబాబు సర్కార్ కు రాష్ట్ర ప్రజలు అందరూ అండగా ఉండాలని గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమ్మిడి మసేను, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గురజాడ వేంకట అప్పారావు వర్ధంతి



భీమునిపట్నం, నవంబర్ 30, మేజర్ న్యూస్ : గురజాడ వెంకట అప్పారావు నాటక రచయితగా, కవిగా తెలుగు నాటకరంగంలో తన రచనలతో ఎంతో ప్రసిద్ధి చెందారని, 1892లో కన్యాశుల్కం నాటకాన్ని రాయగా ఇది తెలుగు భాషలో గొప్ప నాటకంగా పరిగణించబడడమే కాకుండా శతాబ్ది ఉత్సవాలు జరుపుకున్న తొలి తెలుగు సాంఘిక నాటకంగా పేరు పొందిందని స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలదండ వేసి నివాళులర్పించారు. ఉదయం అసెంబ్లీ సమావేశంలోవిద్యార్థులకు ఆయన గొప్పతనం గురించి తెలియజేశారు.భారతీయ నాటకరంగానికి మార్గదర్శకులలో ఒకరైన గురజాడ కవిశేఖర మరియు అభ్యుదయ కవితా పితామహుడు అనే బిరుదులను అందుకున్నారని తెలియజేశారు. తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో గురజాడ ముందు ఉంటారని తెలియజేశారు. ఆయన స్వయంగా ముత్యాల సరాలు అనే ఒక చందస్సును కూర్చారని తెలియజేశారు.ముత్యాల సరాలు గురజాడ అప్పారావు గేయాల సంకలనము అని తెలిపారు.

ఆంగ్లంలో ఎంత గొప్పగా వ్రాసినా అది పరభాషేనని, తన మాతృభాషలో వారు ఇంకా గొప్పగా వ్రాయగలరని గురజాడ తెలిపారని వివరించారు. ఆయన రచించిన దేశభక్తి గేయం "దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా" అందరి నోళ్ళల్లో నానుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, ఈగల సంజీవి తదితరులు పాల్గొన్నారు.

# 10 వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### - ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



ఆరిలోవ, నవంబర్ 30( మేజర్ న్యూస్): జీవీఎంసీ, 10 వ వార్డు సుందర్ నగర్ కొండవాలు ప్రాంతంలో అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు. స్థానిక వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో సుమారు 36 లక్షల జీవీఎంసీ నిధులతో రోడ్లు, డ్రైన్స్, యూజీడీ, పనులు కు శంకుస్థాపన ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు . అనంతరం ఎన్టీఆర్ భోరోసా పెన్షన్స్ ను అందజేశారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ, జోనల్ కమీషనర్, డి ఈ, 10 వ వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, బీజేపీ ప్రెసిడెంట్, దొంతల రమణ, జెనసేన ప్రెసిడెంట్, బండి రాజా రమేష్, క్లస్టర్ ఇంచార్జి మద్దిల రాజేష్, సుందర్ నగర్ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చెంతకు చేరిన ట్రాఫిక్ పంచాయితీ

### ప్రత్యామ్నయం చూపుతామన్న హామీ.. తోపుడుబల్ల ,చిల్లర వర్తకుల ఆందోళన



పార్వతిపురం రూరల్ నవంబర్ 30 (మేజర్ న్యూస్): పట్టణ ప్రధాన రహదారి రోజురోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతుండడంతో ఇటీవల బాధ్యతలు చేపట్టిన సీఐ మురళీధర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా రోడ్డును ఆక్రమించుకొని ఇష్టానుసారంగా వ్యాపారాలు చేస్తున్న చిల్లర వర్తకులు, తోపుడుబల్లపై ఉక్కు పాదం మోపారు. ఆయా వర్తకులు దుకాణ సముదాయాన్ని వదిలి రోడ్లపై ఇదేచ్ఛగా వ్యాపారాలు చేయడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నిటికీ పరిష్కారం చూపుతో వర్తక సంఘ నాయకులతో చర్చించి సజావుగా వ్యాపారం చేసుకుని ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని ఏ ఒక్కరు కూడా రోడ్డుపైకి రావద్దని గట్టిగా హెచ్చరికలు ఇచ్చారు. అంతేకాకుండా నేరుగా రంగంలోకి దిగి రోడ్డుపైకి ఎవరూ రాకుండా గడిచిన మూడు రోజుల నుంచి అదే పనిగా ఉన్నారు .అయితే ఇది చూసి మింగుడు పడలేని కొందరు వర్తకులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి శనివారం తీసుకెళ్లారు .ఇందులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ట్రాఫిక్ పేరుతో తమ కడుపులపై కొట్టొద్దని నియమ ,నిబంధనలకు లోబడే వ్యాపారాలు చేసుకుంటున్నామని వర్తక సంఘాలు, సిఐటియు నాయకులు అధికారులకు ప్రజాప్రతినిధులకు వివరించారు .అయితే జిల్లా కేంద్రం కావడంతో పరిస్థితి రోజురోజుకు జటిలంగా మారుతుందని ,ట్రాఫిక్ సమస్య అధికమవుతుందని ఈ విషయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు ఆందోళనకారులు చెప్పడంతో చేసేదేమీ లేక ఎమ్మెల్యే విజయ్ చంద్ర చెంతకు ట్రాఫిక్ పంచాయతీ చేరింది.అయితే ఈ విషయంలో ఆయన కూడా తగ్గేదేలే అన్నట్టుగా వ్యవహరించి, పరిస్థితిని పూర్తిస్థాయిలో తనకు అవగాహన ఉందని అయితే ట్రాఫిక్ ను క్రమ భరిదించడం పోలీసుల చర్యని వ్యాపారస్తులకు నష్టం కలిగించే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు కాస్త వెనక్కి తగ్గారు. ఈ విషయంలో రాజకీయ జోక్యం జరగడంతో గతంలో మాదిరిగానే మరల రోడ్డుపైనే వ్యాపారం చేసుకుంటూ ట్రాఫిక్కు ఇబ్బందులు కలుగజేస్తారో లేక పోలీసులకు స్వేచ్ఛ ఇచ్చి వారి విధులకు ఆటంకం కలగకుండా చూస్తారు వేచి చూడాలి.

## కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

విశాఖపట్టణం, నవంబర్ 30, మేజర్ న్యూస్: బురుజుపేటలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శనివారం దర్శించుకున్నారు. ఈ నెల 02వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మార్గశిర మాసోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పసుపు, కుంకుమలతో అభిషేకం నిర్వహించి, అమ్మవారికి హారతి ఇచ్చారు. దేవస్థానం అధికారులు మేళతాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.



# మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించండి

**- ఎమ్మెల్యే బండారుకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు**

దేవరపల్లి, నవంబరు 30, మేజర్ న్యూస్ : మండలంలోని నాగయ్యపేటలో రాజుల వీధిలో రోడ్డు మంజూరు అయినప్పటికీ నిర్మాణం చేపట్ట లేదని వెంటనే రోడ్డు నిర్మాణంకు చర్యలు చేపట్టాలని, వర్షం వస్తే నీరు చేరు తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి వీధి వాసులంతా శనివారం వినతి పత్రం ఇచ్చారు. సుమారుగా ఇరవై ఏళ్లుకు పైగా రోడ్డు వేయడంతో ఇదిశిథిలమై ఆ రహదారి అంతా బురద మయమవుతుందని, ఇటీవల రోడ్డు



మంజూరు చేశారని అన్నారు. రోడ్డు మీద రోడ్డు వేస్తున్నారని కొంత మంది ఫిర్యాదు చెయ్యడం తో రోడ్డు వెయ్యకుండా నిలుపుదల చేసారని ఇంజనీరింగ్ అధికారులకు అడిగితే ఫిర్యాదులు ఉన్నాయని రోడ్డు వెయ్యడం లేదని దీని వలన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని వీధికి చెందిన బత్తి. రమేష్, జామినాయుడు, రాజులమ్మ, నౌడు దేవి, ఉమ, సత్యవమ్మ, కృష్ణవేణి, లక్ష్మి, తదితరులు వినతి పత్రం ఇచ్చారు. దీనికి ఎమ్మెల్యే స్పందించి అభివృద్ధిని ఎవరూ ఆపలేరని రోడ్డు నిర్మాణం జరుగు తుందని ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, చిటిమిరెడ్డి నాయుడు తదితరులు ఉన్నారు.

# నేడు గంటా పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

భీమునిపట్నం, నవంబర్ 30, మేజర్ న్యూస్ : భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు కూటమి ప్రజా ప్రతినిధులు తెలిపారు.

# పోలిపాడ్యమి ఏర్పాట్లు పరిశీలన

**పరిశీలించిన ఎస్ ఐ రమేష్ నాయుడు, ఈవో సూర్యనారాయణలు**

**నాగావలి నది వద్ద జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలన**



గరుగుబిల్లి ,నవంబర్ 30, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఒకటవ తేదీ అర్ధరాత్రి నుంచి నిర్వహించనున్న పోలిపాడ్యమి ఏర్పాట్లను మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు, దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి వి సూర్యనారాయణతో కలిసి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా నాగావళి నది ఒడ్డున జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడం తోపాటు, క్యూ లైన్ లను పరిశీలించి తగు సూచనలు సలహాలు అంద జేశారు. అదేవిధంగా పోలిపాడ్యమి కార్యక్రమానికి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను ఈవో సూర్యనారాయణ ఎస్ఐకి వివరించారు. పోలిపాడ్యమి పర్వదినం సందర్భంగా పవిత్ర నాగా వలి నదికి నదిహారతి కార్యక్రమ%శీ%ను ఘనంగా నిర్వహించనున్నామని ఈవో సూర్యనారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో తోటపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఆవాల రామకృష్ణ, తదితరులు వున్నారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పాలన

**పేదల ముఖంలో నవ్వు... ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



పార్వతిపురం రూరల్ నవంబర్ 30 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో కోటను ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు కనిపిస్తుందని అందరికీ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయని సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ప్రతి ఒక్క పేదవాని ముఖంలో నవ్వు చూడడమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు తగ్గట్టుగా ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛను అందించడం జరుగుతుందిని శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ నెల ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేసేందుకు ముఖ్యమంత్రి దివ్య దృష్టితో ముందుకు వచ్చారని,, పట్టణంలోని 28వ వార్డులో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛనులను పంపిణీ చేశారు. దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు ఇలా ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని అయినా కూటమి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తుందన్నారు...... అదే వార్డుకు చెందిన కిడ్నీ బాధితునికి తొలిసారిగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర చేతులమీదుగా పింఛన్ పంపిణీ జరిగింది. అనారోగ్య కారణాలతో కిడ్నీ పాడై డయాసిస్ చేయించుకుంటున్న బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పదివేల రూపాయలు పెన్షన్ కింద పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# నర్సీపట్నం నియోజకవర్గంలో స్మశానాల అభివృద్ధికై చర్యలు

**స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

నర్సీపట్నం, నవంబర్ 30, మేజర్ న్యూస్ : నర్సీపట్నం లోని స్మశానాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం స్మశానాన్ని శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం



విలేకరులతో మాట్లాడుతూ, అన్ని చోట్లా స్మశానాలు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని, నర్సీపట్నం పట్టణంలో ఉన్న ఐదు స్మశానాలను పార్కుల్లా అభివృద్ధి చేస్తున్నామని, వీటిని సాయంత్రం వేళల్లో ప్రజలు సేదతీరే విధంగా రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. బలిఘట్టం స్మశాన అభివృద్ధి కోసం సీఎంఆర్ సంస్థ రూ. 20 లక్షలు కేటాయించి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. మిగిలిన నాలుగు స్మశానాల అభివృద్ధి కోసం సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ముందుకొచ్చిందని వివరించారు. నియోజకవర్గంలోని వంద పంచాయతీల్లో స్మశానాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించామని, ప్రతి పంచాయతీలోనూ స్మశానాల అభివృద్ధికై ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి అభివృద్ధి చేస్తున్నామని అయ్యన్న ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్పీకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రమణ, లంక ప్రసాద్, బలిఘట్టం నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలి

**- జీఎస్టీ కమిషనర్ రవి కిరణ్**

నెల్లిమర్ల, నవంబరు 30, మేజర్ న్యూస్: విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని జీఎస్టీ అండ్ కస్టమ్స్ కమిషనర్ ఈదర రవి కిరణ్ అన్నారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన యూజింగ్ టెక్నాలజీ అండ్ ఎఐ ఫర్ ఎఫెక్టివ్ లెర్నింగ్ అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం కాదని లెర్నింగ్ అన్నది ఎంతో అవసరమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికి కమ్యూనికేషన్, క్రియేటివిటీ, కాన్ఫిడెన్స్, క్రిటికల్ థింకింగ్ (4సి) అవసరమన్నారు. నేడు ఏదేని అంశం గురించి తెలుసుకోవాలంటే ఇంటర్నెట్, చాట్ జీపీటి చాలా ఉపయోగపడుతుందన్నారు. కాగా, నేడు ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అభివృద్ధి పేరుతో ప్రకృతిని నాశనం చేయడం వల్ల పకృతి విపత్తులు సంభవిస్తొన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి హెడ్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. ఆచార్యులు, స్కిల్స్ డీన్ అనీల్ కుమార్, ఆసిఫ్, దేవికారాణి తోపాటు బిటెక్, బిబిఎ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను 'సంకల్పం'తో దూరం చేద్దాం

**-మాదక ద్రవ్యాల కట్టడికి ప్రత్యేకంగా 'ఈగల్' టీమ్**
**-గంజాయి నియంత్రణకు 1972 టోల్ ఫ్రీ నంబరు**
**-హెూం, విపత్తులశాఖ మంత్రి వంగలపూడి అనిత**

నెల్లిమర్ల, నవంబరు 30, మేజర్ న్యూస్:మాదక ద్రవ్యాలను 'సంకల్పం' దూరం చేద్దామని హెూంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సంకల్పం" కార్యక్రమాన్ని నెలిమర్ల మహారాజ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్( మిమ్స్)లో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి అనిత మాట్లాడుతూ విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులని, అటువంటి విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడవద్దని సూచించారు. యువత జీవితాలు నాశనం కాకూడదన్న లక్ష్యంతో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చేపట్టిన 'సంకల్పం' కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ లక్ష్యం కూడా రాష్ట్రాన్ని మాదకద్రవ్యరహితంగా చేయాలన్న ఉద్దేశ్యంతో డిజి స్థాయి పోలీసు అధికారి పర్యవేక్షణలో ప్రత్యేకంగా 'ఈగల్' టీమ్ పేరుతో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఒక విభాగాన్ని ప్రారంభించామన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు 1972 అన్న టోల్ ఫ్రీ నంబరును కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఈ నంబరుకు మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణ, విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని అందించవచ్చునని, సమాచారం వారిని ప్రోత్సహించేందుకు నగదు బహుమతులను కూడా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా వాటి వెనుక దురదృష్టవసాత్తు డ్రగ్స్ ప్రభావం కనిపిస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. డ్రగ్స్ ప్రభావాన్ని సమూలంగా నిర్మూలించేందుకు




ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. గంజాయి, డ్రగ్స్ మితిమీరి వినియోగిస్తే, మత్తు ప్రభావంతో విచక్షణ కోల్పోయి, నేరాలకు పాల్పడుతున్నారన్నారు. కళాశాల యాజమాన్యాలు కూడా డ్రగ్స్ ఫ్రీగా తమ విద్యాసంస్థలను మార్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణకు పోలీసుశాఖ శక్తి వంచన లేకుండా పని చేస్తోందని, ఒక వైపు నేరాలను



నియంత్రిస్తూనే మరోవైపు కేసుల దర్యాప్తు చేపడుతోందని కొనియాడారు. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటితో భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ఈ సందర్భంగా భోగాపురం సీఐ జి రామకృష్ణ వీడియో, పిపిటి ద్వారా డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణరాజు, మేనేజింగ్ ట్రస్టీ బి. హెచ్. వి. కె ప్రవీణ్ వర్మ, డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్, నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ పాల్గొన్నారు.

# మహా లింగ రుద్రాబిషేక పూజలో అవంతి



భీమునిపట్నం, నవంబర్ 30, మేజర్ న్యూస్ : కార్తీక మాసం సందర్భంగా బోగాపురం మండలం రావాడ అవంతి ఇంజినీరింగ్ కళాశాల లో సతీ సమేతంగా ఆది సంభూతుడైన మహేశ్వరుని సన్నిదానం లో వేద పండితులు మంత్రోచ్చారణ తో భక్తి శ్రద్ధలతోశనివారం మహా లింగా రుద్రాభిషేక పూజలు చేసి పార్వతి పరమేశ్వరుల మెండైన ఆశీర్వాదాలు తీసుకున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, – ఆయన సతీమణి జ్ఞానేశ్వరి.

## పేదల ముఖంలో ఆనందం

# చూడడమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

ఆనందపురం, నవంబర్ 30, మేజర్ న్యూస్: ఆనందపురం మండలంలో లోడగలవానిపాలెంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క పేదవాని ముఖలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు తగ్గట్టుగా ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ లు అందజేయడం జరుగు తోందని అన్నారు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పలువురికి అందజే శారు. ఈసందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఈనెల 1వతేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేయాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పేదల పెన్నిధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల లొ ఇచ్చిన హామీలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్.టి.ఆర్ భరోసా పెన్షన్ లు అందజేయడం జరుగుతుందన్నారు. పేదలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు పింఛన్లను పెంపుదల చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లోడగల రమణ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు మాజీ జడ్పిటిసి బమ్మిడి ఉమా స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

**బెల్టుషాపులపై కఠిన చర్యలు.. వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా ప్రణాళిక**

**జిల్లా ఇన్ఛార్జి మంత్రి వంగలపూడి అనిత.. పరిశ్రమలు ప్రారంభించకపోతే భూకేటాయింపు రద్దు**

విజయనగరం బ్యూరో , మేజర్ న్యూస్ ,నవంబరు 30 : జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి త్వరలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని జిల్లా ఇన్ఛార్జి మంత్రి, హెూంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. రెవెన్యూ సమస్యలపై వినతుల స్వీకరణ కోసమే ఈ గ్రీవెన్స్ నిర్వహిస్తామని చెప్పారు. మంత్రి అనిత అధ్యక్షతన జిల్లా సమీక్షా సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. వ్యవసాయం, రహదారుల నిర్మాణం, నీటి పారుదల, వైద్యారోగ్యం, విద్యుత్, రీ సర్వే తదితర అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా ఇన్ఛార్జి మంత్రి అనిత మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలవల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వీటిని పరిష్కరించడానికి ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. భూముల ఫ్రీహెూల్డ్ కు సంబంధించి సుమారు 490 ఎకరాలు వరకు అవకతవకలు జరిగినట్లు తేలిందని, బాధ్యులైన రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఎక్సైజ్ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని, బెల్టుషాపులు ఎక్కడా లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. వచ్చే వేసవిలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకూడదని, దీనికోసం ఇప్పటినుంచే కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని చెప్పారు. ధాన్యం తడిచి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జరుగుతున్న రహదారుల నిర్మాణం, మరమ్మతు పనులు వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. తుఫాన్లు, వర్షాలు ఎక్కువగా కురిసేటప్పుడు త్రాగునీటి నిల్వ ట్యాంకులను వారానికోసారి శుభ్రం చేయాలని సూచించారు. విద్యుత్ సమస్యల పరిష్కారంపై ఏర్పాటు చేసిన టోల్ఫ్రీ నెంబరు 1912కు విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఖాళీల భర్తీ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని మంత్రి చెప్పారు. ఇళ్లపై ఉన్న విద్యుత్ వైర్లు, వేలాడుతున్న వైర్లను తొలగించేందుకు సమగ్ర సర్వే నిర్వహించి, నివేదికను తయారు చేయాలని ఆదేశించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా మీడియాతో మంత్రి అనిత చెప్పారు. గంజాయి సాగును, రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. దీనిలో భాగంగా ఈగల్ టాస్క్ఫోర్స్ను ఏర్పాటు చేశామని, త్వరలో ప్రతీ జిల్లాలో ఈగల్ బృందాలు ఏర్పాటవుతాయని తెలిపారు. ఈగల్ టాస్క్ ఫోర్స్ కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ. 9కోట్లను ఖర్చుచేయనుందని చెప్పారు.

రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పరిశ్రమలకు కేటాయించిన భూముల్లో నిర్ణీత గడువులోపల పరిశ్రమలను ఏర్పాటు చేయకపోతే, కేటాయింపులను రద్దు చేయాల్సి ఉంటుందని చెప్పారు. త్వరలో బొబ్బిలి గ్రోత్ సెంటర్ను సందర్శించి, కేటాయింపులపై సమీక్షిస్తామని అన్నారు. పరిశ్రమలకు కేటాయించిన భూములపై సమగ్ర నివేదికను తయారు చేయాలని ఆదేశించారు. గతంలో కంటే ఈ ఏడాది జిల్లాలో చెరకు సాగు పెరిగిందని, రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్లు, ఇతర పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యుత్ శాఖలో ఏఈలు, లైన్మెన్ల ఖాళీల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. జిల్లాకు క్రీడా పాఠశాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలో దీనిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ ప్రకటించారు.

జెడ్పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తాటిపూడి జలాశయానికి గౌర్రిపాటి బుచ్చి అప్పారావు పేరును పునరుద్దరించాలని కోరారు. చెరకు రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని, అందుబాటులో చెరకు సేకరణ పాయింట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. తుఫాను కారణంగా ధాన్యం తడిచిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ వైర్లు క్రిందకి వేలాడటం, ఇళ్లపైన ఉండటం వల్ల పలువురు ప్రమాదాల బారిన పడి ప్రణాలను కోల్పోతున్నారని, వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశుధ్యం మెరుగు పర్చేందుకు, త్రాగునీరు కలుషితం అవ్వకుండా వివిధ రకాల చర్యలను తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించామని చెప్పారు. జిల్లాలో 11 మండలాల్లో సుమారు 41 కిలోమీటర్ల మేర త్రాగునీటి పైప్లైన్లు కాలువల్లో ఉన్నాయని, వీటిని వారం పదిరోజుల్లో బయటకు తీసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారికి గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద మరుగుదొడ్లు నిర్మిస్తామని చెప్పారు.ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ చెన్నై తరహాలో భోగాపురం ఎయిర్పోర్టుకు సముద్రపు నీటిని శుద్దిచేసి వినియోగించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎస్.కోట ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ తాటిపూడి రిజర్వాయర్కు గౌర్రిపాటి పేరును పునరుద్దరించాలని అసెంబ్లీలో కూడా ప్రస్తావించామని తెలిపారు. ఎంఎల్సి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ గ్రీన్ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ల భారీ వాహనాల కారణంగా చుట్టుప్రక్కల గ్రామాల్లో రహదారులు పాడైపోయాయని చెప్పారు. జిందాల్ అల్యూమినియం ఫ్యాక్టరీకి చేసిన భూసేకరణ, రైతుల సమస్యలను ప్రస్తావించారు. బొబ్బిలి ఎంఎల్ఏ బేబీ నాయన మాట్లాడుతూ పారాది వంతెన దెబ్బతినడం వల్ల, ట్రాఫిక్ను మళ్లించడంతో, తమ నియోజకవర్గంలోని పలు రహదారులు దెబ్బతిన్నాయని చెప్పారు. వచ్చే వర్షాకాలం లోగానే వంతెన నిర్మణాన్ని పూర్తి చేయాలని కోరారు. నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగ మాధవి మట్లాడుతూ, తమ నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యను ప్రస్తావించారు. ఎపి మార్క్ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ, భోగాపురం ఎయిర్పోర్టు నిర్వాసితుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకవచ్చారు. తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ పాలవలస యశస్వని మాట్లాడుతూ, ఓపెన్ డ్రైనేజీ వల్ల కలుగుతున్న దుష్ఫలితాలను వివరించారు. ఎంఎల్సి డాక్టర్ సురేష్బాబు మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రస్తావించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎస్పి వకుల్ జిందాల్, జెసి ఎస్.సేతు మాధవన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి వైసిపి సభ్యుల వాదోప వాదాల మధ్య మున్సిపల్ సమావేశం

**పురపాలక సంఘం అభివృద్ధికి 4.62 కోట్ల మంజూరు చేసిన అయ్యన్న. కౌన్సిలర్ పద్మావతి వెల్లడి**

నర్సీపట్నం నవంబర్ 30 మేజర్ న్యూస్: నర్సీపట్నం పురపాలక సంఘం సాధారణ సమావేశం చైర్ పర్సన్ శ్రీమతి బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభమైన వెంటనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీల కౌన్సిలర్ల వాగ్వాదంతో సమావేశం గందరగోళంగా మారింది. గత ప్రభుత్వంలో చేసిన పనులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎందుకు బిల్లులు చెల్లించాలని జనసేన, టిడిపి కౌన్సిలర్లు నిలదీశారు . జనసేన కౌన్సిలర్ సౌజన్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పనికిరాని లే అవుట్ కు కోటి యాభై లక్షల రూపాయలు కేటాయించారని టెండర్లు పిలవకుండా ఎలా వర్క్ చేశారని అప్పటి జాయింట్ కలెక్టర్ పనికిరాని లేఅవుట్గా గుర్తించి క్యాన్సల్ చేశారని దీనికి మున్సిపాలిటీ నుండి భారీగా సొమ్ము ఎందుకు చెల్లించాలని ఎంతవరకు కరెక్ట్ అని గత ప్రభుత్వం కాంట్రాక్టర్కు బిల్లు ఇవ్వకపోవడంతో కోర్టుకు వెళ్లారని కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్లడంతో మున్సిపల్ అధికారులు కోర్టుకు తిరుగుతూ ప్రజల సొమ్ము వృధా చేస్తున్నారని దీనికి కూటమి ప్రభుత్వం ఎందుకు బిల్లులు చెల్లించాలని నిలదీశారు. అనాలోచిత తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వల్లనే మాజీ ఎమ్మెల్యేను పక్కన కూర్చోబెట్టారని విమర్శించారు దీనిపై స్పందించిన మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. కూటమి కౌన్సిలర్లు రాజకీయం చేస్తున్నారని ఎదురుదాడికి దిగారు. నర్సీపట్నంలో కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారని అన్యాయంగా బిల్డింగులు కూలుస్తున్నారని. బిల్డింగులు కూల్చే సంస్కృతి ఎంతవరకు లేదని ఇది కరెక్ట్ కాదని వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ మున్సిపల్ అధికారులను నిలదీశారు. రాజకీయాలు చేస్తే కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తుందని హెచ్చరించారు . టిడిపి కౌన్సిలర్ పద్మావతి మాట్లాడుతూ గత నాలుగు నెలలలో ప్రవేశపెట్టిన ఎజెండా పరిశీలిస్తే పురపాలక సంఘం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాలుగు కోట్ల 62 లక్షల రూపాయలు నిధులు కేటాయించారని. త్వరలో నర్సీపట్నంలో విద్యుత్ వెలుగులతో నింపబోతున్నామని అన్నారు. నర్సీపట్నం పురపాలక సంఘం అభివృద్ధి పథంలో నడుస్తుందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్నారని గత ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పురపాలక సంఘంలో రోడ్ల అభివృద్ధి లైటింగ్ .శానిటేషన్ చాలా అద్భుతంగా చేస్తుందని. ప్రతి ఎజెండాలోనూ పురపాలక సంఘం అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని ఆమె అన్నారు. మున్సిపల్ కమిషనర్ సురేంద్ర మాట్లాడుతూ లే అవుట్ కు ప్రభుత్వ నిబంధన ప్రకారం పని జరిగిందని బదులిచ్చారు ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాగరపు శ్రీరామ్ మూర్తి పదవీ విరమణ వీడ్కోలు



**- పాల్గొన్న ఏమ్ ఈ ఓ**

లక్కవరపుకోట, నవంబర్ 30, మేజర్‌న్యూస్

మండలములోని రంగరాయపురం గ్రామం ప్రాథమిక పాటశాల లో ప్రధాన వుపాధ్యాయుడి గా పని చేసి శనివారం పదవీ విరమణ చేసిన జాగరపు శ్రీరామ మూర్తి వీడ్కోలు సభ ఎం ఈ ఓ సి ఎచ్ కూర్మారావు ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు 33 ఏళ్ళు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన శ్రీరామ్ మూర్తి దంపతుల్ని మండలములోని ఉపాధ్యాయులు బంధుమిత్రులు శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు ఇతని సన్మాన కార్యక్రమానికి వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ఇతని సన్మాన కార్యక్రమానికి అధిక సంఖ్యలో అభిమానులు ఉపాధ్యాయలు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు పాల్గొనడం విశేషం ఇతను ఎస్ కోట ఎల్ కోట ఇతర మండలాల్లో ఎక్కడ ఏ స్కూల్ లో పనిచేసినా నిబద్ధతతో విద్యార్థుల భవిష్యత్తు బాగుకోసం ఎంతో కృషి చేసారు అని వక్తలు అన్నారు పదవీ విరమణ ప్రతీ ఉద్యోగికి వస్తుంది అని ఉపాధ్యాయునికి ఉద్యోగ విరమణ జరిగిన జీవితాంతం వుపాద్యాయునిగానే పిలవ బడటం అలాగే నిత్యమూ విద్యాబుద్ధులు చెప్పే అవకాశం ఒక్క వుపాద్యాయునికి మాత్రమే ఉంటుంది అని ఎంఈ ఓ కూర్మారావు అన్నారు తన ఉద్యోగ జీవితంలో తనకు సాహకరించిన ప్రతీ ఒక్కరికి వుపాధ్యాయులు శ్రీ రామ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

# జోరువానలోనూ జనం కోసం...

**- వత్సవలసలో విస్తృతంగా పర్యటన- ప్రజలతో మేమేకమైన ఎమ్మెల్యే శంకర్**

గార, నవంబర్ 30, మేజర్‌న్యూస్



జోరువానను సైతం లెక్క చేయకుండా జనం కోసం, సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో మమేకమవుతున్నారు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్. అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ.. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ... వాటికి పరిష్కారాలను, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ అసలుసిసలైన ప్రజాప్రతినిధిగా అందరితో మన్ననలు అందుకుంటున్నారు. మండలంలోని వత్సవలస గ్రామంలో పించన్ల పంపిణీకి శనివారం వచ్చిన ఆయన కార్యక్రమం అనంతరం గ్రామం మొత్తం తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో నెలకొన్న దయనీయ పరిస్థితులపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మాగాంధీ చెబితే ఆ పల్లెలను అధ్వాన్నంగా మార్చిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో కనీస మౌళిక సదుపాయాలైన రోడ్లు, డ్రైన్లు వంటివి నిర్మించక పోవడంతో వర్షం కురిస్తే గ్రామాల్లో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొందన్నారు. గత ఐదేళ్లుగా రహదారుల ఊసే ఎత్తక పోవడంతో రోడ్లన్నీ గోతులమయంగా తయారై ప్రజల పాలిట నరక ప్రాయంగా మారిందన్నారు. ప్రజలపై వైసీపీ ప్రభుత్వాన్ని ఎందుకంత కక్ష అనేది తనకు అంతుపట్టం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పిడి ఆరు నెలల్లోనే ప్రజారంజక పాలన అందించారని పేర్కొన్నారు. ప్రాధాన్యతా క్రమంలో కనీస మౌళిక సదుపాయాల కల్పనను చేపడతామని ప్రజలకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన బుడా చైర్మన్ తెంటు



బాడంగి, నవంబర్ 30, మేజర్‌న్యూస్

మండలంలోని పిన్నవలస, మల్లంపేట తదితర గ్రామాల్లో శనివారంమాజీ శాసన సభ్యులు, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ (బుడా) తెంటు లక్ష్మున్నాయుడు ఉదయాన్నే అర్హులైన లబ్ధిదారులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజంలోని బలహీన వర్గాల సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు.సమాజంలోని బలహీన వర్గాలు, ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వితంతువులు, వికలాంగులు, మరియు ఇతరులు గౌరవంతో కూడిన జీవనాన్ని కలిగి ఉండేలా చేయడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి, ప్రభుత్వానికి కష్టమైన ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ, వారి పింఛన్లను పెంచే చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు 1వ తేదీ ఆదివారం శెలవు కావడం వలన ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ పింఛన్ల పంపిణీ ద్వారా బలహీన వర్గాల సంక్షేమానికి మరియు సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నందుకు లబ్ధిదారులు కూటమి ప్రభుత్వమునకు వారు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవి బాబు, పిన్నవలస సర్పంచ్ కన్నం నాయుడు, వైస్ ఎంపీపీ భాస్కరరావు, మాజీ ఎంపీపీ త్రినాథ్ నాయుడు, లచ్చుపతుల సత్యం, మల్లంపేట మాజీ సర్పంచ్ అప్పలనాయుడు ,వైస్ సర్పంచ్ సూర్యనారాయణ, టిడిపి పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**- ఒక్కరోజులో 7740మందికి పెన్షన్ అందజేతు: ఎంపిడిఓ గీతాంజలి**

సీతంపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్



ఏపిలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెన్షన్ సరిగ్గా ఒకటో తారీఖునే పెన్షన్‌దారుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. ఒకవేళ ఒకటో తేదీ ఆదివారం అయితే ముందు రోజే పెన్షన్లను పంపిణీ చేస్తోంది సర్కార్. పెన్షన్ కోసం ఎలాంటి ఎదురుచూపులు చూడకుండానే తమ చేతుల్లోకి పెన్షన్ వచ్చేస్తుండటంతో లబ్దిదారుల ఆనందం అంతా ఇంతా కాదు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సరైన సమయానికి పెన్షన్ ఇచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. లబ్ధిదారులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక సీతంపేట మండలకేంద్రంలో శనివారం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీకి కార్యక్రమం లో లంకాణ అచ్చుతరావు కు డయాలిసిస్ పేషెంట్ అక్షరాల పది వేలు రూపాయలు ఇవ్వటం జరిగింది.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ గీతాంజలి ఐటిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ హిమరకపవన్ ,సెక్రెటరీ రామకృష్ణ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అలాగే శాంబాఒ సచివాలయం పరిధిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అమల రాగోలు జెమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఆరిక కూర్మారావు పెన్షన్ అందించారు. శనివారంమే 97%పెన్షన్లు అందించిన సచివాలయం సిబ్బందిని ఎంపిడిఓ గీతాంజలి అభినందించారు.

# రైతు శ్రేయస్సే టీడీపీ కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**

లక్కవరపుకోట, నవంబర్ 30, మేజర్‌న్యూస్

మద్దతు ధర ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేసి రైతులకు మేలు చేయడమే కూటమి పభుత్వ లక్ష్యంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు శనివారం లక్కవరపుకోట మండలం జమ్మాదేవిపేట గ్రామంలో రైతు సేవా కేంద్రం (ఆర్ ఎస్ కె ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నెలలు తరబడి డబ్బులు ఇచ్చే వారు కాదని, ఇప్పుడు చంద్రబాబు నాయుడు జనసేన బీజేపీ కూటమి ప్రబుత్వములో ధాన్యం అమ్మిన 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు రైతులు ఖాతాల్లో 500 కోట్ల డబ్బు జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని హితువు పలికారు. వాతావరణం లో వస్తున్న మార్పుల దృష్ట్యా అధికారులు త్వరగా దాన్యం కొనుగోలును పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగ కుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకునే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి, రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని అధిటకారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు,మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు,మాజీ ఎంపిటిసి కర్రీ ఈశ్వరరావు జగ్గన్నదొర మండల కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు వ్యవ సాయశాఖ ఏ డి ఏ ఎల్ విజయ ఏ ఓ స్వాతికుమారి తహసీల్దార్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పించను పంపిణీలులోఎంపీడీవో రత్నం



రామభద్రపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పింఛన్లు ఉదయం 6 గంటల నుండి పది గంటల 92 శాతం పంపిణీ చేయడం జరిగినది అని ఎంపీడీవో రత్నంతెలిపారు సాయంత్రం 97% పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు రామభద్రపురం నాయుడు వలస గ్రామాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారుఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్తు బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదం



బాడంగి, నవంబర్ 30, మేజర్‌న్యూస్

మండల బడ్జెట్ అనగా 2024- 25 సంవత్సరమునకు సవరించిన బడ్జెట్ మరియు 2025 -26 సంవత్సరమునకు అంచనా బడ్జెట్ యొక్క రాబడి మరియు ఖర్చులు వివరాలను ఎంపీపీ భోగి గౌరీ అధ్యక్షతన గౌరవ సభ్యుల మధ్య తీర్మానం కొరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ రామకృష్ణ శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు దాన్ని సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు 2024-2025 సంవత్సరానికి ప్రారంభ నిలువ 38 లక్షల 52,656 రూపాయలు అలాగే రాబడులు 81 కోట్ల 56 లక్షల 30 వేల రూపాయలు వెరసి 81 కోట్ల 94 లక్షల 82 వేల 656 రూపాయలు ఇందులో ఖర్చులు 81 కోట్ల 2 32,000 గా నిర్ణయించి అంచనిలువగా 92 లక్షల 50 వేల 656 రూపాయలు దీన్ని ప్రారంభ నిలువగా తీసుకొని 2025 -2026 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ను ఎంపీడీవో ఎస్ రామకృష్ణ సభ్యులందరికీ చదివి వినిపించి సభలో ప్రవేశ పెట్టారు దీనిలో రాబడులుగా 88 కోట్ల 1, 45,000 చూపించగా దీంట్లో ఖర్చు 87 కోట్ల 43 లక్షల 5 ఐదు వందల రూపాయలుగా అంచనా వేయబడినది ఈ బడ్జెట్ ని మండల ప్రాదేశక సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు . ప్రాదేశిక సభ్యులతో పాటు జడ్పిటిసి రామారావు వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు మండల అడ్మిన్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహనా




బాడంగి, నవంబర్ 30, మేజర్‌న్యూస్

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జాతీయ సేవా పథకం 2 మరియు పీహెచ్సీ మెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలోడిసెంబర్ 1 ఎయిడ్స్ డే సందర్భంగా శనివారం ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన మరియు చైతన్యాన్ని కలిగించే కార్యక్రమం నిర్వహించారు ఎయిడ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ టు పి ఓ డి సూర్యనారాయణ మెడికల్ సిబ్బంది భాను అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా మండల బడ్జెట్ ఆమోదం



పూసపాటిరేగ, నవంబర్ 30, మేజర్‌న్యూస్

మండల పరిషత్‌కు సంబంధించిన బడ్జెట్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.మండల పరిషత్ బడ్జెట్ సమావేశం మండల అధ్యక్షురాలు మహంతి కళ్యాణి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జరిగింది. బడ్జెట్ ప్రతులను మండల పరిషత్తు జూనియర్ సహాయకులు శేఖర్ చదివి వినిపించగా,ఏకగ్రీవంగా ఆమోదించారు 2024-25 సవరణ బడ్జెట్‌కు సంబంధించి ప్రారంభ నిల్వ గా రూ.1,52,80,926లుగా చూపించగా, రాబడులు కింద రూ.74,46,41,900 లు, మొత్తం రూ.75,99,22,926లుగా పేర్కొన్నారు. అదేవిధంగా ఖర్చుల కింద రూ.74,62,26,120 లుగా చూపించగా, అంత్య నిల్వగా రూ.1,36,96,706లుగా పేర్కొన్నారు. అదేవిధంగా 2024 - 25 కు సంబంధించి అంచనా బడ్జెట్ కింద ప్రారంభ నిల్వగా రూ. 1,36,96,706 లు గాను, రాబడుల కింద రూ.83,95,98,900 లుగా చూపించగా,మొత్తం రూ..85,32,95,606 లుగా పేర్కొన్నారు. ఖర్చులు కింద రూ.84,21,36,420 గా చూపించగా, అంత్య నిల్వ కింద రూ.1,11,59,186 లుగా పొందు పరిచారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిని రాధిక కూడా పాల్గొన్నారు.

## నేడు పద్మశాలి అన్న సమారాధన వన మహోత్సవం

పూసపాటిరేగ, నవంబర్ 30, మేజర్‌న్యూస్

జిల్లా పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన వాన మహోత్సవ కార్యక్రమం డెంకాడ మండలంలోని చింతలవలస సమీపంలో నిర్వహించనున్నట్లు పద్మశాలి సంఘం జిల్లా ప్రతినిధి ఇమంది అప్పారావు తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో వధూవరుల పరిచయ వేదిక తో పాటు చిన్నారులకు క్రీడా పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలి

**- ప్రత్యేక అధికారి మహమ్మద్ గియాజుద్దీన్**

సీతంపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్



సీతంపేట మండలానికి ప్రత్యేక అధికారి డిడి సోషల్ వెల్ఫేర్ మహమ్మద్ గియాజుద్దీన్ గారు ఈరోజు సీతంపేట సచివాలయాన్ని సందర్శించి హౌస్ హెూల్డ్ సర్వే, ఎన్పిసిఐ వేగవంతం చేయాలని ఆదేశించారు.మేము సైతం ఎనీమియా యాక్షన్ కమిటీ మరియు గ్రామస్థాయి నీరు మరియు పారిశుద్ధ్య కమిటీ యొక్క పనితీరుపై చర్చించి కొన్ని సూచనలు ఇచ్చారు. నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా ప్రతివారం చేయాలని ఆదేశించి ఉన్నారు. అంగన్వాడి సందర్శనలో పిల్లలతో మాట్లాడి,అక్కడి భోజనాన్ని రుచి చూశారు. అంగన్వాడి టీచర్ యొక్క పనితీరుని అభినందించారు. అంగన్వాడి సందర్శనలో దోనుబాయ్ పిహెచ్సి డాక్టర్ భాను ప్రతాప్ గారు కూడా పాల్గొన్నారు పిల్లల యొక్క ఆరోగ్యం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సీతంపేట పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ గారు, సీతంపేట సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్

**- మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని రక్షించాలి**

బొబ్బిలి, నవంబర్ 30, మేజర్‌న్యూస్



పట్టణంలోని శ్రీనిధి స్కూల్ లో శనివారం ఘనంగా గ్రీన్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ రౌతు వాసు దేవరావు ఆధ్వర్యంలో విద్యార్థి ని విద్యార్థులు, స్టాఫ్ పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్క్రమాన్ని నిర్వహించారు. పాఠశాల పిల్లలకు పర్యావరణం వాటిని పరిరక్షిందం గురించి తెలియ చేసారు.

## 9.412 కోట్లు ప్రజలపై విద్యుత్తు భారాన్ని తీవ్రంగా వ్యతిరేకించండి - సిపిఎం

బొబ్బిలి, నవంబర్ 30, మేజర్‌న్యూస్




గత వైసీపీ ప్రభుత్వంలో ఆదాని గ్రూపు సంస్థలు ఉత్పత్తి చేసే సౌర విద్యుత్ పంపిణీ సంస్థల నుండి కొనుగోలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకు ముడుపులు మొత్తం 2.029 కోట్లు కాగా అందులో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్ద కు 1757 కోట్లు ముట్ట చెప్పారని ప్రధాన అభియోగం అమెరికా కోర్టులో కేసు నమోదయింది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీ బ్రోకరేజం ద్వారా ఈ మహా కుంభకోణం జరిగినట్టు మీడియా ద్వారా తెలుస్తుంది. ఈ వ్యవహారం అంతా మోడీ ప్రభుత్వ కనుసన్నల్లో జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. శంకర్రావు మండల కార్యదర్శి ఎస్. గోపాల్ అన్నారు. ఈ అవినీతి అక్రమాల వలన ఆంధ్రప్రదేశ్ ప్రజలపై వేల కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు భారాలుపడుతున్నాయని అన్నారు. రూ: 1.99 పైసలుకు వచ్చే విద్యుత్తును రూ 2.49 పైసలకు గత ప్రభుత్వం ఎందుకు కొన్నదో బయటపెట్టాలని ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విద్యుత్తు కొనుగోలులో జరిగిన అవకతవకలుపై వెంటనే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పుడు ఒప్పందాలను బయట పెట్టకుండా కూటమి ప్రభుత్వం ప్రజల పైన వేల కోట్ల రూపాయలు భారాలు మోపుతున్నారని దీన్ని ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. డిసెంబర్ నెల నుండి ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం మరో 9.412 కోట్లు భారం వేయడానికి సిద్ధమవుతుందని తెలియజేశారు. ప్రతి నెల విద్యుత్ ఛార్జీలు పెంచుకుంటూ పోతున్నారని వాటిని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు సంఘాలు స్వచ్ఛంద సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశాలు జరిపి ఆందోళనలు, ధర్నా లాంటి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. కార్యక్రమంలో గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు ఫించన్లు అందజేసిన కూటమి నాయకులు



బొబ్బిలిరూరల్, నవంబర్ 30, మేజర్‌న్యూస్

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ లో భాగంగా శనివారం దిబ్బగుడ్డివలస గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపిడిఓ పి. రవికుమార్ ఫించన్లు అందజేసారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపిటిసి వెన్నెల నాగరాజు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొంటున్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



రామభద్రపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

మండల పరిధిలో కొండపాలవలస గ్రామంలో సమీపంలో పొలంలో శనివారం మధ్యాహ్నం విద్యుత్ షాక్ తో ఒక రైతు మృతి చెందినట్లు ఎస్సై వెలమల ప్రసాదరావు తెలిపారు బాడింగు మండలం గజరాయినివలస గ్రామానికి చెందిన సంవత్సరాలు పొలం లో యూరియా వేస్తూ చేతులుకడుకుని పక్కనే ఉన్న షెడ్డులో మోటర్ వేస్తుండగా విద్యుత్తు షాక్ తగిలింది ఆయన అక్కడికక్కడే మృతి చెందారు మృతదేహాన్ని బాడింగి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి భార్య సరోజిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మహా కవి గురజాడ వర్ధంతి వేడుకలు ఘనం



తెర్లాం, నవంబరు 30, మేజర్‌న్యూస్

మహ కవి గురజాడ జయంతి అప్పారావు 109 వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంధాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి అధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముందుగా గురజాడ అప్పారావు చిత్ర పటాన్ని కి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గురజాడ అప్పారావు రచనలు సమాజానికి మార్గదర్శికంగా నిలిచాయానిని అందులో ఆయన రచించిన కన్యా శూ ల్కం నాటకం బాల్య వివాహేల నిరోధానికి రచించిన ఆ నాటకం ప్రపంచం లో అతి ముఖ్యమైన అంశం గానే పరిగణించక తప్పదన్నారు. అలాగే దేశభక్తి గేయాలు ఎంత ప్రాచుర్యం పొందాయి అని అన్నారు. అలాగే పుత్తడి బొమ్మ పూర్ణమ్మ అను నాటకం కూడా చాలా మంది హృదయ లలో హత్తుకుందనీ అది అందరికీ తెలిసిన విషయం తెలిసిందే అని అన్నారు. కార్య క్రమంలో ఆయనతో పాటు ఉపాధ్యాయులు కె. విస్సూ పాఠకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమర జీవి కామేశ్వరరావు వర్ధంతి

**- విద్యుత్ ఉద్యోగుల కోసం ఆత్మబలిదానం తీసుకున్న మహెూన్నత వ్యక్తి**

బొబ్బిలి, నవంబర్ 30, మేజర్‌న్యూస్



విద్యుత్ ఉద్యోగుల కోసం ఆత్మబలిదానం గావించిన అమరజీవి స్వర్గీయ ఎస్ ఏ ఎస్ కామేశ్వరరావు అని ఉద్యోగులు కొనియాడారు.ఈ మేరకు శనివారం వర్ధంతి బొబ్బిలి డివిజన్ ఆఫీస్ ముందు సభ ఏర్పాటు చేయడమైనది. మన గౌరవ విద్యుత్ ఇఇ గారు ఈ సభ కి విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అన్నదానం, మరియు పేదలకు వస్త్ర దానం కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున విద్యుత్ అధికారులు, ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది.

## బొబ్బిలి నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- జిల్లా ఇంచార్జ్ మంత్రి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన**

బొబ్బిలి, నవంబర్ 30, మేజర్‌న్యూస్



విజయనగరం జిల్లా ఇంచార్జ్ గౌరవ మంత్రి శ్రీ వంగలపూడి అనిత గారు అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన) ఈ సమావేశంలో పాల్గొని బొబ్బిలి నియోజకవర్గ సమస్యలను గురించి గౌరవ మంత్రి అనిత దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉన్న రహదారుల దుస్థితిని గురించి ప్రస్తావించి, అందుకు కారణాలను వివరించారు.అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న పారాది వంతెన కుంగిన కారణంగా భారీ వాహనాల రాకపోకలను బొబ్బిలి పట్టణం ద్వారా తెర్లాం, బాడంగి మీదుగా మళ్లించవలసి వచ్చిందని, అందువలన నియోజకవర్గంలో రోడ్లన్నీ పాడయ్యాయని తెలిపారు. పారాది వంతెన నిర్మాణం వచ్చే సంవత్సరం వర్షాకాలంలోగా పూర్తిచేసేలా సహకరించాలని, లేనియెడల దారి మళ్లించిన భారీవాహనాలు కారణంగా బొబ్బిలి పట్టణం, తెర్లాం, బాడంగి, బొబ్బిలి మండలాల రోడ్లు పూర్తిగా దెబ్బతిని వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. అలాగే బొబ్బిలి ఏపిఐఐసి లో ఉన్న గ్రోత్ సెంటర్లో పరిశ్రమలకు గల అవకాశాలను గురించి ఎమ్మెల్యే బేబినాయన తెలుపగా, దానిపై సమీక్ష నిర్వహించి మరిన్ని పరిశ్రమలు వచ్చేలా చూసి, యువతకు ఉపాధి కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు.అలాగే, విద్యుత్ శాఖలో సిబ్బంది కొరతను గురించి గౌరవ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి, వీలైనంత త్వరగా సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గౌరవ మంత్రి అనిత గారు సానుకూలంగా స్పందించి, బొబ్బిలి నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

# పి.ఆమిటిలో పెన్షన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదీశ్వరి



గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

గుమ్మలక్ష్మీపురం మండలం, పి.ఆమిటి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శనివారం ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల ఒకటవ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని, రేపు సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులు అందరికీ పెన్షన్లను ఇస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, ఎంపీడీవో సాల్మన్ రాజ్, ట్రైకార్ బోర్డ్ స్టేట్ డైరెక్టర్ పువ్వల లావణ్య, నాయకులు తాడంగి కేశవరావు, రామారావు, కిల్లక శాంత కుమార్, సర్పంచ్ తాడంగి దమయంతి, పాలక భాస్కరరావు, నిమ్మక జనార్ధన్, ఆరిక మంగులు సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే కార్యక్రమం నిర్వహణ

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీవరం మాట్లాడుతూ, ప్రస్తుతం ఎయిడ్స్ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినప్పటికీ ప్రజలు యువత తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎయిడ్స్ లేని సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని అన్నారు. అనంతరం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ మరియు ఎన్ఎస్ఎస్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ మేరకు ఎల్విన్ పేట జంక్షన్ లో విద్యార్థులతో మానవహారాన్ని నిర్వహించారు. అలాగే కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో నిర్వహించారు. డిబేట్, పోస్టర్ ప్రజెంటేషన్, రంగోలి, రీల్ మేకింగ్ యాక్టివిటీస్ లను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ ఏ.శ్రీవాణి ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తగు నివారణ చర్యలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, మెంబర్ శాంత, అధ్యాపకులు కల్పన, స్వరూప, తులసి, అశోక్ కుమార్, హరి, సత్యారావు, శ్రీకాంత్ మరియు సింహాచలం పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## – మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్



ఏజెన్సీలో ఉన్న గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయ పంటలకు ప్రాధాన్యతనివ్వాలని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ప్రసాద్ రావు కోరారు. గుమ్మలక్ష్మీపురం మండల కేంద్ర పరిధిలోగల ఎల్విన్ పేట పంచాయతీ పరిధిలోగల దోకులగూడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పంటలను శనివారం ఆయన పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట పంచాయతీ పరిధిలోని దోకులగూడ గ్రామంలో బిడ్డిక సురేష్ అనే రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా పండించే పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన పంటలనుండి మంచి పోషకాలతో ఉన్న ఆహారం తీసుకోవడం వలన ప్రజలకు ఎటువంటి వ్యాధులు,ఎటువంటి జబ్బులు రాకుండా ఉంటాయని అన్నారు. ఇదే పద్ధతిలో ప్రతి గ్రామంలో ప్రతి రైతు ఇంట్లో ఏటీఎం ఏ గ్రేడ్ మిద్దె తోటలు మోడల్ వలన సంవత్సరానికి కుటుంబానికి సరిపడే కూరగాయలు, ఆకుకూరలు, దుంప కూరలు, తీగజాతులు పప్పుచారు పండ్లు పండించుకోవచ్చు అన్నారు. భూమిని ఎక్కువ పంటలతో 365 రోజులు పంటలతో కప్పి ఉంచాలన్నారు. ఇప్పుడు రబి సీజన్ లో ఎక్కువ శాతం అపరాలు వేసుకొని వేసుకోవాలన్నారు. రైతులు ఎప్పుడు కూడా ఏకపంటగాను వేయకూడదని, ఎక్కువ రకాలు పంటలువేసుకోవడం వలన ఆదాయము మంచి దిగుబడి రావడానికి అవకాశం ఉందన్నారు. అలాగే జీడి మామిడి తోటలో ఎక్కువగా దిగుబడి సాధించాలంటే ఇప్పటినుండే జీడి తోటలను పై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ రైతు పండించే 13 రకాలు కూరగాయలు ఆకుకూరలు తీగ జాతులు పప్పు జాతులు దుంపలు పంటలను పరిశీలిస్తూ తన తయారు చేసిన ద్రవ జీవామృతం, నీమాస్త్రం కషాయం పరిశీలిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈయన వెంట గుమ్మలక్ష్మీపురం యూనిటీ ఇన్చార్జి కమిడి భూషణ్, ఐసిఆర్పి చామంతి, దీప, పద్మ, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన డీఈవో ఎన్.టి.నాయుడు





గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని వారి క్యాంప్ కార్యాలయంలో శనివారం పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్.తిరుపతి నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మన్యంలో విద్య అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఉపాధ్యాయులకు తగు తర్ఫీదును ఇచ్చి రాష్ట్రంలోనే జిల్లాలో మొదటి స్థానం సాధించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం డిఈఓ ను సాలువతో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 బి.చంద్రశేఖర్, ఎంఈఓ 2 భాస్కరరావు, సాలూరు, గరుగుబిల్లి విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుకు చర్యలు చేపడుతున్నాం

## - స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలకు కోటి 60 లక్షలు నిధులు విడుదల

## - జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్.టి.నాయుడు



గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్ టి నాయుడు అన్నారు. శనివారం ఆయన గుమ్మలక్ష్మీ పురంలో పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పార్వతపురం మన్యం జిల్లా ఇప్పటికే 10వ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానం చేసుకున్నప్పటికీ ఈ ఏడాది కూడా మొదటి స్థానానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. ఈ మేరకు పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలకు ప్రత్యేక ప్రణాళికలు చేశామని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలలో ఉదయం ప్రత్యేక కోచింగ్ ఇస్తూ సాయంత్రం ప్రత్యేక గ్రాండ్ టెస్టను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మేరకు విద్యార్థుల సామర్థ్యాలలో పసిగట్టవచ్చని అన్నారు. అలాగే రాష్ట్రంలో పాఠశాలలకు నిర్దేశించిన అపార్ లో విశాఖ జోన్ లో 80.25% ఉన్నామని, రాష్ట్రంలో నాలుగవ స్థానములో ఉన్నామని అన్నారు. అపార్ పూర్తిగా తన పూర్తయ్యేందుకు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కూడా ప్రత్యేక శ్రద్ధ చూపారని అన్నారు. అలాగే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలకు కోటి ఆరు లక్షల నిధులు విడుదల అయ్యాయని ఆయా పాఠశాలలకు వారి ఎకౌంట్లకు వేసామని అన్నారు. అలాగే మండల రిసోర్స్ కేంద్రాలకు కూడా లక్ష 30 విలు చెప్పున్న ప్రత్యేక నిధులు వేసామని అన్నారు. అలాగే పార్థపురం మన్యం జిల్లాలో 14 కేజీబీవీ లకు 97 లక్షల చొప్పున నిధులు ల్యాబ్స్ మెయింటినెన్స్ కోసం వేసామని అన్నారు. అలాగే కేజీబీవీ మరమ్మతులకు మరో 19.55 లక్షల నిధులు పంపించామని అన్నారు. రాష్ట్రంలో కేజీబీవీ లకు పంచతంత్ర అనే ప్రణాళికను రూపొందించారని, ఈ మేరకు వారు దానిని క్రమానుసారంగా పాటించాలని అన్నారు. అలాగే డిసెంబర్ 7వ తేదీన నిర్వహించనున్న మెగా పేరెంటు టీచర్ సమావేశాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆయన స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను, కేజీబీవీ పాఠశాలను, ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాల (పి టి జి), టిక్క బాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి, విద్యార్థులతో ప్రశ్నలను రాబట్టారు. అలాగే కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈయన వెంట గరుగుబిల్లి, సాలూరు ఎంఈఓ డి.అప్పలనాయుడు, గుమ్మలక్ష్మీపురం ఎంఈఓ లు బి.చంద్రశేఖర్,వి. భాస్కర్ రావు, పి టి జి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాదిలాపు జన్మదిన వేడుకలు



వీరఘట్టం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

అరకు పార్లమెంట్ తూర్పుకాపు కన్వినర్ సీనియర్ నాయకులు పొదిలపు కృష్ణమూర్తి నాయుడు పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా వీరఘట్టం పట్టణ నాయకులు, కార్యకర్తలు వెళ్లి హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో వీరఘట్టం పట్టణ సెల్బి రాయిపల్లి రత్నాకర్‌లి , ఉదా రామకృష్ణ,రౌతు రామకృష్ణ,కంటూ రామారావు,కడగల దుర్గారావు, రవణ,దుసి రాజు , పైడి రాజు, జలుమూరు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎస్.సి. వీధిలో మానవ హక్కుల పరి రక్షణ కమిటీ పర్యటన



తెర్లాం, నవంబరు 30, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని నందిగాం గ్రామ ఎస్.సి.వీధుల్లో మండల మానవ హక్కుల పరి రక్షణ కమిటీ సభ్యులు శనివారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.సి. కులాల వారికి ఎస్టీ కులాల వారి హక్కులు సాధనకు ఎంచేయాలన్న విషయాలను అవగాహన కల్పించారు. అలాగే వారి అభివృద్ధి పనులుకు కావలసిన ప్రణాళికల తయారు చేయడం వంటి ప్రక్రియలను తహశీల్దారు హేమంత్ కుమార్ నిర్వహించారు. వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పన పైన వారికి తెలియ జేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మండల స్థాయి అధికారులు అన దికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఈ ఓగా ఉద్యోగులతి పొందిన భార్గవ్

## – అభినందనలు తెలిపిన జిల్లా వ్యవసాయ అధికారి, సిబ్బంది



గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

అగ్రికల్చర్ ఎక్స్టెంషన్ ఆఫీసర్ (ఏ ఈ ఓ) గా ఉద్యోగుల పొందిన గుమ్మలక్ష్మీపురం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్ తోయక భార్గవ్ కుమార్ ను జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ తో పాటు, పలు గ్రామా సచివాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. భార్గవ్ కుమార్ సచివాలయ పరిధిలో తన ఉద్యోగ బాధ్యతలను బాధ్యతగా నిర్వర్తించే మననాలలో పొందారు. ఈ మేరకు సచివాలయంలో విలేజ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు గుర్తించి ఏఈఓ గా ఉద్యోగులతిని కల్పించారు. ఈ మేరకు గుమ్మలక్ష్మీపురం గ్రామ ప్రజలు, సర్పంచ్ గౌరీ శంకర్రావు వార్డ్ మెంబర్లు, సచివాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# గిరిజనుల వద్దకే కరక్కాయల కొనుగోలు కేంద్రాలు

## – జిసిఎంఎస్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ రావు



గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

ఈ సీజన్లో గిరిజన ప్రాంతాలలో విరివిగా లభ్యమౌవుతున్న కరక్కాయలను కొనుగోలు చేసేందుకు గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సిబ్బంది వారి వద్దకే వెళ్లి కొనుగోలను ప్రారంభించారు. ఈ మేరకు శనివారం గిరిజన కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ గుమ్మలక్ష్మీపురం బ్రాంచ్ పరిధిలోగల కుంతెసు గ్రామంలో 2024- 2025 సీజన్ కు గాను కుంతేసు గ్రామమం లొనే గిరిజన రైతుల ఇంటి వద్దనే కరక్కాయలను చేసామని బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ రావు తెలిపారు. గిరిజనుల వద్ద నుండి ఒక్కరోజే సుమారు 950 కేజీలను కొనుగోలు చేసామని అన్నారు. ఈ మేరకు గిరిజనులు తమ వద్ద ఉన్న అటవీ ఫల సయాలను ఉత్పత్తులను తమ సంస్థకు మాత్రమే అమ్మలని కోరారు. ఈయన వెంట గోదాం ఇన్చార్జి ఎం.సాంబశివరావు, సేల్స్ మేన్ లు ఉన్నారు. జీసీసీ సిబ్బంది తమ గ్రామమునుకు వచ్చి కరక్కాయలను కొనాగోళ్లు చేసినందుకు గ్రామస్తులు అందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

వీరఘట్టం, నవంబర్ 30, మేజర్‌న్యూస్



వసతి గృహాలలో పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ విజయ రాజ్ కుమార్ అన్నారు. మండలం లో గంగంపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల,బిసి సంక్షేమ వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తో ముచ్చటించారు. అలాగే విద్యార్దులకు అందుతున్న మెనూ పై అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలో దోమలు ఎక్కువగా వున్నాయని,స్నానపు గదులు లేవని విద్యార్దులు ఆయన కు పిర్యాదు చేశారు. వెంటనే ఆయన స్పందిస్తూ వసతి గృహ అధికారులు తో మాట్లాడి సమస్యలు పరిష్కారించాలని ఆదేశించారు. ఈయనతో పాటు లీగల్ అడ్వైజర్ ఎం వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయిని జిల్లాలో పూర్తి స్థాయిలో అరికట్టాలి

## – మహిళ,చిన్నారులు పై జరిగే వేదింపులు కేసులు దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేయాలి- జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి- నేర సమీక్ష సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశాలు చేసిన జిల్లా ఎస్పీ

శ్రీకాకుళం, నవంబర్ 30, మేజర్‌న్యూస్



అపరిష్కృతంగా ఉన్న మహిళ,చిన్నారుల వేధింపులు సంబంధించిన కేసులపై దృష్టి కేంద్రీకరించి వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయాలని, జిల్లాలో గంజాయిని పూర్తి స్థాయిలో అరికట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో డిఎస్పీలు, సీఐలు,ఎస్ఐలతో పెండింగ్ ప్రజా పిర్యాదులు,ఎన్డిపిఎస్, మిస్సింగ్, ప్రాపర్టీ,గ్రేవ్,సైబర్, రోడ్డు ప్రమాదాలు నివారణ, తదితర ముఖ్యమైన నేరాలకు సంబంధించి కేసులపై జిల్లా ఎస్పీ నెల వారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న తీవ్రమైన కేసులలో నిశితమైన సాక్ష్యాధారాలతో సమగ్రమైన దర్యాప్తుతో పురోగతి సాదించాలని, పెండింగ్ గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం చేసి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేయాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది తప్పనిసరిగా గ్రామ సందర్శనలు చేయాలని, ప్రజలతో మమేకమై గ్రామంలో సమస్యలను గుర్తించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులు ను గుర్తించి, ప్రాథమిక స్థాయిలోనే ఆయా వ్యక్తులను ముందస్తుగా బైండ్ ఓవర్ చేయలన్నారు. గంజాయి నియంత్రణకు అత్యధిక ప్రాధాన్యతని ఇవ్వాలన్నారు. గంజాయి కేసుల్లో అరెస్టు కాబడిన నిందితుల నుండి వారికి అమ్మిన, సరఫరా చేసిన వ్యక్తుల సమాచారాన్ని సేకరించి, ఆయా కేసుల్లో వారిని నిందితులుగా చేర్చాలన్నారు.గంజాయి కేసుల్లో అరెస్టు కాబడిన నిందితులపై నిరంతర నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో పూర్తి స్థాయిలో అక్రమ రవాణాను అరికట్టాలని పేర్కొన్నారు. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. సంకల్పం పేరిట ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యాలు వలన కలిగే అనర్థాలు పై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.పాత ముద్దాయిలపై ప్రత్యేకంగా నిఘా ఉంచి వారి కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దర్యాప్తులో ఉన్న హత్యాయత్నం, మిస్సింగ్, అనుమానస్పద మరణాలు, ఆత్మహత్య కేసులును సమీక్షించి, ఆయా కేసుల్లో ఇంతవరకు సంబంధిత అధికారులు చేపట్టిన దర్యాప్తును పరిశీలించి, దర్యాప్తు పూర్తి చేసేందుకు అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్ధేశం చేసారు. సైబర్ నేరాలపై ఫిర్యాదు అందిన వెంటనే తక్షణమే చట్ట ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిర్యాదు దారుడు ఇచ్చిన వివరాలు మేరకు దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో అప్రమత్తంగా తిరుగుతూ పాత నేరస్థులను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. హిస్టరీ షీట్స్ ఉన్న వ్యక్తులు పై నిఘా ఉంచి వారి ప్రవర్తన గమనించాలన్నారు.ప్రతి రోజు ఉదయం,సాయంత్రం రద్దీ ప్రదేశాలు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకులు, కళాశాలల వద్ద విజిబుల్ పోలీసింగు నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిలను కట్టడి చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ కెవి రమణ, డీఎస్పీలు వివేకా ఆనంద్, అప్పారావు, రాజశేఖర్, ప్రసాద్ రావు, ఏఓ గోపీ నాథ్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు,ఎస్ఐ పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ కృష్ణ చైతన్య





పోలాకి, నవంబర్ 30, మేజర్‌న్యూస్

పోలాకి మండలం సుసరంలో సర్పంచ్ దుంపల ఆనందరావు మాస్టర్ మరియు ఇటీవల స్వర్గస్తులైన మాజీ డీలర్ సింగుపురపు లక్ష్మనరావు కుటుంబ సభ్యులను అలాగే పోలాకి మండలం కోరాడ లచ్చయ్య పేట లో ఈ రోజు స్వర్గస్తులైన కింజరాపు కృష్ణారావు కుటుంబ సభ్యులను మరియు పోలాకి మండలం ఎదుల్లవలస లో రోడ్డు ప్రమాదంలో తలకి తీవ్ర గాయాలు కావడంతో శుక్రవారం స్వర్గస్తులైన మాజీ మండల విద్యాధికారి యారాబాటి వాసు మాస్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య అలాగే మాజీ డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వం రావు, ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు, మాజీ చైర్మన్ దుంపల భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు కనితి కృష్ణారావు, మండల యువజన అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, మండల నాయకులు చింతు రామకృష్ణ, గురువిల్లి విద్యాధర్ రావు, బారాటం కృష్ణారావు,కింజరాపు మల్లేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ పనితీరుపై ధ్వజ మెత్తిన ఎం.పి.పి ఉమాలక్ష్మీ

తెర్లాం, నవంబరు 30, మేజర్‌న్యూస్



మండల సర్వ సభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు నిరసనల సెగ- ఎన్నిసార్లు మండల సర్వ సభ్య సమావేశంలో విద్యుత్ సమస్యలపైన ప్రజా ప్రతినిధులు ఘోసిస్తే చీమ కుట్టినట్టుగా నైన లేదా..? అంటూ ఎం.పి.పి ఎన్.ఉ మాలక్ష్మి తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎం.పి.పి ఉమాలక్ష్మి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సమీక్ష నిర్వహిస్తున్న ప్పుడు సబంధిత విద్యుత్ శాఖ అధికారి నివేదిస్తుండగ కూనాయ వలస బూరిపేట పెరుమాలి పలు గ్రామాల సర్పంచులు విద్యుత్ శాఖ పనితీరుపై ధ్వజ మెత్తిన సమయంలో ఎం.పి.పి. ఉమాలక్ష్మి మైకు అందుకొని ఎన్ని సమావేశాల్లో మీ పనితీరుపై ప్రజా ప్రతినిధులు నెత్తి నోరు కొట్టుకొని మీ దృష్టికి తీసుకు వస్తె మీరు స్ప దించరా..? ఇలా విద్యుత్ శాఖ అధికారి నీ నిలదీసి.. గుచ్చి గుచ్చి ప్రశ్నసితే ..అందుకు సమాధానంగా ఆ శాఖ అధికారి.మాట్లాడుతూ .మాకు సిబ్బంది కొరత తోపాటు సమస్యలు పరిష్కరించాలని చూస్తున్న మాపై మీరు అలా తీవ్ర స్థాయిలో ధ్వజమెతతే .ఏమిచేయలగలమని సమాధానం ఇచ్చారు. ఉన్న మేరకు ఉన్న కొద్ది సిబ్బందితో సమస్య లు తీర్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు. ఇకపై వచ్చే సమావేశంలో విద్యుత్ పై పిర్యాదులు వస్తె ..చర్యలు తీసుకోక తప్పదు అని ఆమె హెచ్చరించారు. అనంతరం ఉపాధి వెలుగు విద్యా వైద్య స్త్రీ శిశు సంక్షేమం రెవెన్యూ పలు శాఖలకు చెందిన అధికార అన దికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. సమావేశం తొలుత 2024-25 సవరణ 2025-2026 అంచనా బడ్జెట్ ను ఎంపీడీవో చదివి వినిపించగా ఎం.పి.పి. తో పాటు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైస్ ఎం.పి.పి లు సి హెచ్ సత్య నారాయణ పి.రమాదేవి మండల స్థాయి అధికారులు ఎంపీడీవో రేగి రాంబాబు సిఎస్.డి.టి. స్వర్ణ లత విద్యా శాఖాధికారి జె. త్రినాథ రావు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని జి. రాజ్య లక్ష్మి వ్యవసాయ అధికారి కే సునీల్ కుమార్ పశు వైద్య అధికారి జే. నరేంద్ర కుమార్ వైద్య అధికారిణి లు డాక్టర్ మనోజ్ఞ రమణి దివ్య భారతి తదితర అధికారులు అన దికారులు ఎం.పి.టి.సి. లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ





ఆమదాలవలస, నవంబర్ 30, మేజర్‌న్యూస్

స్త్రీ పురుషులు అవగాహన కలిగి ఉండటం ద్వారా ఎయిడ్స్ వ్యాధిని కొంతవరకు నివారించవచ్చునని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్యాంసుందర్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం ప్రాజెక్టు అధికారి జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్యామసుందర్ మాట్లాడుతూ క్షణికావేశంలో సురక్షితం కానీ లైంగిక సంపర్కం వల్ల కొంతవరకు ఎయిడ్స్ వ్యాధి సోకెందుకు అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధిపట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వారిని స్మరించుకోవడం ద్వారా ప్రజలను చైతన్యం తీసుకురావచ్చు అని చెప్పారు. సురక్షితం కానీ లైంగిక కలయిక, కలుషిత సూదులు హెచ్ఐవి వైరస్ ఉన్న రక్తం కలియుటం ద్వారా హెచ్ఐవి ఒకరి నుండి ఇంకొకరు సోకే అవకాశం ఉందని చెప్పారు. ఎయిడ్స్ వ్యాధిని సమాజంలో తరిమికొట్టేందుకు జరుగుతున్న పోరాటంలో భాగమే ప్రపంచమంతటా ఈరోజు జరుపుకుంటున్న ఎయిడ్స్ దినోత్సవం అన్నారు. వ్యాధి పట్ల యువత అవగాహన కలిగి ఉన్నట్లయితే ప్రపంచ చిత్రపటంలో ఎయిడ్స్ రహిత భారత్ ఆవిష్కరించ బడుతుందని అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఎయిడ్స్ నివారణ-తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్ పంపిణీలో రాష్ట్రం ముందంజ

తెర్లాం, నవంబరు 30, మేజర్‌న్యూస్



వృద్ధులకు వికలాంగులకు అందించే పింఛన్ పంపిణీ అన్ని రాష్ట్రాల కన్నా మన రాష్ట్రమే ముందంజలో ఉందని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ కె కె రంగారావు( బేబీ నాయన) అన్నారు శనివారం నందబలగా గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వృద్ధులకు వికలాంగులకు అందించే పింఛను కొన్ని సందర్భాల్లో నెలకు ముందుగానే పింఛని పంపిణీ చేయడం ఇది మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు.. గతి ప్రభుత్వం కి ఈ ప్రభుత్వానికి వ్యత్యాసం మీరే గ్రహించాలన్నారు .ఇప్పటికే కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోతుందని ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వం అన్ని విధాల అండదండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రేగి రాంబాబు తాసిల్దార్ జి హేమంత్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు నర్సుపల్లి వెంకట నాయుడు వెంకటేశ్వరరావు, నందబలగ మాజీ సర్పంచ్ ఆనంద్ ఎంపీటీసీ నూకం నాయుడు పలు గ్రామాల పార్టీ నాయకులు మరాపు యుగంధర్ మర్రపుశంకర్రావు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

## -అర్హు లందరికీ పింఛన్లు అందిస్తాం : ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి



నరసన్నపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పోలాకి మండలం గుజపతినగరం గ్రామంలో పెన్షన్లు ఇంటింటికి వెళ్లి స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ కట్టుబడి ఇంటి వద్దనే సామాజిక భద్రత పింఛన్లు చేస్తున్నామని, సమర్థవంతమైన పరిపాలన నాయకుడు ఉంటే సంక్షేమ పథకాలు అమలు తీరుకు పింఛన్ల పంపిణీ ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. ఒకటవ తేదీ అందజేయవలసిన పెన్షన్లు ఒక్కరోజు ముందుగానే లబ్దిదారులకు అందించడం జరిగిందని ఉదయం ఏడు గంటలకే 80 శాతం పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది సహకారంతో పూర్తి చేశామని, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలులో భాగంగానే పెంచిన పెన్షన్ అందజేయడం, మూడు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా ఒకేసారి అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని, అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన పెన్షన్ నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 4000 రూపాయలు అందించడం కూటమి ప్రభుత్వంలో సాధ్యపడిందని అందరి సంక్షేమానికికూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం సచివాలయం సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ , మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు ,కాయ రవి , ధర్మాన అమ్మన్నాయుడు ,మెండ రాము,కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇంట పింఛన్ల పండుగ

## – తోటాడ గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస రూరల్, నవంబర్ 30, మేజర్‌న్యూస్



కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి నెల ఉదయాన్నే ప్రతీ ఇంట పింఛన్ల పండగ నెలకొంటోందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం తోటాడ గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొని లబ్ధిదారుల ఇంటింటికి పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 1 ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేయడం జరుగుతోందని చెప్పారు. గత ప్రభుత్వ పాలనలో పింఛన్ ఎప్పుడూ వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏప్రిల్ నెల నుంచి పెంచిన పింఛన్లు అందజేసి అవ్వతాతల ముఖాల్లో ఆనందం నింపిందన్నారు. ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతోందన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జనరంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు పట్టం ఆదరిస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల ప్రజలకు సంక్షేమంతో పాటు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రతి నెల అందించే పింఛన్ అనివార్య కారణాల వలన లబ్దిదారులు తీసుకోకుంటే మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. దీని గురించి సచివాలయ సిబ్బంది గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అర్హత గల పెంచందారులకు త్వరలోనే కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రోణంకి వెంకటరావు, ఈ ఓ పి ఆర్ డి గోపాలరావు, పంచాయితీ కార్యదర్శి సీపాన హరీష్, టిడిపి నాయకులు హనుమంతు బాలకృష్ణ, కూన అమ్మాజీ, తాండ్ర హరి, బెండి రాము, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 2 న విశాఖ డైరీ ముట్టడి పాడి రైతుల సంగం జిల్లా కార్యదర్శి

లక్కవరపుకోట, నవంబర్ 30, మేజర్‌న్యూస్



ఉత్తరాంధ్రలో విశాఖ కేంద్రంగా పని చేస్తున్న విశాఖ డైరీ యాజమాన్యం ఆవు పాల ధరను 3 నుంచి 4 రూపాయలు తగ్గించడం వలన పాడి రైతులు రోజుకు 20 లక్షల వరకు నష్టపోతున్నారని దీనిపై అక్టోబర్ 29 న డైరీ ముందు ధర్నా చేస్తే బోర్డ్ మీటింగ్ లో మాట్లాడి నిర్ణయము తీసుకుంటామని జి ఎం చెప్పారని అయినా ఎటువంటి చర్యలు ఇప్పటి వరకు తీసుకోక పోవడముతో డిసెంబర్ 2 న డైరీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నాము అని పాల రైతు సంగం జిల్లా కార్యదర్శి గొంప కృష్ణ మూర్తి తెలిపారు ఎల్ కోట మండలము లో పర్యటించి రైతులకు కారపత్రాలను పంచి డైరీ ముట్టడి విజయవంతం చేయాలన్నారు పాడి రైతుల కష్టం తో లాభాల బాట లో నడుస్తున్న రైతులకు మేలు జరిగేలా చూడకుండా ఇలా రైతులకు నష్టం చేసే నిర్ణయాలు తీసుకోవడం దారుణానమని డైరీ లాభాల్లో రైతులకు వాటా ఇవ్వాలని తగ్గించిన ధరలు పెంచాలని రైతుల్ని మోసం చేస్తున్న డైరీ ని ప్రభుత్వామే నిర్వహించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో గాడి అప్పారావు తదితర్లు పాల్గొన్నారు.

# నివాస గృహస్తుల అభిప్రాయం మేరకే రోడ్డు పనులు చేపట్టాలి

## – మక్కువ తహశీల్దార్‌కి ఆదేశించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి– బైట వ్యక్తుల ప్రవేశించకుండా పోలీస్ చర్య– తాహాశీల్దార్ షేక్ ఇబ్రహీం

మక్కువ, నవంబర్ 30, మేజర్‌న్యూస్



నివాస గృహస్థుల అభిప్రాయం మేరకు మాత్రమే రోడ్డు పనులు చేపట్టాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి , మక్కువ తహశీల్దార్ షేక్ ఇబ్రహీం కు ఆదేశించారు. శనివారం నాడు ప్రధాన నడివీధిలో బయట వ్యక్తులు ప్రమేయంతో జరిగిన హల్చల్ పై మంత్రి గుమ్మడి సంధ్యారాణి తాహాశీల్దార్ తో చర్చించారు. ఈ మేరకు బయట వ్యక్తులు ప్రమేయం లేకుండా అక్కడ నివాస ప్రజలు అభిప్రాయం మేరకే పనులు చేపట్టాలని తాహాశీల్దార్ కు సూచించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంజూరు చేసిన నిధులతో ప్రధాన రహదారి పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఒక టిడిపి నాయకుడు వైసీపీ నాయకులతో చేతులు కలిపి నివాస ప్రజల ఇళ్లను , నిర్మాణాలను, తాగునీటి బోర్లను ధ్వంసం చేసేందుకు చర్యలు చేపట్టినట్టు ఇప్పటికే మంత్రివర్యులు దృష్టికి వెళ్లినట్టు తాహసిల్దార్ తో ఆమె చర్చించారు. ఈ నేపథ్యంలో ఆమె స్పందించి బయటి వ్యక్తులు జోక్యం లేకుండా అక్కడ నివాస ప్రజల ఆమోదం మీదకే పనులు జరిపించాలని ఆయన సూచించారు. ఈ మేరకు పోలీస్ చర్యలు చేపట్టి నివాస ప్రజల అభిప్రాయాలను సేకరిస్తామని తహశీల్దార్ షేక్ హిబ్రం తెలిపారు.

# గురజాడ అభ్యుదయ దార్శనికుడు

## - జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం, నవంబర్ 30, మేజర్‌న్యూస్

మహాకవి గురజాడ అప్పారావు గొప్ప సంఘ సంస్కర్త, ఆధునిక అభ్యుదయ వాది అని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. గురజాడ అప్పారావు వర్ధంతిని పురస్కరించుకొని గురాన అయ్యలు కార్యాలయంలో గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ సమాజానికి గురజాడ చేసిన సేవలను కొనియాడారు. తన రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చారని, ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.తోటి వారికి సహాయాన్ని అందించాలని గురజాడ చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఆయన ఆశయాలను భావి తరాలకు అందించడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. పార్వతీపురం నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఆదాడ మోహన్ రావు మాట్లాడుతూ మహాకవి గురజాడ అప్పారావు రచనలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన బాటలో నడవాలని, ఆయన భావాలు, అందించిన రచనలు ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు డోలా రాజేంద్ర ప్రసాద్ , ఎంటి రాజేష్. మేడపిల్లి పవన్ కుమార్, పృథ్వీ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించాలి



బాడంగి, నవంబర్ 30, మేజర్‌న్యూస్

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొనిమహాత్మా గాంధీ జాతీయఉపాధి హామీ పథకంలో భాగంగా పంచాయతీల్లోనిర్వహిస్తున్న పల్లె పండగ పనులు లో భాగంగా అభివృద్ధి పనులన్నీ నిర్దేశిత కాలంలో పూర్తి నాణ్యతా ప్రమాణా లతో జరగాలంటే ప్రజా ప్రతినిధులుతో సమన్వయము మనలో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఏపీవో విజయలక్ష్మి అన్నారు ఈ సి, మరియు సాంకేతిక సహాయకులు క్షేత్రస్థాయి సహాయ కులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే పూర్తి అయిన పనులు చేపట్టబోయే పనులు ప్రగతి గురించి చర్చించారు సమావేశంలో 100%అభివృద్ధి పనులు నాణ్యతా సకాలంలో పూర్తి చేయాలని ఎప్పటి రికార్డులు అప్పుడు పూర్తి చేయాలని ఆమె పలు సూచనలు సలహాలు ఇచ్చారు

# చీరకు నిప్పు అంటుకుని వృద్ధురాలు మృతి

నరసన్నపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్

నరసన్నపేట మండలం చెన్నపురం గ్రామానికి చెందిన రావాడ చిన్నమ్మడు( 75), 28.11.2024 (గురువారం) ఉదయం 10 గంటల సమయంలో చీరకు నిప్పు అంటుకోవడంతో శరీరం అంతా తీవ్రంగా కాలిపోవడం జరిగిందని వెంటనే ఆమె కుమారుడు రావడ సింహాచలం ఆటోపై చికిత్స నిమిత్తం నరసన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లారు. మెరుగైన చికిత్స నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ గవర్నమెంట్ హాస్పిటల్ కు నరసన్నపేట వైద్యులు రిఫర్ చేశారు. చికిత్స పొందుతూ (శనివారం) 30.11.2024 ఉదయం 04.57 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని ఆమె కుమారుడు నరసన్నపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన హెడ్ కానిస్టేబుల్ దాలినాయుడు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చికిత్స పొందుతూ ఒకరు మృతి

రామభద్రపురం, నవంబర్ 30, మేజర్‌న్యూస్



మండల పరిధిలోని కొండ కేంగువ్ గ్రామానికి చెందిన ఆపావల్లి మహేష్ 34 సంవత్సరాలు విశాఖపట్నం కెజిహెచ్ లో చికిత్స పొందుతూ శనివారం మృతించారు అయ్యప్ప మాలలో ఉన్న మహేష్ చైతన్య ఇద్దరు యువకులు మోటర్ బైక్ పై తూర్పుగోదావరి జిల్లా ద్వారపూడి అయ్యప్ప ఆలయానికి వెళుతుండగా విశాఖపట్నం దాటిన తర్వాత గురువారం రాత్రి కారు ఢీకొని అప్పట్నుంచి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు మహేష్ స్నేహితుడు చైతన్య చికిత్స పొందుతున్నారు మృతునికి ఇద్దరు కుమార్తెలు భార్య సరస్వతి ఉన్నారు అయ్యప్ప స్వామి మాలలో ఉన్న ఇతను అకస్మాకంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు విసారం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ చార్జీలు పెంపకంపై సమావేశం

## – నేడు మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్



సారవకోట, నవంబర్ 30, మేజర్‌న్యూస్

నేడు ఆదివారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నరసన్నపేట కూటమి ప్రభు త్వంవిద్యుత్ చార్జీలు పెంపకంపై పార్టీ నాయకులు అందరూ హాజరు కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి కోరారు కూటమి ప్రభుత్వము సీఎం చంద్రబాబు నా యుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు విద్యుత్ చార్జీలు పెంచనని.

# గోకులం షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## - ఎంపిడిఓ రవికుమార్



బొబ్బిలిరూరల్, నవంబర్ 30, మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గోకులం షెడ్లు నిర్మాణం పనులు ను వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందిని ఎంపిడిఓ పి. రవికుమార్ ఆదేశించారు. శనివారం మండలం లోని దిబ్బగుడ్డివలస గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్లు నిర్మాణం పనులు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో పనులు పూర్తి చేసేందుకు సిబ్బంది చొరవ చూపాలని తెలిపారు. మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపిటిసి వెన్నెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో సుడా చైర్మన్ రవికుమార్

నరసన్నపేట, నవంబర్ 30, మేజర్‌న్యూస్

రాష్ట్ర ప్రభుత్వంచే శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ గా నియమతులైన కొరికాన రవికుమార్ శనివారం కత్రివానిపేట క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బగ్గ రమణ మూర్తిని మర్యాదపూర్వకంగా కలి శారు. ప్రభుత్వం అప్పగించిన సుడా చైర్మన్ బాధితులను బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు పెంచాలని, సుడా పరిధిలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. జిల్లా మం త్రులు ఎమ్మెల్యేలు సహాయ సహకారాలతో శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథా రిటీ చైర్మన్గా బాధ్యతాయుతంగా పనిచేస్తానని, రవికుమార్ అన్నారు.



# ఆటపాటలతో అదనపు పనివేళలు

కోటబొమ్మాళి, నవంబరు 30, మేజర్‌న్యూస్



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు పెంచితే ఎలా వుంటుంది అనే ఉద్దేశ్యంతో నవంబర్ 22 నుండి 30 వరకు పైలట్ ప్రాజెక్టును అమలు చేయగా కోటబొమ్మాళి మండలం కి చెందిన కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఎంపిక అయింది. పిల్లలలో చురుకుదనం నింపే సహపాఠ్య అంశాలకోసం శనివారం అదనపు సమయాన్ని వెచ్చించారు. పిల్లలలో ఆటలు, పాటలు, చిత్రలేఖనం, ప్రాజెక్టులు వంటి ప్రక్రియలు అభివృద్ధికి సాయపడినట్లు ఉపాధ్యాయులు షణ్ముఖరావు తెలిపారు. సాయంత్రం 5 గంటలవరకు అదనపు సమయం పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనా కూడా చలికాలం సమయం దూరప్రాంత పిల్లలకు ఇబ్బంది అయినా అదనపు సమయం మంచిదేనని తల్లిదండ్రులు విద్యార్థులు తెలిపారు. ఈ అదనపు సమయం వెనుకబడిన మరియు పదవతరగతి విద్యార్థుల కోసం మంచి ఫలితాలకోసం ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

# మండలంలో ప్రేమయుద్ధం వెబ్ సిరీస్ చిత్రీకరణ



కోటబొమ్మాళి, నవంబరు 30, మేజర్‌న్యూస్

మండలంలోని పలు గ్రామాలలో పీజే ప్రొడక్సన్ ఆద్వర్యంలో ప్రేమయుద్ధం అనే వెబ్‌సిరీస్ చిత్రీకరణ శనివారం నిర్వహిం చారు. ఈ సినిమాకు మండలం కన్నేవల సకు చెందిన కాళ్ల అర్జున్ డ్కెరెక్టర్, రైటర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా డ్కెరెక్టర్ అర్జున్ మాట్లాడుతూ మండలం లోని పలు గ్రామాల్లో అందమైన ప్రదేశా లను ప్రేక్షులకు చూపించాలని ఉద్దేశ్యంలో హిరో, హిరోయిన్‌లపై చిత్రీకరించామని, అలాగే జిల్లాలో ఐతం కళాశాల, నువ్వలరేవు, పలాసాతో పలు గ్రామాల్లో ఈ సినిమాకు సంబందించిన షూటింగ్ చేయటం జరుగుతుందన్నారు. ఈ సినిమా ప్రేమకథ క్రైమ్ చిత్రమన్నారు. ఈ సినిమాలో చాలా మంది మన జిల్లాకు సంబందించిన నూతన నటినటులు పని చేస్తున్నారని ఆయన తెలిపారు.

# గత మూడేళ్లుగా తెలుగు దేశం పార్టీ వార్డులలో అభివృద్ధి జరగలేదు

## – టిడిపి, వైసిపి కౌన్సిలర్‌ల మధ్య వాగ్వివాదం– ఎట్టకేలకు ఎజెండా ఏకగ్రీవంగా ఆమోదం

బొబ్బిలి, నవంబర్ 30, మేజర్‌న్యూస్




గత మూడేళ్లుగా తెలుగు దేశం పార్టీ వార్డులలో అభివృద్ధి జరుగలేదని టిడిపి కౌన్సిలర్ ఆర్.శరత్ కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ మేరకు బొబ్బిలి మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి కౌన్సిలర్ శరత్, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ ఇంటి గోవింద మధ్య ఎజెండా లో పొందుపరిచిన సమస్యల పై వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బేబినాయన గడప గడప కు పర్యటన సందర్భంగా ప్రజలు నుంచి వచ్చిన సమస్యల ను ఎజెండాలో పెట్టడం జరిగిందని టిడిపి తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి సంక్షేమ పనులకు కేటాయించిన అభివృద్ధి పనులపై చర్చ జరిగింది కౌన్సిల్ సమావేశంలో అజెండాలో పేర్కొన్న అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించింది.అనంతరం జీరో అవర్ లో జరిగిన కౌన్సిలర్ మధ్య అభివృద్ధి పై వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ కౌన్సిలర్ ఇంటి గోవిందరావు అజెండాలో పలు అభివృద్ధి పనులపై చర్చిస్తూ ప్రజలు కోరుకున్న పనులు కాకుండా అధికార పార్టీ కోరుకున్న పనులను అజెండాలో చేర్చారని, పట్టణం లో అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదని పేర్కొనడంతో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు సీనియర్ కౌన్సిలర్ శరత్ కలుగజేసుకొని గత మూడేళ్ల వైసిపి పాలనలో పట్టణంలో అభివృద్ధి అనేదే కనిపించలేదని ఎక్కడ రోడ్లు డ్రైన్లు కాలువలు నిర్మించలేదని అభివృద్ధిపై దృష్టి పెట్టామని అభివృద్ధి పనులు చేపడుతుంటే అడ్డు తాగడం సరికాదని ఒకరికి ఒకరు వాగ్వాదం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటి గోవిందరావు మరలా మాట్లాడుతూ తమ వైసిపి ప్రభుత్వం లో టిడిపి, వైసిపి అని బేధం లేకుండా అన్ని వర్గాలకు న్యాయం చేసామని అన్నారు. దీంతో మరల శరత్ బాబు మాట్లాడుతూ మా పార్టీ అధికారంలో ఉండగా ఎవరికి అన్యాయం చేయమని మా విధానమే అభివృద్ధి పక్షమని తెలిపారు. అంతకుముందు మున్సిపల్ వైస్ చైర్మన్ చిలికాని మురళీకృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని రోడ్లు ట్రైన్లు లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాగనే చీకటి పడితే ఇందిరమ్మ కాలనీకి వెళ్లాలంటే మహిళలే కాకుండా మగవారు కూడా భయపడే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అధికారులు వెంటనే ఇందిరమ్మ కాలనీకి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మరో వైస్ ఛైర్మెన్ గొల గాని రమాదేవి మాట్లాడుతూ మార్కెట్లో కొంతమంది రోడ్డుపైనే కాలువల పైన షెడ్లు వేసి వ్యాపారాలు చేస్తున్నారని దీనివల్ల ప్రజానానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కౌన్సిల్ సమావేశంలో దీనిపై ఎన్నిసార్లు లేవనెత్తిన ఫలితం లేకపోతు ందని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని, రోడ్డుపైనే బళ్ళు పెట్టి వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె చైర్ పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. వీటన్నిటికీ మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి మాట్లాడుతూ గౌరవ సభ్యులు చెప్పిన సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని గౌరవ కౌన్సిల్ సభ్యులకు హామీఇచ్చారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు అవగాహన అవసరం

## – యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## – 2వ పట్టణ ఎస్ ఐ రామరావు– ప్రిన్సిపాల్ ఎన్.వి వేణుగోపాల్

శ్రీకాకుళం, నవంబర్ 30, మేజర్‌న్యూస్




యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అవగాహన అవసరం అని 2వ పట్టణ ఎస్ ఐ రామరావు అన్నారు. స్థానిక కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల లో మాదకద్రవ్యాల నివారణకోసం సంకల్పం, అవగాహనసదస్సు నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన సంకల్పం కార్యక్రమంలో శ్రీకాకుళం రెండవ పట్టణ ఎస్.ఐ రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి. వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జి.జి.వి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత మాదకద్రవ్యాలు బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తెలిసి, తెలియని వయసులో మాదకద్రవ్యాలకు యువత అలవాటుపడటం ద్వారా విపరీతమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని, యువత మాదకద్రవ్యాలు పట్లతగిన జాగ్రత్తతో వ్యవహరించి వాటికి అలవాటుపడకుండా తగినచర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ రామారావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు యువతలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. యువత మాదకద్రవ్యాలు,సైబర్ క్రైమ్ ఎక్కువగా సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయా పరిస్థితులకు వాళ్లు అలవాటు పడిచాలా సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని తెలిపారు. అంతేగాక ముఖ్యంగా అమ్మాయిలు తెలియని వ్యక్తుల దగ్గర జాగ్రత్తగా ఉండాలని, తెలియని ప్రదేశాలకు ఒంటరిగా వెళ్లే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా డైరెక్టర్ బి.యస్.చక్రవర్తి పాల్గొని తమ సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ బృందం, ఎన్.యస్.యస్ పిఓ ఎం.నాగభూషణరావు, కళాశాల అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐతమ్ మెగా రక్తదాన శిభిరాన్ని సందర్శించిన ఆర్డీఒ

టెక్కలి, నవంబర్ 30, మేజర్‌న్యూస్



ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ సి సి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నిర్వహించిన. ఉచిత మెగా రక్తదాన శిభిరాన్ని టెక్కలి ఆర్డీఒ ఎం.క్రిష్ణమూర్తి సందర్శించి విద్యార్థులను, యాజమాన్యాన్ని, వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సేవా బావాన్ని అలవర్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. వైద్యశాలల్లో రక్తం కొరత రాకుండా స్వచ్ఛంద సంస్థలు, విద్యాలయాలు, యువకులు కృషిచేయాలన్నారు. ఈ మెగా శిభిరంలో 160 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వర రావు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్లు డాక్టర్ డి. విష్ణుమూర్తిలతో పాటు డాక్టర్ ఆర్. శాంతికుమార్, డాక్టర్ ఎం. జయమన్మధరావు, డాక్టర్ బి.బలరాం, పిరియా రమేష్కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీకాకుళం రిమ్సు, టెక్కలి జిల్లా ప్రభుత్వాసుపత్రి వైద్యులు బి. సునీత, వంశిక, పెంకి చైతన్య కుమార్, ఐతమ్ ఎన్ సిసిలెఫ్టినెంట్ టి. మురళీమోహన్, పలువురు టెక్నీషియన్లు, ఎన్ సి సి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# పైసలిచ్చేయ్.. 6 అంతస్తులు కట్టేయ్

## – జీవీఎంసీ జోన్ 2లోని మిథిలాపురి ఉడా కాలనీలో బిల్డర్ల బరితెగింపు.. –టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కాసుల వర్షం –అక్రమ సెల్లార్ తో అదనపు అంతస్తులు – చేతులు మారిన లక్షలాది రూపాయలు







**మధురవాడ, నవంబర్ 30, మేజర్‌న్యూస్**

జీవీఎంసీ పరిధిలోని మధురవాడ జోన్ –2 లో అక్రమ కట్టడాలు కనువిందు చేస్తున్నాయి. ముఖ్యంగా మిథిలాపురి ఉడా కాలనీలో అయితే అస్సలు నిబంధనలు పాటించనక్కర లేదు. ఎన్ని గజాల స్థలం అయినా సరే టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు ముట్టజెప్పి ఎన్ని అంతస్తులైనా కట్టుకోవచ్చు. ఇదేమని ప్రశ్నించడానికి జీవీఎంసీ అధికారులు ఎవ్వరూ రారు. తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా రాజకీయ నాయకుల అండదండలతో ఎంచక్కా అయిదారు అంతస్తులు కట్టేసుకోవచ్చు. ఇదీ జోన్ –2 టౌన్ ప్లానింగ్ అధికారుల పనితనం. జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే రోజులు, వారాలు గడిచినా ఏసీపీ తిరుపతిరావు గారి దర్శనభాగ్యం కలగదు. పోనీ ఫోన్‌లో సంప్రదించడానికి యత్నిస్తే ఫీల్డ్ పని మీద ఉన్నా తరువాత కలుద్దాం లేండి అంటూ ఎంచక్కా సమాధానం వస్తుంది.

మిథిలాపురి ఉడా కాలనీలో వంద అడుగుల రహదారి కిరువైపులా నిబంధనలను తుంగలో తొక్కుతూ భారీ అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. మూడు వందల గజాల స్థలంలో ఏకంగా ఆరు అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. నిబంధనల ప్రకారం భవనం చుట్టూ ఉండాల్సిన సెట్‌బ్యాక్స్ మచ్చుకు కనిపించదు. సబ్ సెల్లార్‌తో మొదలయ్యే నిబంధనల అతిక్రమణ అదనపు అంతస్తులతో పతాక స్థాయికి చేరుకుంటోంది. ఒక భవన నిర్మాణదారుడు నివాశిత భవన నిర్మాణానికి ప్లాన్ తీసుకుని ఏకంగా అన్ని అంతస్తులు కమర్షియల్ ఫ్లోర్స్ నిర్మాణం చేయడంతోపాటు ఫ్లోర్ కొకటి చొప్పున అదనంగా లిఫ్ట్‌లు ఏర్పాటు చేయడం కొసమెరుపు. వంద అడుగల రోడ్డులో లెక్కకు మించి ఐరన్ షెడ్డులు పుట్టగొడుల్లా వెలుస్తున్నా దేనికీ టౌన్ ప్లానింగ్ అనుమతులు లేవంటే అతిసయోక్తి కాదు. వీటిని అరికట్టాల్సిన ఏసీపీ తిరుపతిరావు, టిపిఓ బాలరాజు వ్యవహార శైలిపై ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. భారీ భవనాలు నిర్మిస్తున్న యజమానులు పార్కింగ్ ఫ్లోర్‌ను సబ్ సెల్లార్‌లో నిర్మించడం, భవనంలోని అన్ని ఫ్లోర్లు వ్యాపార సంస్థలకు అద్దెకు ఇవ్వడంతో వినియోగదారులతో నిత్యం వందల అడుగుల రహదారి రద్దీగా మారి పలు చోట్ల ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కొన్ని ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు గాయపడుతున్నారు. సబ్ సెల్లార్లలోకి తమ వాహనాలను దింపలేక వినియోగదారులు రోడ్లపైనే తమ వాహనాలను నిలుపుతున్నారు. దీంతో మరింతగా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోందని ట్రాఫిక్ పోలీసులు అంటున్నారు.

# రూ.156.93 కోట్లతో నగర బడ్జెట్



**విజయనగరం టౌన్, నవంబర్ 30, మేజర్‌న్యూస్**

రూ.156.93 కోట్లతో విజయనగరం నగర బడ్జెట్‌కు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. శనివారం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన నగరపాలక సంస్థ కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెట్టారు. నగర అభివృద్ధి పనులకు రూ.72.45 కోట్లు కేటాయించారు. రూ.10 కోట్ల సాధారణ నిధులతో కొత్తగా రోడ్లు వేసేందుకు, బిఎస్‌పి నిధులు రూ.2.50 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.12 కోట్లతో అభివద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయంచారు. రూ.కోటితో సచివాలయాల పక్కా భవనాలు, రూ.కోటితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు, రూ.1.50 కోట్లతో హార్టికల్చర్, పట్టణ సుందరీకరణ, సాధారణ నిధులు రూ.5 కోట్లతో మురుగు కాలువలు, కల్వర్టుల నిర్మాణం, రూ.కోటితో సెంట్రల్ లైటింగ్, పార్కుల లైటింగ్, జంక్షన్ లైటింగ్, రూ.1.50 కోట్లతో పార్కులు, ఆట స్థలాల అభివృద్ధికి కేటాయింపులు చేశారు. రూ.2.50 కోట్లతో నీటి సరఫరా కోసం లైన్లు విస్తరణ, ఎన్‌సిఎపి నిధులు రూ.2 కోట్లతో కాలుష్య నివారణ పనులకు, రూ.2 కోట్లతో నగర పాలక సంస్థ ఆస్తుల రక్షణకు ప్రహరీల నిర్మాణానికి కేటాయించారు. ఈ బడ్జెట్‌ని స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. కొన్ని ఆదాయాలు పెంచే మార్గాలపై దిశానిర్దేశం చేసింది. ప్రధానంగా నగర పాలక సంస్థ భూములు, ట్రేడ్ లైసెన్సులు పెంచడం, ప్రకటనల ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని కమిటీ సభ్యులు ఎస్‌వివి రాజేష్, బాబు, అల్లు చాణక్య, రేగాన రూపావతి సూచించారు. కమిటీ సభ్యులు చేసిన సూచనలు పరిగణనలోకి తీసుకుని తుది బడ్జెట్ రూపొందిస్తామని మేయర్ తెలిపారు. సమావేశంలో కమిషనర్ నల్లనయ్య, అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు, అన్ని శాఖలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 30, మేజర్‌న్యూస్**

పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా తుమ్మపాల మేజర్ పంచాయతీలో శనివారం అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. రేపు డిసెంబర్ 1 తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేయడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల జనసేన పార్టీ నాయకులు. ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, పిల తాతు నాయుడు, పీలా విశ్వేశ్వరరావు, కర్రి బాబి ఇంకా పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్తేర్ రైల్వేలో ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ పోస్టుకి ప్రకటన జారీ

### – "సూర్య " కథనం పై స్పందన

**విశాఖపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్**

తూర్పు కోస్తా రైల్వే లోని కీలకమైన వాల్తేర్ రైల్వే డివిజనల్ కార్యాలయంలో ఎట్టకేలకు ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ పోస్ట్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఈ మేరకు శనివారం జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంటు ప్రకటన జారీ చేసింది. వాల్తేర్ సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ ఈ ప్రకటన జారీ చేశారు. అర్హులైన అభ్యర్థుల దరఖాస్తులను డిసెంబర్ 16లోగా వారి విభాగాధిపతి లకు అందజేయాలని వారు డిసెంబర్ 18 తేదీ లోగా అందించాలని సీనియర్ డీపీఓ స్పష్టం చేశారు. దరఖాస్తులను విడి విడి గా పంపాలని, ఒకే సారి ఎక్కువ దరఖాస్తులను పంపించ వద్దని ఆదేశించింది. ఈ పోస్ట్ పూర్తిగా రైల్వే సర్వీస్ లో ఉన్న ఉద్యోగులకు మాత్రమే. ఇదిలా ఉండగా ఈ పోస్ట్ గత కొన్నేళ్లుగా నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయకుండా అనర్హులతో నడిపించేసారు. ఈ విషయాన్ని" సూర్య "పత్రికలో శనివారం ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ భాగోతం భళే శీర్షికన ప్రచురితమైంది. దీనిపై స్పందించిన రైల్వే అధికారులు ఆఘమేఘాల మీద ప్రకటన జారీ చేశారు.






## ఫిషింగ్ హార్బర్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి ఘన సన్మానం



**విశాఖపట్నం, నవంబర్ 30, మేజర్‌న్యూస్**

మత్స్యకారుల సమస్యలపై ఇటీవల అసెంబ్లీ లో గళం విప్పి, మత్స్యకారులకు అండగా ఉంటూ , ప్రజా సేవ చేస్తున్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ని ఆంధ్రప్రదేశ్ మేకనైజ్డ్ ఫిషింగ్ ఆపరేటర్లు అసోసియేషన్ సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. ఫిషింగ్ హార్బర్ లో వున్న వివిధ సంఘాల పెద్దలు, పాలక వర్గ సభ్యులు గజమాలలు, బొకే లు అందజేశారు. గత పాలకులు ఎన్నడూ మత్స్యకారుల సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడలేదని, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మత్స్యకారుల పాలిట దైవంగా అనేకమంది వక్తులు అభివర్ణించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఫిషింగ్ ఆర్బర్ మరింత అభివృద్ధి చేసి, మత్స్యకారులకు ఎలాంటి సమస్యలు లేకుండా, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఎవరికైనా ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు, మరిన్ని హామీలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి జీకే, అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణరావు, పాలకవర్గ పాలకవర్గం గౌరవ అధ్యక్షులు అప్పారావు, కమిటీ సభ్యులు నర్సింగ్ రావు, కూటమి శ్రేణులు రవి, చిన్న, తాతాజీ, సిఎం రమణ, రమేష్, జేడీ లక్షణ రావు పాల్గొన్నారు